TIRUMALAI TIRUPATI DEVASTHANAM TALLAPAKAM SERIES.

(THE WORKS OF TALLAPAKAM POETS)

# ASHTA - MAHISHI - KALYANAMU

BY

TIRUVENKATANATHA

K. Ramanathan, Hindi M.A. Ph.D., RAYACHOTY

PUBLISHED UNDER THE AUTHORITY OF

**M. R. Ry., A. RANGANATHA MUDALIYAR Avargal, B. A., B. L.,**

Commissioner, on behalf of the Tirumalai-Tirupati

Dēvasthānams Committee, Tirupati,

AND

EDITED BY

PANDIT. V. VIJAYARAGHAVACHARYA,

Dēvasthānam Epigraphist,

PRINTED AT

TIRUMALAI TIRUPATI DEVASTHANAMS PRESS,

13-14 SECOND LINE BEACH,

MADRAS.

1937.

[*All Rights Reserved.*]

# అష్టమహిషీ కళ్యాణము.

[తాళ్ళపాక తిరువేంగళనాథసూరి విరచితము]

# ఆశ్వాస పట్టిక.


| నామ. | పుటసంఖ్య. | ద్విపదసంఖ్య. |
|---|---|---|
| 1. ప్రథమాశ్వాసము | 1 - 59 | [1 -1553] |
| 2. ద్వితీయాశ్వాసము | 60 -126 | [1554-3305] |
| 3. తృతీయాశ్వాసము | 127-170 | [3306-4472] |
| 4. చతుర్థాశ్వాసము | 171-213 | [4473- 5577] |
| 5. పంచమాశ్వాసము | 214-284 | [5578-7365] |
| 6. గ్రంథనిగమనము | 283-284 | [7338-7365] |

# విషయసూచిక



| కాండము | పుటలు | పద్యసంఖ్య |
| --- | --- | --- |
| 1. బాలకాండము | 1 - 60 | [1 - 1553] |
| 2. అయోధ్యాకాండము | 60 - 126 | [1554 - 3805] |
| 3. అరణ్యకాండము | 127 - 170 | [3806 - 4472] |
| 4. కిష్కింధాకాండము | 171 - 213 | [4473 - 5577] |
| 5. సుందరకాండము | 214 - 284 | [5578 - 7365] |
| 6. యుద్ధకాండము | 285 - 384 | [7366 - 7865] |

# పట్టమహిషీ నామక్రమము.


| పట్టమహిషీ నామ. | | పుటసంఖ్య. |
|---|---|---|
| 1. ప్రథమ పట్టమహిషీ | [శ్రీ రుక్మిణీదేవీ వివాహ] | 173 |
| 2. ద్వితీయ పట్టమహిషీ | [శ్రీ జాంబవతీదేవీ వివాహ] | 215 |
| 3. తృతీయ పట్టమహిషీ | [శ్రీ సత్యభామాదేవి వివాహ] | 227 |
| 4. చతుర్థ పట్టమహిషీ | [శ్రీ కాళిందీదేవీ వివాహ] | 246 |
| 5. పంచమ పట్టమహిషీ | [శ్రీ మిత్రవిందాదేవీ వివాహ] | 249 |
| 6. షష్ఠ పట్టమహిషీ | [శ్రీ సత్యకీర్తిదేవీ వివాహ] | 253 |
| 7. సప్తమ పట్టమహిషీ | [శ్రీ భద్రాదేవీ వివాహ] | 262 |
| 8. అష్టమ పట్టమహిషీ | [శ్రీ లక్షణాదేవీ వివాహ] | 267 |

# [illegible]


[illegible]

1. [illegible] [[illegible]]
2. [illegible] [[illegible]]
3. [illegible] [[illegible]]
4. [illegible] [[illegible]]
5. [illegible] [[illegible]]
6. [illegible] [[illegible]]
7. [illegible] [[illegible]]
8. [illegible] [[illegible]]

శ్రీః

# అష్టమహిషీ కల్యాణ విషయసూచిక.

## ప్రథమాశ్వాసము


| విషయనామ. | పుటసంఖ్య. |
|---|---|
| ప్రథమాశ్వాసప్రారంభము | 1 |
| కవికృతమంగళాచరణము | 1 |
| శ్రీహరిదేవతాచార్యప్రార్థన | 1 |
| శ్రీయలమేల్మంగాఖ్య శ్రీవేంకటేశదివ్యమహిషీవైభవాది | 1 |
| గ్రంథనిర్మాణకాలము (భాషాంతరము) | 1 |
| శ్రీవైకుంఠనాథపరిషత్స్వరూపమహిమ | 2 |
| దివ్యాయుధప్రభావాదివర్ణనము | 2 |
| ఆళ్వారాఖ్యదివ్యసూరిమహిమ | 2 |
| శ్రీరామానుజ సిద్ధాంతప్రభావము | 3 |
| కవివంశమహిమవర్ణనము | 3 |
| కవిగోత్రప్రవర్తక భరద్వాజమునిప్రభావము | 3 |
| తాళ్లపాకాన్నమాచార్య వైభవము | 3 |
| తిమ్మాంబాక్కాంబాఖ్యదేవీప్రభావము | 4 |
| తిమ్మాంబాపుత్రనరసింహార్యమహిమ | 4 |
| తద్భార్యాపుత్రనామాది | 4 |
| అక్కాంబాపుత్ర తిరుమలార్య మహిమ | 4 |


అష్ట. F. 1.

| విషయనామ. | పుటసంఖ్య. |
|---|---|
| తిరుమలమాంబాఖ్యతద్భార్యాప్రభావము | 4 |
| తిరుమలాచార్యకావ్యప్రశంస | 5 |
| తత్పుత్రపంచకనామప్రభావాది | 5 |
| కవినైదుష్యప్రశంస | 5 |
| ద్విపదలక్షణము | 6 |
| గణలక్షణము | 6 |
| సంధిసమాసస్వరూపము | 7 |
| సుకవిప్రశంస | 7 |
| కవికావ్యప్రశంస | 7 |
| శబ్దార్థరసస్వరూపము | 8 |
| కవిప్రతిజ్ఞావిషయము | 8 |
| అష్టమహిషీకల్యాణకథారంభము | 8 |
| గ్రంథాంకితము | 8 |
| అలమేల్మంగాఖ్య శ్రీవేంకటేశదివ్యమహిషీవైభవము | 8 |
| భూమిదేవీకష్టదశ | 9 |
| క్షీరాబ్ధిగమనము | 10 |
| భగవన్మహిమ | 11 |
| కృష్ణావతారప్రసంగము | 13 |
| దేవకీపరిణయవైభవము | 14 |
| కంసోపద్రవప్రస్తావము | 15 |
| కృష్ణావతారమాసలగ్నాదివైభవము | 18 |
| భగవన్మాయావృత్తాంతము | 19 |
| వసుదేవభయనివారణక్రమము | 20 |
| కంసవిచారము | 20 |

| విషయనామ. | పుటసంఖ్య. |
|---|---|
| దేవకీవసుదేవనిగళనివర్తనక్రమము | 21 |
| కంససమాలోచన | 21 |
| ధేనుసహస్రదానాది | 21 |
| యశోదాదేవీరచితాలంకరణాది | 22 |
| పూతనావృత్తాంతప్రసంగము | 23 |
| పూతనారాక్షసీవధక్రమము | 24 |
| పూతనామోక్షము | 25 |
| రక్షావిధానక్రమవర్ణనము | 25 |
| శకటాసురాగమనవృత్తాంతము | 26 |
| శకటాసురభంగము | 26 |
| తృణావర్తాసురవృత్తాంతము | 26 |
| రామకృష్ణాఖ్యానామకరణప్రస్తావము | 27 |
| బీజాక్షరమంత్రాదిసంకలనము | 28 |
| రామకృష్ణవిహారవర్ణనము | 29 |
| నవనీతచౌర్యాదిలీలావర్ణనము | 30 |
| శ్రీకృష్ణకలితప్రతిసృష్టివర్ణనము | 33 |
| తదాశ్చర్యప్రశంస | 34 |
| దధిమథనకాలకార్యాదివర్ణనము | 36 |
| ఉలూఖలబంధనము | 37 |
| యక్షరూపవృక్షభంగము | 38 |
| యక్షస్తోత్రము | 38 |
| నళకూబరమణిగ్రీవశాపవిమోచనము | 39 |
| బృందావనవిహారప్రసంగ వర్ణనము | 41 |
| యమునానదీజలకేళిప్రస్తావము | 44 |

| విషయనామ. | పుటసంఖ్య. |
|---|---|
| బకాసురాగమనవృత్తాంతము | 46 |
| బకాసురవధక్రమము | 47 |
| తద్విజయఘోషణ వర్ణనము | 47 |
| యమునానదీతీర విహారక్రమము | 48 |
| వ్యాళాసురవధక్రమము | 49 |
| దధ్యన్నభోజనాది వర్ణనము | 50 |
| నూతనసృష్టి ప్రశంస | 52 |
| హరిమాయావైభవము | 53 |
| ధేనుగణవిహార వర్ణనము | 54 |
| భాగవతరామాయణము | 54 |
| శ్రీరామచంద్ర చరిత సంగ్రహము | 55 |
| అతికాయవజ్రదంష్ట్రాది రాక్షసవధము | 56 |
| రావణవధ ప్రసంగము | 57 |
| విభీషణపట్టధరణము | 58 |
| భరద్వాజాతిథ్యక్రమము | 58 |
| శ్రీయలమేల్మంగదేవీ వైభవప్రశంస | 58 |
| గ్రంథసమర్పణక్రమము | 59 |
| కవివంశప్రశంస | 59 |
| నిజకావ్యమహిమవర్ణనము | 59 |
| ప్రథమాశ్వాసనిగమనము | 59 |

ద్వితీయాశ్వాసము

| | |
|---|---|
| ద్వితీయాశ్వాసప్రారంభము | 60 |
| శ్రీదేవీమహిమవర్ణనము | 60 |

## విషయసూచిక


| విషయనామ. | పుటసంఖ్య. |
|---|---|
| యమునాప్రాంత విహారవర్ణనము | 60 |
| గజాసురభంగము | 61 |
| కాళియనాగదుశ్చేష్టితము | 61 |
| కాళియగర్వభంజనప్రకారము | 62 |
| కాళియఫణావళిరంగస్థల వర్ణనము | 63 |
| పత్నీప్రాణభిక్షాప్రార్థన | 64 |
| కాళియవరదానవర్ణనము | 65 |
| ప్రలంబాసురదుశ్చేష్టితకథనము | 65 |
| భాండీరవటతలప్రవేశము | 66 |
| ప్రలంబాసురమర్దనము | 66 |
| కంసవధోత్పాతప్రస్తావము | 66 |
| వర్షాకాల శరత్కాల వర్ణనము | 67 |
| రమణీయవనశోభావర్ణనము | 69 |
| వనదేవతాబహుమానాది | 70 |
| జలకేళీప్రస్తావము | 70 |
| గోపికావస్త్రాపహరణ ప్రస్తావము | 71 |
| గోపికావయవసౌందర్యదర్శనాది | 72 |
| ఇంద్రయాగవిధానకథనాది | 75 |
| శ్రీకృష్ణమహిమ | 76 |
| గోవర్ధనగిరి పూజాచరణము | 76 |
| శాల్యన్నపరమాన్నాది వివిధోపహారసమర్పణము | 78 |
| నైవేద్యస్వీకరణము | 78 |
| గోపగోపీజనసంతోషకార్యాది | 80 |
| ఇంద్రకోపాటోపాదివర్ణనము | 81 |

| విషయనామ. | పుటసంఖ్య. |
| --- | --- |
| మేఘజాలప్రేరణము | 81 |
| భయంకరగర్జన మహావృష్టి ప్రాదుర్భవము | 82 |
| గోపగోపీజనభయాదిదురవస్థ | 82 |
| గోవర్ధనోద్ధారచాతుర్యలీల | 83 |
| సప్తదినపర్యంత మహావృష్టివేగోపద్రవము | 83 |
| గోపగోపీధేనువత్సాది సుఖసంచార క్రమము | 84 |
| ఇంద్రగర్వహానివర్ణనము | 84 |
| ఇంద్రకలితప్రణామాది | 84 |
| కృష్ణాభిషేకవర్ణనము | 85 |
| కృష్ణాలంకారరచనావైఖరి | 86 |
| సర్వేశ్వరుండు వేణునాదము సేయుట | 87 |
| ఏకవింశతిశ్రుతి సప్తస్వరాదిపూరణ వర్ణనము | 88 |
| హరిణసురభిహర్షాది క్రమము | 88 |
| వేణునాదమోహనరస వైభవము | 89 |
| గోపికానందపరవశాది | 89 |
| మదనచేష్టాది | 91 |
| సరసభాషణకథనాది | 92 |
| యమునాతీరవనశోభాది వర్ణనము | 93 |
| గోపికాసంమేళనానందాది | 94, 95 |
| కామినీవిలాసచేష్టాది | 96 |
| రతికళాకౌశల వర్ణనాది | 98 |
| కృష్ణతిరోధానలీల | 98 |
| గోపికావిరహతాపాది | 98 |
| కృష్ణచాతుర్యలీలాది | 100 |

| విషయనామ. | పుటసంఖ్య. |
|---|---|
| సైకతభూమి విహారలీల | 100 |
| గోపికాప్రార్థన | 101 |
| కృష్ణాలోకనాద్యభిలాషవర్ణనము | 103 |
| శ్రీకృష్ణ బహుమానలీలాది | 104 |
| గోపికాశ్వాసతత్త్వోపదేశాది | 105 |
| మనోహరరూపప్రదర్శన క్రమము | 105 |
| రాసక్రీడావిహారవర్ణనము | 105 |
| రాసమండల రచనాక్రమము | 106 |
| చతురశృంగారానుభవ లీలావిలాసము | 106 |
| తాత్కాలికమండనక్రమము | 106 |
| నిరుపమలావణ్యప్రదర్శన వర్ణనము | 107 |
| మంద్రమధ్యస్వరాదికలనము | 107 |
| వేణునాదరచనాశైలి | 107 |
| పుష్పవర్ష దుందుభివాద్యకలనము | 107 |
| నవరసగాన కరణప్రస్తావము | 108 |
| విలాసరాస నాట్యవర్ణన | 108 |
| తదంగాభరణాదిచలనశోభావర్ణనము | 108 |
| ప్రణవమంత్రరాజబీజకలనము | 108 |
| గోపికామధ్యస్థ కృష్ణశోభాది | 109 |
| మోహనాకార ప్రదర్శనము | 109 |
| ఆనందగాన నటనరచనాక్రమము | 109 |
| రాసావసానజలకేళీవర్ణనము | 110 |
| పరమానందరసప్రస్తావము | 110 |
| తరళహాస్తాది నానావిధ లీలావర్ణనము | 112 |

విషయనామ. పుటసంఖ్య.


| | |
|---|---|
| దేవతాచారణాది సంతోషక్రమము | 113 |
| హరిగుణకీర్తనాది | 114 |
| శ్రీకృష్ణదయాకార్య వర్ణనము | 115 |
| అరిష్టాసురాగమనము | 115 |
| అరిష్టాసురవధక్రమము | 116 |
| నారదాగమనప్రస్తావము | 116 |
| కంసదురాలోచన క్రమము | 117 |
| కువలయాపీడచాణూరమల్ల ప్రేరణము | 118 |
| మల్లయుద్ధ వర్ణనము | 119 |
| తురగమూర్తి దైతేయప్రేరణము | 120 |
| కేశినామకాసురవధము | 120 |
| నారదకలితస్తుతివర్ణనము | 120 |
| పర్వతగుహాద్వార సంఛాదన క్రమము | 121 |
| అక్రూరభజనాది ప్రస్తావము | 121 |
| వనమృగాధిపవృత్తాంతము | 122 |
| హరిదివ్యలావణ్యాదర్శనాది | 124 |
| భోజనతాంబూలాదిప్రదానము | 124 |
| కుశలప్రశ్నాది వర్ణనము | 125 |
| శ్రీయలమేల్మంగదేవీవైభవప్రశంస | 125 |
| గ్రంథసమర్పణక్రమము | 126 |
| కవివంశప్రశంస | 126 |
| నిజకావ్య వైభవము | 126 |
| ద్వితీయాశ్వాసనిగమనము | 126 |

## తృతీయాశ్వాసము


| విషయనామ. | పుటసంఖ్య. |
|---|---|
| తృతీయాశ్వాసప్రారంభము | 127 |
| శ్రీదేవీమహిమవర్ణనము | 127 |
| గోపికామదనావస్థాకథనము | 127 |
| మధురానగరవృత్తాంతము | 129 |
| శౌరిస్తుతిక్రమము | 130 |
| భోజనాలంకారాదిప్రస్తావము | 130 |
| మధురానగరవర్ణనము | 131 |
| కంసదుస్స్వప్నవృత్తాంతము | 133 |
| కంససభావర్ణనము | 134 |
| సభాసంమేళనక్రమము | 134 |
| కృష్ణాగమనము | 135 |
| కంసకృష్ణముష్టియుద్ధవర్ణనము | 136 |
| శ్రీకృష్ణపరతత్త్వస్వరూపము | 138 |
| కృష్ణాద్భుతచరిత్రప్రదర్శనము | 139 |
| సమయుద్ధకలనము | 140 |
| కంసమోక్షక్రమకథనము | 144 |
| దేవతాదిపరమసంతోషకథనము | 144 |
| కంసకాంతాజనవిలాపనము | 145 |
| శోకశాంతిక్రమకథనము | 145 |
| కంససంస్కారప్రకారము | 145 |
| జననీజనకచరణపూజామహిమ | 145 |
| యాదవోత్తమదయార్ద్రవాక్యక్రమము | 146 |


అష్ట. F. 2.

| విషయనామ. | పుటసంఖ్య. |
|---|---|
| నందగోపపాదప్రణామకథనాది | 146 |
| నానావస్తుదానవర్ణనము | 147 |
| అవంతీపురప్రాప్తిక్రమము | 148 |
| సాందీపనీనామకగురుసమీపప్రాప్తిక్రమము | 148 |
| చతుర్దశవిద్యాగ్రహణప్రకారము | 148 |
| ప్రభాసతీర్థవిహారకథ | 148 |
| గురుపుత్రగ్రహణకథ | 148 |
| పంచజనాసురమర్దనక్రమము | 149 |
| పాంచజన్యాఖ్యశంఖస్వీకరణము | 149 |
| పరమసాహసకార్యప్రశంస | 149 |
| గురుపుత్రసమానయనవృత్తాంతము | 149 |
| గోపవిలాసినీసమాశ్వాసప్రకారము | 150 |
| నానావిధసంతోషకార్యవర్ణనము | 151 |
| గోపికానందప్రాప్తికథనాది | 152 |
| దధిమథనవిలాసచేష్టాక్రమము | 152 |
| తత్సమయాలంకారవైఖరి | 152 |
| గోపికాకృష్ణపరమానందప్రాప్తివైఖరి | 155 |
| ఉద్ధవపూజాచరణము | 157 |
| పాండుసుతాగమనము | 158 |
| జరాసంధయుద్ధప్రకారము | 159 |
| వివిధసేనాభంగక్రమము | 160 |
| కాలయవనకోపయుద్ధాది | 162 |
| విశ్వకర్మసమాహ్వానము | 162 |

| విషయనామ. | పుటసంఖ్య. |
|---|---|
| విశ్వకర్మనిర్మితద్వారకానగరశోభాదివర్ణనము | 163 |
| ద్వారకాపురపరిఘాస్వరూపము | 163 |
| గోపురప్రకాశాది | 163 |
| చంద్రశాలాశోభాదివర్ణనము | 163 |
| ద్వారకానగరబ్రాహ్మణమహిమ | 163 |
| కమలాకరారామాదిశోభాకథనము | 163 |
| రథగజతురగాదిసేనాస్వరూపము | 163 |
| ద్వారకానగరదేవాలయనిర్మాణాది | 164 |
| బ్రాహ్మణోత్తమశీలాదివైభవము | 164 |
| క్షత్రియవైశ్యశూద్రాదిస్వరూపము | 164 |
| వీరభటాదిపరాక్రమవర్ణనము | 164 |
| ద్వారకానగరసుదతీసౌందర్యాది | 165 |
| సుధర్మాఖ్యసభాప్రభావము | 167 |
| నవనిధిస్వరూపమహిమ | 168 |
| ద్వారకాజననిత్యానందాదిస్వరూపము | 168 |
| ముచుకుందగుహావృత్తాంతము | 168 |
| కరవీరపుర (కొల్హాపుర) వృత్తాంతము | 169 |
| కిరీటసమర్పణప్రస్తావము | 169 |
| ద్వారకానగరప్రవేశవైఖరీక్రమము | 169 |
| పరమానందనివాసవైభవాది కథనము | 169 |
| శ్రీయలమేల్మంగదేవీవైభవప్రశంస | 169 |
| గ్రంథసమర్పణక్రమము | 170 |
| కవివంశప్రశంస | 170 |
| నిజకావ్యమహిమవర్ణనము | 170 |
| తృతీయాశ్వాసనిగమనము | 170 |

## చ తు ర్థా శ్వా స ము


| విషయనామ. | పుటసంఖ్య. |
|---|---|
| చతుర్థాశ్వాసారంభము | 171 |
| శ్రీదేవీమహిమవర్ణనము | 171 |
| ఇక్ష్వాకువంశజరేవతనృపమహిమ | 171 |
| రేవతీకన్యాసౌందర్యాతిశయము | 171 |
| రేవతీబలరామవివాహరచన | 172 |
| విదర్భదేశాధిపభీష్మకనృపవైభవము | 172 |
| రుక్మిరుక్మిణ్యాదిప్రాదుర్భావకథనము | 172 |
| (1) ప్రథమపట్టమహిషీ శ్రీరుక్మిణీదేవీ వివాహప్రసంగము | 173 |
| రుక్మిణీసౌందర్య విలాసాతిశయవర్ణనము | 173 |
| రుక్మిణీకలితకృష్ణధ్యానప్రార్థనాది | 174 |
| శ్రీకృష్ణశుభగుణకీర్తనప్రశంస | 174 |
| కృష్ణసంగతచిత్తత్వకథనము | 175 |
| ఉద్యానవనప్రవేశప్రస్తావము | 175 |
| పరవశభావప్రకారము | 175 |
| రుక్మిణీవిరహతాపము | 176 |
| విరహతాపోపశాంతిప్రకారము | 177 |
| శుకకోకిలాదిభాషణకథనము | 177 |
| భీష్మనృపతికలిత రుక్మిణీవివాహాలోచన | 179 |
| కృష్ణవరనిర్ణయము | 179 |
| రుక్మిదుర్బుద్ధికార్యాది | 179 |
| శిశుపాలదంతవక్త్రగుణవైభవకథనాది | 180 |
| రుక్మిణీచింతాపరితాపాది | 180 |

| విషయనామ. | పుటసంఖ్య. |
|---|---|
| ఏకాంతభవనప్రవేశక్రమము | 181 |
| అక్రూరాఖ్యపురోహితపుత్రాహ్వానక్రమము | 181 |
| రుక్మిణీనివేదితనిజమనోరథస్వరూపము | 181 |
| అక్రూరదూతకర్మప్రార్థన | 182 |
| అక్రూరవేషాలంకారాదివర్ణనము | 182 |
| ద్వారకానగరవైభవదర్శనము | 183 |
| ద్వారకాపురప్రాప్తిక్రమము | 183 |
| శ్రీకృష్ణాంతఃపురప్రవేశకథనాది | 183 |
| కృష్ణసింహాసనసభాదిశోభావర్ణనము | 184 |
| కృష్ణశరీరదివ్యలావణ్యాలంకారాది | 184 |
| రుక్మిణీదత్తాంగుళీయకప్రదానము | 185 |
| కృష్ణకృతార్ఘ్యప్రదానక్రమము | 185 |
| రుక్మిణీమనోరథనిశ్చయనివేదనము | 186 |
| శిశుపాలవరానర్హత్వము | 187 |
| రుక్మిణీహరణోపాయకథనము | 187 |
| శ్రీకృష్ణానుమోదనవర్ణనము | 188 |
| రుక్మినిరాసప్రకారనిర్ణయము | 188 |
| రుక్మిణీదేవీదివ్యావతారరహస్యకథనము | 188 |
| రుక్మిణీకృష్ణరాశియోగాదిఫలవర్ణనము | 188 |
| శ్రీకృష్ణవివాహయాత్రాప్రకారము | 189 |
| శ్రీకృష్ణవివాహాలంకారరచన | 189 |
| ఛత్రచామరాదిసేవనక్రమము | 190 |
| వందిమాగధవర్గస్తుతివైఖరి | 190 |

| విషయనామ. | పుటసంఖ్య. |
|---|---|
| కృష్ణబిరుదప్రకటనము | 190 |
| శంఖధ్వనిప్రస్తారణము | 190 |
| శుభవాద్యవాదనశైలి | 191 |
| శంఖచక్రాద్యాయుధస్వీకరణము | 191 |
| రథారోహణక్రమము | 191 |
| కర్ణాటకాళింగద్రవిడదేశవీరభటాదిసేనాక్రమము | 191 |
| సేనాసంమేళనధోరణి | 192 |
| రథధ్వజచిహ్నాదిశోభ | 192 |
| సేనానాయకశౌర్యాది | 192 |
| బలరామరథారోహణము | 193 |
| పుత్రివివాహసమయవిశేషదానరచనాక్రమము | 193 |
| శిశుపాలదంతవక్త్రాగమనకథ | 193 |
| మగధరాజసాల్వరాజాగమనము | 93 |
| శిశుపాలాహ్వాన పూజనాది | 193 |
| కృష్ణాగమనవిళంబచింతాభరశోకవర్ణనము | 194 |
| యుద్ధరచనాప్రస్తావము | 194 |
| అక్రూరదంతవక్రయుద్ధము | 194 |
| శత్రుతురగరథాదిభంగము | 194 |
| పౌండ్రకకృతవర్మయుద్ధవివరణము | 194 |
| సాల్వసాత్యకియుద్ధరచనాప్రకారము | 194 |
| పరస్పరకోపావేశయుద్ధవైఖరి | 195 |
| జరాసంధకోపాటోపాదికథనము | 195 |
| వంగకాళింగబలరామచిత్రకాది పరస్పరయుద్ధము | 195 |

| విషయనామ. | పుటసంఖ్య. |
| --- | --- |
| ఉభయపక్షసేనాభంగక్రమము | 196 |
| బాణాప్రేరణభటవిదారణము | 196 |
| గజబృందసంహారక్రమము | 196 |
| శరవాళశరచక్రగదాప్రేరణము | 196 |
| వీరభటసంహారవర్ణనము | 197 |
| రణస్థలభూతగణపారణము | 197 |
| పౌండ్రకవధము | 197 |
| అంగనృపభంగక్రమము | 197 |
| త్రిగర్తమగధకోసలరామాదియుద్ధము | 197 |
| కుండిననగరప్రవేశ క్రమము | 198 |
| రుక్మిణీపరిగ్రహణము | 198 |
| కృష్ణసాహసకార్యప్రశంస | 199 |
| కృష్ణసమరచాతుర్య ప్రశంస | 200 |
| రుక్మిసేనాపరాజయవివరము | 201 |
| రుక్మిబంధనవైఖరి | 201 |
| రుక్మిబంధనవిమోచనప్రార్థన | 202 |
| రుక్మిణీప్రార్థనానుగుణకార్యరచన | 202 |
| జయలక్ష్మీప్రాప్తివర్ణనము | 203 |
| పుష్పవర్షపతనవర్ణనము | 203 |
| ద్వారకానగరప్రయాణము | 203 |
| నగరజనాహ్వానోపాయన సమర్పణము | 203 |
| పౌరజనకలితరుక్మిణీదివ్యసౌందర్యప్రశంస | 203 |
| రుక్మిణీవివాహాలంకారరచనావర్ణనము | 203 |

| విషయనామ . | పుటసంఖ్య. |
|---|---|
| శ్రీకృష్ణపాదక్షాళనకథనము | 208 |
| మధుపర్కప్రదానక్రమము | 208 |
| ఇంద్రాణీశారదాదేవ్యాద్యాగమనము | 208 |
| మంగళ సంగీతప్రస్తావము | 208 |
| పురోహితకలితవివాహసంకల్పము | 208 |
| కన్యకాదానవర్ణనము | 208 |
| శుభముహూర్తనివేదకగడియారయంత్రదర్శనము | 209 |
| పురోహితగర్గ్యముఖకృతవివాహవైదికకార్యరచన | 209 |
| శుభద్రవ్యప్రదానము | 209 |
| పుష్పవృష్టిదుందుభివాద్యతాడనాదిశుభశకునదర్శనము | 209 |
| మంగళసూత్రధారణక్రమము | 210 |
| రుక్మిణీకృష్ణస్వర్ణపీఠాధిరోహణము | 210 |
| ఆశీర్వాదనీరాజనాది | 210 |
| ఆర్ద్రాక్షతాప్రేరణాదిరచన | 210 |
| బ్రహ్మరుద్ర దిక్పాలాద్యాగమనవైఖరి | 210 |
| బ్రాహ్మణభూపాలాది సంభావనాక్రమము | 210 |
| కనకాంబరాదిదానప్రశంస | 210 |
| శ్రీకృష్ణరుక్మిణీసంమేళనప్రకారవర్ణనము | 211 |
| ఇష్టభోగానుభవరచనాక్రమము | 211 |
| రుక్మిణీగర్భధారణ వర్ణనము | 211 |
| మన్మథావిర్భావము | 211 |
| శుభగ్రహశుభముహూర్తసంకలనము | 211 |
| మన్మథాఖ్య పుత్రజననము | 211 |

| విషయనామ. | పుటసంఖ్య. |
|---|---|
| కృష్ణకలితహోమాది శుభకార్యరచన | 212 |
| శ్రీయలమేల్మంగదేవీవైభవప్రశంస | 212 |
| గ్రంథసమర్పణక్రమము | 213 |
| కవివంశప్రశంస | 213 |
| నిజకావ్యమహిమవర్ణనము | 213 |
| చతుర్థాశ్వాసనిగమనము | 213 |
| **పంచమాశ్వాసము** | |
| పంచమాశ్వాసారంభము | 214 |
| శ్రీదేవీమహిమ వర్ణనము | 215 |
| (2) ద్వితీయపట్టమహిషీ శ్రీజాంబవతీదేవీ వివాహము | 215 |
| సత్రాజిత్ తపోవర్ణనము | 215 |
| స్యమంతకమణిప్రాప్తిక్రమము | 215 |
| ద్వారకాసమాగమనము | 215 |
| కృష్ణకృతసంమాననము | 215 |
| స్యమంతకమణిదర్శనరీతి | 215 |
| ప్రసేనవృత్తాంతము | 216 |
| మహారణ్యప్రవేశము | 218 |
| పర్వతగుహాప్రవేశము | 218 |
| శ్రీకృష్ణజాంబవాన్ బాహుయుద్ధక్రమము | 219 |
| అమృతకలశవృత్తాంతము | 219 |
| స్యమంతకమణి ప్రభావకథనము | 220 |
| శ్రీకృష్ణజాంబవాన్ మల్లయుద్ధక్రమము | 222 |
| ఏకవింశతిదినపర్యంతయుద్ధరీతికథనము | 222 |

| విషయనామ. | పుటసంఖ్య. |
|---|---|
| యుద్ధవిజయరీతివర్ణనము | 222 |
| శ్రీకృష్ణవైభవస్తుతిక్రమము | 222 |
| గోమూత్రికాబంధము | 223 |
| జాంబవతీకన్యాకాదానప్రార్థన | 224 |
| జాంబవాన్గుహాప్రవేశము | 224 |
| స్యమంతకమణిజాంబవతీకరగ్రహణము | 224 |
| జాంబవతీసహిత శ్రీకృష్ణద్వారకాగమనము | 224 |
| కృష్ణాపవాదనివారణక్రమము | 225 |
| స్వాపరాధక్షమాపణప్రార్థన | 225 |
| (3) తృతీయపట్టమహిషీ శ్రీసత్యభామాదేవీ వివాహప్రసంగము | 227 |
| నిజాపరాధక్షమాపణరీతికథనము | 227 |
| శ్రీకృష్ణవాక్యచాతుర్యము | 227 |
| మంగళస్నానాచరణము | 227 |
| వివాహమంటపప్రవేశవైఖరి | 228 |
| సత్రాజిత్ సంతోషాతిశయము | 228 |
| మధుపర్కప్రదానము | 228 |
| సువ్రతపురోహితకలితవివాహవైదికకార్యరీతి | 228 |
| మంగళాష్టకపఠనము | 228 |
| వధూవరముఖావలోకనపద్ధతి | 229 |
| బ్రాహ్మణానందక్రమము | 229 |
| సంతోషసమయసహభోజనవర్ణనము | 230 |
| బ్రాహ్మణభోజనభూరిదానాదివర్ణనము | 232 |
| దివ్యదంపతీసౌందర్యవర్ణనము | 233 |

విషయనామ. పుటసంఖ్య.


నిజమందిరప్రవేశ వర్ణనము 234

సత్యభామాసంతోషాదిక్రమము 234

వనకేళివర్ణనము 237

పుష్పాపచయక్రమము 238

జలక్రీడావర్ణనము 238

కనకశృంగ గ్రహణలీలారసానుభవము 239

శ్రీకృష్ణవిహారక్రమము 239

మోహనాంగివిహారవిలాసాది 240

రాజాజ్ఞాదిభక్త్యసేవనక్రమము 242

సుఖకేళీవిహారవిలాసాది 243

(4) చతుర్థపట్టమహిషీ కాళిందీదేవీ వివాహవర్ణన ప్రసంగము 246

కాళిందీదేవీతపశ్చరణక్రమము 246

ద్వారకానగరాగమనము 246

శాస్త్రోక్తవివాహాచరణము 247

(5) పంచమపట్టమహిషీ మిత్రవిందాదేవీ వివాహవర్ణనము 249

మిత్రవిందాదేవీసౌందర్యవర్ణనము 249

అవంతీనగరస్థ మిత్రవిందాదేవీస్వయంవరరచనావిధము 249

శ్రీకృష్ణానురాగప్రసక్తిక్రమము 250

శ్రీకృష్ణాగమనము 250

శ్రీకృష్ణవివాహాలంకారవర్ణనము 250

మిత్రవిందాసంతోషాతిశయము 250

నానాదేశనృపాలాగమనము 251

శ్రీకృష్ణమిత్రవిందాపరిణయము 252

| విషయనామ. | పుటసంఖ్య. |
|---|---|
| వేదోక్తవివాహాచరణము | 252 |
| కోసలాధిపనగ్నజిన్మహీపాలగుణప్రశంస | 252 |
| (6) షష్ఠపట్టమహిషీ శ్రీసత్యకీర్తిదేవీ వివాహప్రసంగము | 253 |
| సత్యకీర్తిసౌందర్యవిలాసాదివర్ణనము | 253 |
| దుష్టవృషభదర్పహరణ ప్రతిజ్ఞ | 253 |
| శ్రీకృష్ణాగమనము | 254 |
| కోసలేశ్వరరాజకలిత కృష్ణగుణప్రశంస | 255 |
| మత్తవృషభసమీపాగమనము | 256 |
| వృషభరాజదర్పహరణక్రమము | 257 |
| శ్రీసత్యకీర్తిదేవీ పరిణయ నిశ్చయము | 257 |
| శుభశకున విలోకనాది | 257 |
| గౌరీశారదాద్యాగమనము | 257 |
| వధూవరవివాహాచరణ వర్ణనము | 257 |
| అనుకూలదాంపత్య ప్రశంస | 258 |
| ఉత్తమయౌతకద్రవ్యసమర్పణావైఖరి | 258 |
| వధూవరరథారోహణ క్రమము | 259 |
| ద్వారకానగరాగమనము | 259 |
| మార్గమధ్యయుద్ధప్రస్తావము | 259 |
| దుష్టనృపగణసమ్మేళనము | 259 |
| యుద్ధాలోచనక్రమము | 259 |
| బాణవర్షప్రేరణము | 259 |
| కృష్ణతద్వైరిసేనాసమరసంరంభము | 259 |
| పరస్పరరథగజాదిభంగక్రమము | 259 |

| విషయనామ. | పుటసంఖ్య. |
|---|---|
| ధనంజయ జయప్రస్తావము | 259 |
| దేవదత్తనామకధనంజయశంఖపూరణము | 260 |
| శ్రీకృష్ణద్వారకాగమనము | 260 |
| నూతనదంపతీనిరీక్షణసంతోషవైఖరి | 260 |
| బ్రాహ్మణాశీర్వాదవర్ణనము | 261 |
| వధూవరగృహప్రవేశ క్రమము | 261 |
| శృంగారకేళిసౌఖ్యప్రాప్తి విధానము | 261 |
| (7) సప్తమపట్టమహిషీ శ్రీభద్రాదేవీ వివాహప్రసంగము | 262 |
| కేకయదేశాధిపప్రశుతకీర్తిభూపాలశుభగుణ ప్రశంస | 262 |
| భద్రానామకకన్యాశీలాదిసద్గుణవర్ణనము | 262 |
| శ్రీకృష్ణవరనిశ్చయప్రస్తావము | 262 |
| కృష్ణసంతోషప్రాప్తికథనము | 262 |
| శ్రీకృష్ణవివాహాలంకారరచన | 262 |
| రథారోహణవైఖరి | 262 |
| కేకయనగరాగమనము | 263 |
| కేకయరాజకృతకృష్ణాహ్వానసంమాననాది | 263 |
| శ్రీకృష్ణగజారోహణ నగరప్రదక్షిణాది వర్ణనము | 263 |
| బ్రాహ్మణగణానుగమనము | 263 |
| నగరవీధీప్రవేశక్రమము | 263 |
| ఆకాశబాణావళిభావోల్లేఖనము | 263 |
| వీథ్యలంకారవాద్యనాదాదిశుభరచన | 264 |
| వివాహమంటప ప్రవేశక్రమము | 265 |
| మధుపర్కప్రదానము | 265 |

| విషయనామ. | పుటసంఖ్య. |
|---|---|
| కన్యకాదానవైఖరీవర్ణనము | 265 |
| రథారోహణరచనావైభవము | 265 |
| దేవగంధర్వానందకథనము | 265 |
| ద్వారకానగరసమాగమనము | 265 |
| పురజనసంతోషాతిశయ వర్ణనము | 266 |
| శ్రీకృష్ణవిహారలీలాది | 266 |
| (8) అష్టమపట్టమహిషీ—శ్రీలక్షణాదేవీ వివాహప్రసంగము | 267 |
| లక్షణానామకమద్రరాజపుత్రీ పరమసౌందర్యవర్ణనము | 267 |
| కృష్ణానురాగబంధచింతనాది | 267 |
| వివాహోపాయచింతనప్రసంగము | 267 |
| కన్యాకావివాహార్థ మీనయంత్రస్థాపనము | 268 |
| శరసంధాననిర్ణయరచన | 268 |
| నానాదేశనృపకుమారాగమనము | 268 |
| మద్రపురవివాహరచనావైఖరి | 268 |
| శ్రీకృష్ణకలిత వివాహాలంకారము | 268 |
| కృష్ణరథారోహణక్రమము | 268 |
| సేనాపరికరసహిత శ్రీకృష్ణాగమనము | 268 |
| మద్రరాజకలితాహ్వాన పరిచర్యాదిరచన | 269 |
| శ్రీకృష్ణమంచారోహణము | 269 |
| లక్షణాదేవీమంగళస్నానకలనము | 270 |
| వివాహాలంకారప్రకారము | 270 |
| స్వయంవరమంటపాగమనము | 272 |
| లక్షణాకన్యాసౌందర్యప్రశంస | 272 |

| విషయనామ. | పుటసంఖ్య. |
|---|---|
| రాజకుమారకృతమీనయంత్రచాపారోపణాది | 273 |
| రాజకుమారాపజయప్రాప్తికథనము | 273 |
| శ్రీకృష్ణకృతమీనయంత్రచాపారోపణవైఖరి | 273 |
| కృష్ణజయప్రాప్తివర్ణనము | 274 |
| పుష్పవృష్ట్యాదిశుభశకునవిరీక్షణము | 274 |
| స్వయంవరమాలాసమర్పణక్రమము | 274 |
| వధూవరరథారోహణవిధానము | 274 |
| ద్వారకానగరసమాగమము | 274 |
| మార్గమధ్యమిళితనృపకుమారగణయుద్ధరచన | 274 |
| శత్రుభూపాలబాణవర్షణము | 274 |
| శ్రీకృష్ణప్రేరితప్రత్యస్త్రబాణాది | 275 |
| ఉభయసైన్యమహాయుద్ధపరిపాటి | 275 |
| దుష్టభూపాలసైన్యాపజయాది | 275 |
| శ్రీకృష్ణజయప్రస్తావము | 275 |
| శ్రీకృష్ణపరాక్రమప్రశంస | 276 |
| విజయశంఖధ్వానప్రసరణము | 276 |
| వందిమాగధస్తుతిరచన | 276 |
| ద్వారకానగరప్రవేశము | 276 |
| శ్రేష్ఠద్రవ్యమణివాహనాదియౌతకప్రదానము | 277 |
| ద్వారకానగర వివాహమంటపాలంకారము | 277 |
| బ్రహ్మరుద్రాద్యాగమనానుయాత్రాప్రస్తావము | 278 |
| అప్సరోవరనర్తనాది | 278 |
| మంగళగానకీర్తనము | 279 |

## అష్టమహిషీ కల్యాణము


| విషయనామ. | పుటసంఖ్య. |
|---|---|
| నీరాజనసమర్పణము | 279 |
| కల్యాణపీఠికాసమారోహణము | 279 |
| మధుపర్కప్రదానము | 279 |
| మంగళాష్టకపఠనము | 280 |
| వివాహకంకణధారణక్రమము | 280 |
| హోమాదికలనము | 280 |
| ఆశీర్వాదరచన | 280 |
| వివాహనీరాజనసమర్పణక్రమము | 280 |
| వివాహసమయనానాదానప్రదానాది | 281 |
| ఇష్టార్థప్రదానాదివర్ణనము | 231 |
| అష్టమహిషీసహిత శ్రీకృష్ణపరమానంద సుఖానుభవము | 282 |
| దివ్యసుందరీసౌందర్యశీలాదివర్ణనము | 282 |
| శ్రీకృష్ణవిహారవైభవవర్ణనము | 283 |
| గ్రంథశ్రవణాదిఫలస్వరూప పఠనము | 283 |
| శ్రీయలమేల్మంగదేవీవైభవప్రశంస | 284 |
| గ్రంథసమర్పణక్రమము | 284 |
| కవివంశవైభవప్రశంస | 284 |
| నిజకావ్యమహిమ వర్ణనము | 284 |
| పంచమాశ్వాసపరిసమాప్తిక్రమము | 284 |
| గ్రంథనిగమనము | 284 |
| అష్టమహిషీకల్యాణప్రతిపాదిత సుప్రసిద్ధపదానుక్రమణిక | 285 |

[ THE GENEALOGY OF THE TALLAPAKAM POETS.

FLOURISHED IN THE 15th & 16th CENTURIES. A.D. ]

---

[1]Annamāchārya (1408—1503 A.D.)
(m. Timmāmbā and Akkāmbā)

- Narasiṁha (by Timmāmbā) [m. Nāchchārammā and Anantammā.]
  - Nārāyaṇa (by Nāch-chāramma.)
  - Appaḷārya (by Anan-tāmbā)
  - Annayārya (by Anan-tāmbā)
- [2]Peda Tirumalāchārya (by Akkmābā) (m. Tirumalammā.)
  - [3]China-Tirumalayya (m. Peda Maṅgamma.)
    - [5]Tiruvēṅgaḷappa
  - Annaya
  - Peda Tiruveṅgaḷa
  - [4]Chinnanna alias Tiru-vēṅgaḷanāṭha
  - Kōnēṭi Tiru-vēṅgaḷanātha
- Tirumalāmbā (m. Tirumalai Koṇḍayārya.)
  - Rēvaṇūri Vēṅkaṭārya, (the author of Śakuntalā Pariṇayamu.)

---

NOTE 1:—The numbers marked in this pedigree indicate the various works written in Telugu and Sanskrit languages by these famous poets of Tāḷḷapākam family. [For further information, vide, next page.]

The under-mentioned scholars (noted in the pedigree) are the authors of the various works: thus—

1. Annamāchārya,* the author of—
   (1) Adhyātma-Saṅkīrtanalu,
   (2) Śṛiṅgāra-Saṅkīrtanalu,
   (3) Śṛiṅgāra-Mañjarī and
   (4) Śṛiṅgāra-Lakshṇa in Saṅkrit (not available.)

   [Published in Tirupati Dēvasthānam Tāḷḷapakkam series.] (1)–(3)

2. Peda Tirumalāchārya, the author of—
   (1) Śṛiṅgāra-Saṅkīrtanalu,
   (2) Vairāgyavachana-gītālu,
   (3) Śṛiṅgāra-Daṇḍakamu,
   (4) Chakravāḷa-Mañjarī,
   (5) Śṛiṅgāravṛitta-Śataka,
   (6) Udāharaṇamulu,
   (7) Nītisīsa-Śatakamu,
   (8) Sudarśana-Ragaḷa,
   (9) Rēpha-Rakāramulu and

   [Published in Tirupati Dēvasthānam Tāḷḷapākkam series.] (1)–(9)

   (10) Āndhra-Vēdānta or Bhagavat Gītā. [In the press]

3. Chinna-Tirumalāchārya, the author of—
   (1) Adhyātma-Saṅkīrtanalu, [In the press]
   (2) Śṛiṅgāra-Saṅkīrtanalu, [In the press]
   (3) Ashṭabhāshā-Daṇḍaka (in Sanskrit) and [Published]
   (4) Saṅkīrtana-Lakshaṇa [Published]

4. Chinnanna (alias Tiruveṅgaḷanātha), the author of—
   (1) Paramayōgi-Vilāsamu [Published]
   (2) Ashṭa-Mahishī-Kaḷyāṇamu and [Published]
   (3) Ushāpariṇayamu [In the press.]

5. Tiruveṅgaḷappa, the author of—
   (1) Bālaprabōdhikā on Amara and
   (2) Sudhānidhi on Kāvyaprakāśikā of Mammaṭa.

---

* Various names are given for this Annamāchārya and his sons and grand-sons. [Vide List of various names of Tāḷḷapākkam poets in the next page and page 358 of the Tirupati Dēvasthānam Epigraphical Report.]

## LIST OF VARIOUS NAMES FOR TALLAPAKAM POETS.

(1) Tāḷḷapākam Annamāchārya (the earliest member of the Tāḷḷapākam family),
alias Annamayya,
Annamayyaṅgār,
Annayāchārya,
Annayaguru and
Annayārya.

(2) Tāḷḷapākam Narasiṁha (the first son of No. 1)
alias Narasayyaṅgār and
Narasingaṇṇa.

(3) Tāḷḷapākam Peda-Tirumalāchārya** (the second son of No. 1 and younger brother of No. 2.)
alias Peda Tirumalayya,
Peda-Tirumalayyaṅgār,
Annaya-Tirumalārya,
Annaya Timmaṇārya,
Periya-Tirumalayyaṅgār,
Timmayya,
Timmayārya,
Tirumala,
Tirumalāchārya,
Tirumalaguru,
Tirumalārya-Dēśika,
Tirumalayyaṅgār and
Tālavāka Tirumalayya.

(4) Tāḷḷapākam China-Tirumalayya,** (the first son of No. 3.)
alias China Timmayya,
China Timmā-Dīkshita,
China Tirumalāchārya,
China Tirumala Dīkshita,
China-Timma,

Tāḷḷapākam China-Tirumalayya,
alias Chinna-Timmanna,
Chinna-Tirumalayyaṅgār,
Śiru-Tirumalai Iyaṅgār and
Tirumala.

(5) Tāḷḷapākam Annamayyaṅgāru, (the second son of No. 3.)
alias Annayya and
Annayāchārya.

(6) Tāḷḷapākam Peda Tiruvēṅgaḷa, (the third son of No 3.)
alias Tiruvēṅgaḷa,
Tiruvēṅgaḷanātha and
Tiruvēṅkaṭappan.

(7) Tāḷḷapākam Chinnanna,** (the fourth son of No. 3.)
alias Chinna Tiruvēṅgaḷa,
China Tiruvēṅgaḷanātha,
Tiruvēṇādhar,
Tiruvēṇādhayyar,
Tiruveṅgaḷanātha,
Tiruveṅgaḷanāthayyaṅgāru,
Tiruvēṅkaṭanāthar and
Vēṅgalārya.

(8) Tāḷḷapākam Kōnēṭi-Tiruveṅgaḷanātha, (the fifth son of No. 3.)
alias Kōnēṭi Vēṅgaḷanātha and
Kōnēṭi Tiruvēṅgaḷanāthayyaṅgāru.

(9) Tāḷḷapākam Tiruveṅgaḷappa (the son of No. 4.)
alias Tiruveṅgaḷappar,
Tiruveṅkaṭayyan,
Tiruvēṅgaḷa-Dīkshita.

---

** These two-star marks wherever they are found indicate that they are not only the authors of the above-works but also the donors to the temple of Śrī Vēṅkaṭēśa, Śrī Gōvindarāja and other minor Deities. [Vide respective numbers, registered in six volumes of Tirupati Dēvasthānam Epigraphical Series.]

శ్రీరస్తు

# అష్టమహిషీ కళ్యాణము.[1]

[తాళ్ళపాక తిరువెంగళనాథసూరివిరచితము]

## ప్రథమాశ్వాసము.

(కవికృతమంగళాచరణము. శ్రీహరిదేవతాచార్యప్రార్థన.)

[ద్విపద]

శ్రీయలమేల్మంగఁ జిరకృపాపాంగఁ
గాయజుమాత సాగరతనూజాత
శ్రీవేంకటేశకాంక్షితకుచదేశ
జీవనభవపాణి శ్రీకరవాణిఁ
గనకశోభనగాత్రఁ గంజాతనేత్ర
ననుపమాయతవేణి నఖిలకల్యాణి
హారిభూషణజాల నర్ధేందుఫాలఁ
జారుగుణశ్రేణి సైకతశ్రోణి
నరుణకోమలపాద నభినవామోదఁ
బరమయోగిధ్యేయ బ్రహ్మాదిగేయ

---

NOTE 1 :—This Ashṭamahishī-kalyāṇam written (in about 1545 A.D.) in Telugu language in Dvipada metre, describing the glory of Lord Śrī Kṛishṇa's marriage with the eight divine consorts, dedicated to Śrī Alamēlmangamma, the Goddess adorning the bosom of Śrī Vēnkaṭēśa at Tirumalai, is said to be the composition of Tiruvēngaḷanātha alias Chinnanna, the fourth son of Peda Tirumalāchārya and the grandson of the famous Annamāchārya of the Tāḷḷapākam family. His other famous works are "Paramayōgīvilāsamu" dedicated to Śrī Vēnkaṭēśa and "Ushā Kalyāṇamu". For his various gifts made to the Tirumalai Temple, vide Tirupati Dēvasthānam Epigraphical-Report pages 296-299.

నెఱయంగఁ జాబిల్లి నిండువెన్నెలల
మఱపించు తెలిమించు మణుగొప్పగట్టి
మంచికుందనపుఁ దామరగద్దెమీఁద
నంచితపద్మాసనాసీనయగుచుఁ
గరినాయకులు రత్నకలశామృతంబు
నిరుమేలఁ జిలుకదేవేంద్రాదినిఖిల
సురగరుడోరగస్తోమంబుగొలువఁ
గరమొప్ప వరదానకరమొప్ప నభయ
కరమున శోభనాకరమై చెలంగ
సరసిజంబులురెండు సవరించుహస్త

సరసిజంబులుగల్గి జలజాక్షుఁగూడి
తిరమొందు జననినిందిరనాత్మఁ దలఁచి
శ్రీవేంకటేశుడై చేలప్రకాశు
దేవాదిదేవును ధీరప్రభావు
లలితసౌందర్య లీలాభూమిభూమి
నలకషట్పదజితహారినీలనీల
ఘనసహస్రార హుంకారదివ్యాస్త్ర
కనకమయాంశుచక్రంబుఁ జక్రంబుఁ
బాలితజన్యంబుఁ బాంచజన్యంబు
నాళీకనాభ నందకము నందకముఁ

గనదటవీమాలఖచితేంద్రనీల
ఘనకాంతి విజితశార్ఙ్గంబు శార్ఙ్గంబు
వేదాదివిద్యాప్రవీణమానీంద్ర
మోదకదివ్య కౌమోదికీనాత్మఁ
ప్రణుతించి గణుతించి భక్తిసేవించి
గణనీయభోగవిశేషు శేషు
జితమత్తదైతేయు శ్రీవైనతేయు

శ్రుతిదామగళదేశు సూత్రవతీశు
సురుతరభక్తి నిత్యులను నిత్యులను
గురుతపోలబ్ధ ముక్తులను ముక్తులను
ఘన్మౌనుత ద్రావిడాగమసార్వభౌము
లై నమావారల నాళువారలను
మానితసిద్ధాంతమార్గసల్లలిత
మానుజాచార్యు రామానుజాచార్యు
సతతనిర్జిత సూనశరుఁబారాశరుని
నతులితనిగమవాక్యవ్యాసు వ్యాసుఁ
బాయకహరిభక్తి ప్రబలినతపసి
రాయనియల బాదరాయణిసతత
హరిపాదమతుల మహాభాగవతుల
నరసి నుతించి సాష్టాంగంబు లెఱఁగి;

(కవివంశావళి వర్ణన)

తతమానసార్ణవోత్పన్నకాకుత్థ్స
పతికథామృతపానపరమసమ్మోద
పరమానిపదభక్తిభరభరద్వాజ
వరగోత్రజుఁడు నందభవవంశభవుఁడు
హరిభక్తుఁడాశ్వలాయనసూత్రశాలి
పరమవిద్యాసింధు పారంగతుండు
వనజాతజాతసర్వసురేంద్రముఖులు
గనలేని వేంకటగ్రావాధినాథు
పదములు శోభనాస్పదములౌ తనదు
పదములు బహుదేశపదముల జనులఁ

గనఁజేసి పంచమాగమసార్వభౌముఁ
డనఁబ్రసిద్ధికినెక్కి యఖిలవిద్యలను
నన్నయాచార్యుండె యనఁదాళ్లపాక

యన్నమాచార్యుఁడాయత కీర్తిఁజెలఁగె
ఆధీరమతికిఁ దిమ్మాంబ యక్కాంబ
శ్రీధరాధీనలౌ శ్రీధరాసతుల
కరణి నిద్దఱు కులకాంతాలలామ
లరయఁ దిమ్మాంబకు నాత్మసంభవుఁడు
పాడఁజెప్పగవర్ణపద్ధతి నీడు
జోడులేఁడని సభసొచ్చినాదించి

పరఁగినధీశాలి ప్రతివాదిదైత్య
నరశింహుఁడనఁగల్గె నరసింహగురుఁడు
అమ్మహాత్మునకుఁ దోయ్యలులునాచారి
యమ్మ యనంతమ్మయనఁ బొల్చిరందుఁ
జారులక్షణను నాచారియమ్మకును
నారాయణుఁడు రూపనారాయణుండు
గలిగె ననంతాంబ గర్భంబునందు
నలఘుతేజోమూర్తి యప్పలార్యుండు
హరిపరాయణచిత్తు డన్నమార్యుండు
సురుకీర్తిమంతులై యుదయించిరెలమి

అక్కలాంబుధికన్యయన నొప్పునట్టి
యక్కలాంబకు సుముఖాబ్జబింబకును
గరిమ నంబుధిసుధాకరుడు జన్మించు
సరలిమై తిరుమలాచార్యుండువొడమె
నరసతినన్నిభ నరసమాహ్వాయును
స్థిరకార్యకీర్తియౌ తిరుమలాంబయును
జనియించిరురుయోగసామ్రాజ్యవిభవ
జనకుఁడా తిరుమలాచార్యవర్యుండు
వేదాంతవిద్యా ప్రవీణుడై యాంధ్ర
వేదాంతమొనరించె ద్విపదరూపమున

హరివంశకావ్య మాయతరసస్ఫూర్తి
హరివంశమిగురొత్త ననువొందజేసి
చక్రవాళములోన సరిలేదనంగఁ
జక్రవాళముగ మంజరి రచియించి
శ్రుతులచిక్కులుదీర్చు శుకతాతవోలె
సతత రేఫఱకార సరణులేర్పఱిచి
సంగీతసాహిత్య సార్వజ్ఞకత్వ
మంగళసామ్రాజ్య మహితుఁడై యలరె
మండెముకోటలో మండలంబెఱుఁగ
మండలాగ్రాహతి ఖండితపుష్ప

దామమై ధర్మాంగద స్థితిఁబోలిచె
నేమహామహునియహీనగాత్రమున
నాపావనాత్ముని యంగనామాళి
రూపపాతివ్రత్య రుచిరభావముల
సరసిజాలయఁబోలు సాధ్వీలలామ
తిరుమలాంబయనంగఁ దేజంబుమెరసి
యురుదందనయ్యింతి యల పంచకల్ప
తరువులునానొప్పు తనయరత్నములఁ
జారుతరాష్ట్రభాషాచక్రవర్తి
ధీరుని బినతిమ్మదేశికోత్తముని

యన్నిపద్యలయందు సరయ మున్నింటి
యన్నయార్యునిబోలు నన్నయాచార్యు
సాత్త్వికశుభమూర్తి సంగీతసత్క
విత్వాధికుని దిరువేంగళాహ్వయుని
జయయుత శ్రీలబ్ధ సహజకవిత్వ
నయు తిరువేంగళనాథుని నన్ను
సదమల విద్యావిశారదు లోక

విదితుని గోనేటివేంకటనాథుఁ
గనియె వారలలోనఁ గావ్యంబుఁజెప్పి
యెనలేని శ్రీవేంకటేశు మెప్పించి

సకలంబు నెఱుఁగ నసాధారణాంక
మకరకుండలము లిమ్మహిఁ గొన్నవాఁడ
దినములలోననె వేయిద్విపద లింపొంద
వినుతవర్ణనలతోడ విరచించువాఁడఁ
గవిశిరఃకంపయోగ్య ప్రతిద్విపద
నవబిరుదాంకుండ నాళీకసదన
వాసినీవేంకటేశ్వరపాదపద్మ
వాసనాలోలుపస్వాంతషట్పదుఁడ
వినుతశీలుఁడఁ దిరువేంగళనాథుఁ
డనుపేరఁ బ్రఖ్యాతినందినయేను.

(ద్విపద లక్షణము)

వాసవుల్మువ్వురు వనజాప్తుఁ డొకఁడు
భాసిల్లు నదియొక్క పదము శ్రీకాంత
క్రమమున నీనాల్గు గణములునడచుఁ
గ్రమదూరముగఁ బ్రయోగముసేయరాదు
ఆపాదమునకు మూఁడవగణంబాది
దీపించు యతి యంబుధిప్రియతనయ
యుపమింపనవి ప్రాసయుతములై రెండు
ద్విపదనావిలసిల్లి వికచాబ్జపాణి
ద్విపదకు ద్విపదకుఁ దెగఁ జెప్పవలయు
నెపుడు సంస్కృతమున నితరభాషలను

యతులలోపలఁ బ్రాసయతి దక్క సకల
యతులుచెల్లును బ్రయోగాను సారమున

ద్విపదతో ద్విపద సంధిలనేకశబ్ద
మపుడు రెంటనుగూర్ప నదియయుక్తంబు
మఱియుసంస్కృతప్ర సమాసరూపమున
నరయనెన్నిటినైన నిర్మింపఁదగును
తెనుఁగునఁ గూర్చిన ద్విపదయంత్యమున
నొనరఁ గ్రియాంత సముచ్చయాంతములఁ
దనరు నకార ముత్యముగూడెనేని
విసుతింప నుత్తర ద్విపదాదియందు
గొనకొన్న స్వరముతోఁ గూడఁగాదనుచు
నొనరింప సుకవీంద్రులుద్దండమంద్రు
అరసున్న నొనఁగూర్ప ననువైనహల్లు
గరిమనీద్విపదాదిఁ గనుపట్టెనేని
తొలివిభక్తికిఁదక్కఁ దుదివిభక్త్యంత
ములు నకారములును ముకురబింబాస్య
యానకారముచెల్లు నరసున్నలగుచు
నానీలకచభృంగ యలమేలుమంగ
యనులక్షణంబుల ననువొంద సుకవి
జనసుప్రయోగైకశరణమై సకల
జగదేకనుత విరాట్ఛందోవతీర్ణ
యగుచునే ద్విపదవిఖ్యాతిచెలంగ
వితత తల్లక్షణ ద్విపదమార్గమున
మతినెన్ని కృష్ణాష్టమహిషీవివాహ
కృతియొనర్చెదఁ జమత్కృతి సంఘటింపఁ
జతురశృంగార వాచాప్రౌఢిమెఱసి.

(కవికావ్యప్రశంస)

చికిచికిమొఱకలఁ జెప్పంగలేని
కుకవులకెల్ల మక్కువతల్లి జల్లి

చుట్టుఁబ్రోవులఁ గొలుచులుఁ గూడఁబెట్టి
దిట్టకూళలకుఁ బాదియలు గాదియలు

కొంకక తనునోరికొలఁదులఁబలుకు
మంకుఁబోతులకు గ్రామ్యంబు సామ్యంబు
ఆరీతినుడువక యలఘుశబ్దార్థ
సారసరీతిరసప్రభావముగఁ
గులికి కస్తురివీణెఁగోసినకరణిఁ
దెలికప్పురపుఁగ్రోవి దెఱచినసరణి
విరవాదిపొట్లంబు విడిచిన మాడ్కిఁ
బరిమళించుచు గవుల్ బళిబళియనఁగఁ
గవితచెప్పిన సులక్షణునిఁ గవీంద్రుఁ
డవునందురే నేర్చినట్లు చెప్పెదను.

### అష్టమహిషీ కళ్యాణ కథారంభము.

(గ్రంథాంకితము)

అలమేలుమంగ మోహనకాంచనాంగ
నెలమి మత్కృతికి నధీశ్వరిఁ జేసి
దరహాసవతికి భూధవళాక్షి సవతి
కరుణ పల్లవపాదకలఘుమోదకును
హిమధామవదనకు హేమాబ్జసదన
కమృతభాషణకు బ్రహ్మాదిపోషణకుఁ
గృష్ణనపాయిని కిష్టదాయినికి
గృష్ణాహివేణికిఁ గీరవాణికిని
అవితదీనతకుఁ గలహంసయానకును
భువనరక్షణకును బుణ్యలక్షణకు

నంకితంబుగను గావ్యంబుగావింతు
సింకఁ దత్ప్రారంభ మెయ్యది యనిన

నవిరళమన్మనసాంబుజ నిలయ
యవధరింపుము వెంకటాద్రీసురాణి
శుకయోగిఁగాంచనాం శుకయోగిఁగాంచి
యకలంకగుణుఁడైన యభిమన్యుసుతుఁడు
మానీంద్ర యాదేవ మానీంద్రసుతుఁడు
దానవారాతి యాదవ వంశమునను
జనియించె నంటివి జలజాక్షుఁడెట్లు
జనియించె నేమేమిసలిపె లోకమున

మహిమ మీరంగ మన్మథువైరి యష్ట
మహిషుల నేరీతి మహిఁ బెండ్లియాడె
నాలచ్చిమగని కథామృతాంభోధి
నోలలాడింపవే యోతండ్రియనిన
రాజుఁగన్గొని యోగిరాజు రాజేంద్ర
రాజీవదళనేత్రురాజితకథలు
వినగోరునట్టి వివేక సంపన్ను
లనయంబువారెపో యఖిలపావనులు
నీవు నా హరికథలెఱుఁగఁ గోరితివి
గావునఁ బుణ్యసంగతుఁడవై వినుము

మునుపు పల్కుల తుదల్మనుముట్టఁజదువు
జనుల దుర్జనులునిచ్చలుబాధసేయ

(భూమిదేవి కష్టదశ)

నీరధిసురనరనికరశైలాది
ధారిణియైన యాధారిణివగచి
కనలి వ్రేల్పులగమికాని చెంగటికిఁ
జని యింద్రుఁ జూచి వెచ్చనియూర్పుతోడ
నగసమూహముల బన్నగసమూహముల
నగజాలముల సర్వఖగజాలములను

అష్ట. 2.

నిధులను సకలాంబునిధులనుమోచి
బుధకంటకు లక్షణమును మోవలేను
సాధుబాధకులచే జడిసితినింక
నేధీరుచేఁదీరునీభారమన్న
మున్నీటి మొలనూలి ముదితతో వేయి
కన్నులమేటి సంగడివారుఁ దాను
పాటీరశశి కాంతిఁ బాటించుమేని
జోటితోఁడున్న యచ్చోటికేతెంచి
యపుడు కోరకితకరాబ్జుఁడై పలికెఁ
గపటమానసులు నిష్కపటమానసుల
తపములజపముల ధర్మకర్మముల
విపరీతముగఁజేయ విసిగి యాఘనుల
దెసఁజూడలేక నీదెసకేగుదెంచె
వసుదాంబుజాక్షి యోవనజాతజాత
అనవిని జననికి నాతమ్మిచూలి
వినతుఁడై వినుతిగావించి సేవించి
మాపాలగలవాఁడు మాపాలగలఁడు
నీపాలగలఁ డవనీదేవియనుచు
వాణీవిభుఁడు శర్వాణీధవుండు
నేణాంకసారసహితులు దిక్పతులు

(క్షీరాబ్ధిగమనము)

మునులునేతేరంగ మునుమున్నుపుడమి
ననబోఁడితో సితార్ణవమునకరిగి
శతకోటి శతకోటి చకితాత్మగర్భ
గతపర్వతంబులు నాగంబులుగాఁగ
ఘనమీనవాలాగ్ర ఘట్టనాజస్ర
జనితశీకరతతుల్ సవరముల్గాఁగ
శ్రీకరోన్నతి వికసితనూత్న పుండ

రీకముల్బహుపుండరీకముల్గాఁగ
నలఘుతరోగ్రగరావాంచిత వివిధ
జలచరజాలముల్ సైన్యముల్గాఁగ
......పికధ్వనులు
కరమొప్ప వందిమాగధ నుతుల్గాఁగ
పరివృతభూజబంధ రవికల్గాఁగ
పట్టభద్రునిగతి భాసిల్లు కడలి
పట్టుతేనికి డెంకిపట్టైనదాని
హారికిచ్చు మానిహస్తార్ఘ్యంబులనఁగ
నరవిందములఁ దేనియలనొప్పుదాని
గరిమనాకులఁబిల్చు కరములోయనఁగ
సురుచిరాలోలవీచులనొప్పుదాని
దనుజారి నిజపదధ్యానంబుసేయు
మునుల బకజాలములనొప్పుదాని
వనజాతలోచన వరభక్తిలీల

(భగవన్మహిమానువర్ణన)

ఘనశంఖచక్రసంకలితమౌదాని
దివియనికొనియాడ ద్విజరాజహంస
జవసంచరణముల సమకూరుదాని
నకలంకమగు కుబేరావాసమనఁగ
మకరకచ్ఛపవరమహితమౌదాని
గడలి మీఁగడల నల్గడలను బాల
కడలితాకుల వెన్న గరికట్టుదాని
చెలువుమై యేటినెచ్చెలువలనవ్వు
పొలపున డిండీరములనొప్పుదాని
గ్రమమునఁజూచిడగ్గటి సతోపాస్య
కమలజులైనట్టి కమలజముఖులు
సకలయోగీంద్ర హృత్సత్త్వగుణంబు

లోకరూపమై యిటనొప్పెనోయనఁగ
నమృతంబుమై గట్టినట్టిమీఁగడయొ
కోమరారువెన్నెలకుప్పయోయనఁగ
మున్నీరు తరుమగమొగైనవెన్న
తిన్నయోయన నొప్పు తెలిదీవినడుమ
వనజోదరుని కీర్తివల్లి వేవగల
ననలొత్తెననొప్పు నాగేంద్రుమీఁదఁ
బటికపుఁ బెట్టెలోపలి నీలమనఁగఁ
బటుఫణాధరసీమ భాసిల్లువాని
వరనికషాంతరోజ్జ్వలహేమరేఖ
సరవినిందిరయురః స్థలినొప్పువాని
జెలినీటిపుట్టువు తేటయైకరుణ
లోలుకుచుండెడు నేత్రయుగళంబువాని
గమలాప్తవిధుమధ్యగగనమోయనఁగ
గమనీయదరచక్ర ఘనమూర్తివాని
ఏటిజోటికిఁ బుట్టినిండ్లైరాతిఁ
బోటిఁజేసిన పదములనొప్పువాని
శ్రుతిలక్ష్మియూఁగు భాసురపుటుయ్యాల
గతిఁగుండలములచే గరమొప్పువాని
గందువాసిన చంద్రగళలననొప్పు
నిందిరసవతులయెడనొప్పువాని
నహిరాజగరుడసేనాధిపముఖ్య
బహునిత్యముక్తులఁ బాలించువాని
గనిపుటీకృతకరకమలముల్ ఫాల
వనజారిరేఖల వసియింపఁజేసి
జితదైత్యరాజయాశ్రితకల్పభూజ
క్షితిరమాధారరక్షితమానివార
ప్రోవులుగాజపంబులు దపంబులును

గావించి నినుమునుల్గాంచుటయరుదు
అట్టి నీదర్శనం బబ్బెమాపట్టు
పట్టులన్నియునుశోభనమయ్యెనయ్య
దాతవై మాతవై తాతవై మమ్ముఁ
బ్రోతువు నీవయెప్పుడు జగన్నాథ
అని వినుతించి సాష్టాంగంబు లెరఁగి
దనుజారి దనుజాంశ ధరులు భూవరులు
బసలులై జన్నము ల్పన్నముల్ సేయ
విబుధులకుడుపులు విడుపులై పోయె
నేవెరవుననైన నిఁకదేవదేవ
నీవ దేవతల మన్నించి యీ వేళ
నీజగతీభారమెడలించి కావు
మీజగతిని నిర్జరేంద్రులఁ బ్రోవు
మనుడుఁబ్రసన్నాత్ముఁడై చెంతనున్న
వనధిమేఖలఁ జూచి వనధితల్పకుఁడు
వలవంత వలదు నీవంత యీవంత
నిలువకుండఁగ ఫణినేతతో నేను

(కృష్ణావతార ప్రసంగ)

వసుమతివసుదేవ వసుధేశ్వరునకు
నసమానబలకృష్ణులనిఁబ్రభవించి
దుష్టశిక్షణమున దుష్టరక్షణము
దృష్టసంపదయు నదృష్టసంపదయు
నొనరించి సంతోషమొనరింతు నీకు
ననుమానపడవలదణుమాన మధ్య
యని యానతిచ్చిన నవనియు నవని
తనమెల్లనుడిగి యెంతయు వేడ్కనరిగె
వేల్పుఁ బెద్దయు వేల్పు వేల్పున కెఱఁగి
వేల్పులతోఁదొంటి వీడునకరిగె

రాజేంద్రదయటభోజరాజేంద్రుఁడమర
రాజతుల్యుఁడు మధురాజనాధిపుఁడు
విగ్రహాజితకామ విగ్రహుఁడనఘుఁ
డుగ్రసేనుఁడు శాత్రవోగ్రసేనుండు
శూరపుత్రునకరి శూరుచైత్రునకును
ధీరవర్తికి వసుదేవభూపతికి
సావధానంబున నాత్మజ సకల
దేవకీర్తితయైన దేవకీ కన్యఁ

(దేవకీపరిణయ కథ)

బరిణయంబొనరించి బహు సీమహేమ
కరిహారులరణంబుగానిచ్చి పనుప
నారామతోఁ బుట్టువగు కంసుఁడింద్రు
తేరు సొంపులఁదేరు తేరుమీఁదటను
నావధూవరులతో నారూఢుఁడగుచు
దేవతల్ సకల భూదేవ తల్పొగడఁ
బటహాభేరితూర్య పటుతరనాద
పటలమొంతయు దిశాపటలంబు నిండ
నరుగుచో నశరీరినాకంసుఁ జేరి
యరుదైన నొక మాటయనియె నీనాతి
యొనిమిదవపట్టి యిలనిన్నుఁబట్టి
తునిమెడి ననబిట్టుతోఁబుట్టుగిట్టి
యటిముటిపూఁదీవె యట్టునవ్రాలు
కటకునూరంచులకై దువహోలె
బెడిదంపుటడిదంబుఁ బిడికిటి బలిని
మెడద్రేయఁబూన యమ్మేదినీ విభుఁడు
భోజేంద్ర నీచేతఁ బొలియునీయబల
రాజేంద్ర సమ శత్రు రాజేంద్రగణమె
బయలుమాటలు పాటిపాటించుబెల్ల

నయమానె కాకుండినను దీనివిడువు
మీతన్విబిడ్డలు నెల్ల నీచేతి
హేతిఘాతికినిత్తు నిటమీఁదననుచు
నొప్పంగజెప్పియా యొప్పులకుప్ప
దెప్పరంబుడిపి వాడినమోముతోడఁ
బులివాఁతబడి తప్పిపోవు చందమున
నెలనాఁగతోఁదొంటియింటికేతెంచె

(కంసోపద్రవప్రస్తావ)

అంతగొన్నాళ్లకు నాయింతి కాంతి
మంతుఁడౌ నొక సుకుమారుఁ గుమారుఁ
గనినం శౌరి యాగసుగందు నెత్తి
కొని కొని కంసుకువలయేంద్రునకు
నొసఁగ సత్యమునకునుబ్బి సంరుద్ధ
వసుదేవుఁడంత నావసుదేవుఁ జూచి
యెనిమిదియవ పట్టియేకాక వీనిఁ
బనిలేనివనిచంపఁ బనియేమి యనుచుఁ
గొమరునితో వీడుగొలిపిన మూర్తి
రమణతోవిజితపారదుఁడు నారదుఁడు
చనుదెంచి హితవు పిసాళించి నవ్వి
తనవావి తనముచిందగఁ జెవిఁజేరి
సరసిజాక్షుఁడు సిన్నుఁ జంపని లింప
వరుతోయాదవాన్వయమునఁ బుట్టె
మంత్రంబుగాఁగ నిమంత్రంబు నమ్మి
మంత్రులు నీవుఁ నేమరకుండుఁడనుచు
నరిగెనమ్మౌని భోజావనీవిభుఁడు
పరవీరభీకరాంబకుని నబ్బకుని
విరథీకృతానేకవికటునాశకటు
నురుకాంతిఁ నిర్జితాహోకుఁ జాణూరు
వారిత గంధర్వవరుమూరుఁ గూడి

పోరియాదవులతోఁ బోరి జయింపఁ
గొందరు కేకయకు కురుదేశములఁ
జిందరవందరై చెదిరంతటను
చెలియలిబావను జెరసాలఁ జాల
నలుకమై నిగళసంగతులఁ జేయించి
హరిమాయలొదువ నాకతని నేర్పఱుపఁ
దరముగాదనుచుఁ దత్తమునఁగినిసి
మోదంబుతోనటమును మున్నకన్న
సోదరీసుతుల సూనోపమాకృతుల
నుర్వీశయార్వ్వర నుడిపి సుపర్వ
గర్వముల్గుదించు కడకమైనుండఁ
గడలేని నెవ్వగ గడలిసీఁదుచును
బాడిబడియదుభోజ పుత్రిగర్భమున
నంత ననంతుననంతతేజాంశ
మెంతయు నానాఁటికెదుగుచునుండ
మాయానటుండైన మరుతండ్రియోగ
మాయనీక్షించి రమ్మని యని పిలిచి
దేవియా దేవకీదేవి యందలరు
పావకాప్తాశనపతియంశమీవు
యందిమిక్కిలి భయమందికాననముఁ
జెందియుండెడి నందుశిఖరంబునందు
నున్నరోహిణియందు యునిచియానందు
నన్నుకన్నియవుగమ్మని వీడుకొలుపఁ
జనిమాయ శేషునియంశముఁ దనమాయ
కనుమాయ నేసి చుక్కల రాజునెడయు
రోహిణిగతిఁబొల్చు రోహిణియందు
సాహసవృత్తిమై సమకూరఁజేసి
సుదతీకదంబయశోదయశోద

యుదరంబునందుఁ దానుండె నుండుటయు
ఆరీతి బంధువులాయింతి చూలు
కరగనేయని కర కరఁబొక్కిరంత
ననుపమ లగ్నంబునందు సుతార
గనియె రోహిణీసుధాకారుఁగుమారుఁ
నలినాక్షు గంసపంసకుఁడుగాగల మాధవుండు
కంసానుజాగర్భగతుఁడయ్యె నంత
నవ్వ్రాలెంతయు మించెననఁగ
వెలఁదియైయొప్పె నవ్వేలఁదినెమ్మోము
కలువతూఁడులుదాఁకి కందినకోక

ములముక్కలనఁ జన్నుమొనలఁగప్పొదవె
దివిఁ బాదుకొని నిల్చుతేఁటిచాలనఁగ
నవిరళరేఖగానారుచెన్నారుఁ
గమలేశవిముఖుఁడౌ కంసుని దోసి
యుమిసినరీతిఁ జిట్టుములుబెట్టయ్యె
హారికిఁగా పైచుట్టినట్టినాగేంద్ర
కరణి నొప్పుచునున్నకాంచియుబిగిసె
అంతరీకృత హరిణాంకబింబంబు
వింతయై యుదరంబు వెలసెనంతటను
చక్కనికర్ణభూషణ చకచకలు

చెక్కులఁ జెక్కులఁ జికిలి గావింప
బంగారురెంటెంబుపై మిసమిసలు
నింగిమై మెఱుపులనెఱిఁ జూపుచుండఁ
గనుపట్టు వనమాలికారుచుల్ గగన
ఘనచక్రకోదండ ఘనతవహింప
వరవీరరసరేఖ వడువునవెదను

సిరియొప్పునాచెంత శ్రీవత్సమలర
నతులితశంఖ చక్రాదిదివ్యాస్త్ర
యుత బాహుయుగయుగముతోఁ జెలఁగి
తొలిదెసఁగనుపట్టు తుహినాంశుపగిది
నలరి దేవకియందు నతులలగ్నమున

(శ్రీకృష్ణావతారమూసాదిప్రశంస)

శ్రావణమేచకాష్టమివిధితార
నావిర్భవించె శ్రీహరినడురేయి
ద్విజరాజవిస్ఫూర్తి దివిభువిఁదనర
నిజప్రతిబారలెనెన్నరి మౌనివరులు
సురలునుతింప నాసురలుగంపింప
విరులవానలజల్లు విడువకకురిసె
నానకదుందుభి యాంభోజసుతయు
ఘటితహస్తాబ్జసంఘటితఫాలేందు
నిటలులై వేడ్కలనిక్క చొక్కుచును

గమలాకళత్ర నక్తంచరజైత్ర
భ్రమరశోభనగాత్ర భక్తాబ్జమిత్ర
ఘనతరదివ్యయాగముల యోగముల
నినుగానఁ గాలేరు నిర్జరులైన
ద్విజరాజు దినరాజు దిక్కోణవరులు
అజునికాయజుని సర్వాత్మజాలంబు
గన్నసీనిజమూర్తి గన్నమాకోర్కి
కన్ననెక్కువయేది కమలాక్షయన్న
మును మీరు వరతపంబులు చేసి చేసి
ననుఁబోలు సుతువేడి నను మెచ్చియేను

బరుఁడెవ్వఁడును బరాత్పరుఁడనే నాకుఁ
బరుడువేఁ డనియేనుపాడమితి మీకుఁ

బదరకుఁడికఁదుది పదముగాఁ గీర్తి
పదమును వైకుంఠపదము మీకిత్తు
సంతతపాంశు నృశంసునాకంసు
నంతకుఁగూల్చెద ననుమానముడిగి

(భగవన్మాయావృత్తాంత)

నందుపాళెమునందు నామహామాయ
నందుదేవికిఁబుట్టి నన్నుమీరటకుఁ
గొని పోయియునిచి యాకొమరితనెత్తి
కొని వచ్చియిటనెలకొని యుండుఁడనుచు
నరబాలుఁడయ్యెనో నరపాలయంతఁ
గరములనాబాలుగై కొని శౌరి
తుష్టుఁడై నువస్తువుల వోకైక
దిష్టంబుగూర్చి యథేష్టంబుగాఁగ
విబుధులువొగడంగ విబుధులకిచ్చి
యబలనచ్చటనుంచి యటవోవఁదలఁచి
మురవైరిఁగని పాపములు వీడునట్లు
సరగునశృంఖలల్ సడలుచువ్రేలఁ
దలవరుల్సంసారతమములో మునిఁగి
తెలియని గతినిద్రఁ దెలియకయుండ
వాటంబులగుచు గవాటంబు వెల్లఁ
జోటిచ్చి తెరువులు చూపంగ వెడలి
హరియభ్రకరుల శంపాంకుశాహతుల
బెరయింప మొఱవిడుపేర్మినురుమగను
అసమమై కంసకృత్యముల భీభత్స
రసము లోకములసాంద్రతఁగప్పెననఁగఁ
గఱటిచేతల కంసు ఖలునకపకీర్తి
నెఱసెనోయననిరుల్ నెరసికారుక్రమ్మ

అనిమిషానందబాష్పంబు కణంబు
లనఁజిటి పొటిచిన్కులవనిపై రాల

(వసుదేవభయ నివారణ)

వసుదేవభయతమోవారణుఁడగుచు
పసురుమావులతేని పగిది శేషుండు
బెడిదంబులగు శౌరి బిరుదముల్ దాల్చు
పడగలగతిఁ బొల్కుపడగలఁబొదువ
బిసనికాయమున గంభీరతోయమున
నసమానమైన యాయమున మార్గంబు
విడిచినఁ గడతెంచి వేవేఁ గొల్ల
విడిపట్టునమునందు విచుపట్టుసొచ్చి
నిదిరించునందు మానిని సెజ్జఁబెట్టి
వదిలుఁడైనట్టి యాపఁడతు తుకపట్టిఁ

చేకొని హరిమాయజరసాలఁదిరుగఁ
చేకొని తొల్లింటి తెల్లింటిచెలువుననుండ
మాయపు బిడ్డ పల్మారువాపోవ
నాయెడదౌవారికావలిచేత

(కంసవిచార కథనాది)

నావార్తయెఱిఁగి భోజావనివిభుఁడు
పావకసఖుగూడుపాపకుఁ బోలెఁ
గనలుచు సూతికాగారంబు సొచ్చి
తనయను సంభూతతనయను బట్టి
భువివై వనదుమనే ఫుటముగానెగసి
దివిఁబాదుకొని నిల్చి దివిజులు మెచ్చ
గరవాలశూలముద్గర ముఖ్యరుచిర
కరసరోజాతాష్టకంబుతో మెఱసి

నీచేతనొత్తునే నీచాత్మ నేను
జేచీతలంపక చేసితి విట్లు
నినుజంపజనియించె నీరదవర్ణుఁ
డని చెప్పుచును మాయమైపోయె మాయ
ఆదటఁగంసుఁడత్యాదరంబొదువ
సోదరిప్రాణేశు సోదరిఁ జూచి
ననుఁజూచి మరువుండునా కల్లయెల్ల
అని పల్కి గళితబద్ధాంగులఁ జేసి
మంతుకెక్కిన బుద్ధిమంతుల బిల్చి
యంతరంగమున సొంపారి తనునింక
హారియింపనుదయించు హరి విచారించి
హరియింపుఁడేయుపాయంబుననైన
ననుచుఁగ్రక్కునఁ బంచెనట యశోదకును
దనయుఁడయ్యె నటంచుఁదనయుల్లమంతె
యానందమును బొంద నానందుఁడపుడు
ధేనుసహస్రముల్ ద్విజులకునిచ్చి
రమణీయ చీనాంబరముల చేవ్రజము
కమనీయముగనలంకరణమొనర్చెఁ
దమలోన గోపసంతమసవేణులును
గోమరుచెక్కిళ్లఁ గుంకుమము జల్లుచును
బాలునేతుచిరువాలు వెన్నలును
గాలువలై పారఁ గాఁజల్లులాడి
నీరాడి ముదుకవన్నియ మూరకుఱుచ
చీరలు వెడఁగు కుచ్చెలు వెట్టికట్టి
తోరంపుకొలుకులతో వింతవింత
పేరులుగలబొట్లు పేరులు వైచి
పలుచనై పసపుతోఁ బదనైన పిండి
తిలకముల్ గోపికాతిలకముల్ దీర్చి

పొంతలనీళ్లు పేర్పులదోడి పసపు
పొంతలనిడి శిరంబులనెత్తి కొనుచు
నరిగి యశోద నీరార్చినూరార్చి
రరవిరిబాగుల యతివయొకర్తు
కొలని చెంగటిపువ్వు గొమ్మచందమునఁ
గొలని చక్కటిఁ బాదుకొని గద్దెపీఁట
నాసీనయై చరణాబ్జముల్ సాఁచి
పోసరించిన కుచంబులుముదుగునియ
నరలూడ్చునసఁటి బోయనవొప్పునూరు
లరగానుపడఁ జేల యమరంగఁజెక్కి

కావు కావు మటంచుఖచరులువేఁడఁ
గావుకావనువానిఁ గరములఁ బూని
వారితోఁ బెరయ శైవాలాంకురముల
గారవంబుననలకలు నూనె నెరయ
నివురుఁబోలెడి కేలనెత్తినద్దొత్తి
నివురంగనంటిమై నింపుగానివిరి
పెసలుఁ గుంకుమ నల్లిబిల్లిగామెదిచి
పసిమిదేజాడు సూనపసనలంగిడుచుఁ
దేనె తమ్ములముంచితేఁటిమైఁ బోయ
పూనికవారిఁగరంబుల జలంబార్చి

తావి నేరెడుపండు తలిరులఁ బొదవు
కైవడిఁబయ్యెదకడలినీరొత్తి
కరమొప్ప మణిపేటిఁ గ్రపంబునించు
కరణినుంగాయను గదిసి యుగ్గిడుచు
దెలిదమ్మిలోపల తేఁటి చెన్నొదవ
వలిపె పొత్తులలోన వసియింపఁ జేసి
పురుడులేనట్టి యీ పురుషోత్తమునకుఁ

బరుదులేఁడనురీతిఁ బురుడెల్లఁగడపి
పరివేషమధ్య విభాషితుండైన
తరణియోయనఁ దొట్లఁదనరారనుపప

జీవరత్నము చలించిన మాడ్కిఁతుంటి
క్రేవలెత్తుచు నిరుగేల సామచును
నలయిలాభామకు నభిముఖుండైన
చెలువునఁ బొరలి గొజ్జగి బోరగిలుచు
జలజాలినడుకప్పు చాయఁగెంగేలఁ
బులుముకాటుక మొగంబునదిట్టవడగఁ
బంకజాకరములో పలియంచకొడము
క్రేంకారమొనరించు క్రియఁగేరి శౌరి
పెరుఁగ వ్రేపల్లె నభీష్టవస్తువులుఁ
బెరుఁగ శోభనములుఁ బెరుఁగనందుండు

పన్నగావలియేటి పన్నగావలి
మునుగానిడఁగోప ముఖ్యులతోడ
గమికూడి భోజేంద్రుకడకేగివంద
నములు సేయుచునప్పనములు చెల్లించి
కూటమి నొకజోడుకోడలై యున్న
నాఁటి సఖ్యము మదినాటిప్రేరేప
గడగడ వసుదేవుకడకేగెనతఁడు
కడపట నీ పుణ్యగరిమనొక్కరుని
గంటిగాయని మ్రొక్కి కౌఁగిటఁజేర్చి
చుల్లరవెట్టు కంసుఁడు కోపగాఁడు

పల్లెనేడొకటికిఁ బడుచులున్నారు
అని వీడు కొలిపిన నరుగుచోనట
జననాథ కంస దుర్జననాథుఁడనుప
శాతనఖాగ్రసంజాతనరీన

(పూతనావృత్తాంతప్రసంగ)

చేతనయగుచు హెచ్చిన పూతనాఖ్య
పలవలనగు నూనె పసపునిగ్గులును
దవలుకొత్తువలువనుందల కొంగుగట్టి
తలఁపుకల్మషత నేత్రములకు దొట్టి
చెలువున నిగుడదీర్చిన కాటుకమర
వలుదలై చనుకట్టు వదలఁబాలిండ్లు
తొలకెఁడుపాలతోఁ దుంపిళ్లుగురియ
మిసిమిమైతనగబ్బు మెఱయించుమసటు
వసతామెతులు సంధివలనొప్పఁగట్టి
పసిఁడిరేకుబ్బెత్తు పగిదివీడెమును
బొసఁగినిగ్గంలు దేరు పుక్కిటితోడ
నవిగాయవెడనుగాను గుగింజమోవి
నులిచిన పేరు చన్నులమీఁద బెళకఁ
గప్పు మీఱిన పులుకప్పుకెమ్మోవి
గప్పుచుండఁగ నూర్పుగములు నింపుచును
బొమలునిక్కఁగఁ గరమునఫాలరేఖ
జెమటయూర్చుటుఁగేలఁ జెదరఁ జిమ్ముచును
జడియుచును వచ్చెప జాలబాలెంత
వడువుననందుని వడువునీక్షించి
నివురుగప్పినయట్టి నిప్పుకపోల్కిఁ
బవడించియున్న యబ్బాలుఁ జేకొనుచుఁ
దొడలపై నిడుకొని తొడయంత చఱచి
బుడిబుడి జోలసొంపుగ బాడిపాడి
కొనవేళ్ల దాపలి కుచముగీలించి
ఘనమైన విషమొలుకఁగ వాతనిడిన
నమృతాంశుకులభవుండగు శౌరి రాత్రి

కమలాగ్రతలము భృంగంబునుబోలి
జెలఁగితీయనినోటఁ జేఁదుమేయంగఁ
బోలుచునేయని పాలబుగ్గలుబ్బించి
కలగితీపైన యక్కరటి ప్రాణములు
జలధిఁ గ్రోవెడుకలశజురీతిఁ గ్రోల
యాతనఁ బూతనయవని పై విగత
చేతనయైఁ రాక్షసీరూపఁ మడరఁ
గూవినదానిపై గుంజరిమధ్య
బాలసింహము మాడ్కి బాలుఁడాడఁగను
గనికనికరమంది గమలాక్షునెత్తి

కొని కొని వచ్చి మక్కువతోడఁదల్లి
గోపుచ్ఛ గోమూత్రఁ గోరోచనముల
తూపొడిచియుమిాఁ దఁదుడిచి బొట్టిడుచుఁ
గమలజహారముఖుల్ గరిమనీపాడ
కమలముఖ్యాంగముల్గాతురటంచు
రక్షగావింప గోరక్షకాధిపుఁడు
నాక్షణంబున వచ్చి యరుదందిదాని
యవిరళకాయంబు నస్త్రశస్త్రముల
లవములు చేసి పల్లవజనుల్ దాను
కడుదవ్వుగావైచికం పలుదుంప

లడరించియనలుని నడరింప దాని
పొగలెడుకారుక్రొంబొగలు చందమునఁ
బొగసె బూతనమోక్షమును బొందెనంత
ఇలదేవతల తలలెత్తింతుననెడు
చెలువున హరిచిన్ని శిరమెత్తియాడె
దనుజాళిసీతలా తలయొనరెంతు
ననుచందమున నీవలావలఁ బొరలి

యాడెడి చిన్నప్రాయమునందు నందు
ప్రోడయు సంభ్రమంబున జలజాక్షు
నవతారతారసీరాచ్చితొట్టిలను
బవళింపఁ జేసి రేపడబండిక్రింద
నొడికంబుగానీడను నిచియాచెంత
బడిబండి పనులవెంబడియుండునపుడు)

(శకటాసుర వృత్తాంతము)

సకలకంటకుఁడు కంసఖలాప్తవరుఁడు
శకటనామకుఁడు తచ్ఛకటఁబునందుఁ
గపటవర్తనమున్నఁ గపటబాలకుఁడు
కపటపుటాఁ కటంగావుకావునను
జయకాముఁడలుగులు జళిపించిచిమ్ము
క్రియఁగరచరణముల్ గింజి యాడుచును
లాలాసుధారసోల్లసితమై చంద్రు
పోలికముఖబింబమును దేజరిలఁగ
దొల్లి బండియు దైత్యును గ్రుక్కినేల
డొల్లంగఁదన్ని వేడుకఁ గేరుచుండి
ప్రియనాదవంచితపికలు గోపికలు
భయపడి బాలుపై బడియెత్తుకొనుచు
జననికిచ్చినలోకజననీసమేతు
మనమునదలపోసిమై కేల నిమిరి
వెండియునొకనాఁడు వేమాఱుమూరు
తండ్రిక్రిందొనరించుతనయు ముద్దాడి
తొడలపై నిడికొన్నఁ దుహినాద్రికన్నఁ
గడుబరువై యున్న కడనుంచియున్న

(తృణావర్త వృత్తాంతము)

యాసమయమునఁ దృణావర్తుఁడనెడి

యాసురసురగాలియై భోజుఁడనుపఁ
జనుదెంచెచనుఁ బ్రాలుచవిగ్రోలు బాలుఁ
గొనిపోవఁ గానకా కొమరునితల్లి
యడలనయ్యెడమింటనడరునచ్చెగుఁ
బుడమిపై గెడపియప్పుడు దేవసమితి
కొనియాడఁగుత్తు కగుడిచిప్రాణములు
గొనియాడఁశౌరిఁ జేకొనిచెలుల్ నందు
ప్రోయాలికొసఁగు సొంపునఁజునర్జన్మ
మయన్నశయ్యో నోమగువలారనుచు
నతిమోదముననున్నపుడు సన్మార్గ
హితుఁడు యాదవపురోహితుఁడు గర్గుండు
వసుదేవు పనుపున వచ్చిననెఱిఁగి
పసులకాపరిఱేఁడు భక్తి బూజించి
యతఁడు వచ్చినరాక నంతయుఁదెలిసి

(రామకృష్ణాఖ్యానామ కరణప్రస్తావము)

సుతులకు యోగిసంస్తుతులకిద్దరకు
గరిమఁజేయుఁడు నామకరణములనిన
గురుసమానీతమార్గుండు గర్గుండు
బలభేదిమారుత ప్రముఖసంత్యుత్య
పలుఁడై నకతమున బలుఁడనుపేర
గామ జయంతులకంటె లోకాభి
రాముఁడౌకతమున రామనామమున
రుచిరసుధాగాత్రు రోహిణీ పుత్రుఁ
బ్రచురతంబిల్వఁ డీపట్టునమీరు
హారిణపీతారుణాస్యాంగుండుగాక
హారినీలనిభమూర్తి యగుటఁ గృష్ణాఖ్య
యలవడు శౌరికి ననితెల్పియరిగె )

బలుఁడు మర్దితదైత్యబలుఁడును నంత
రవిబింబమధ్య నారాయణాకృతుల

కవకుందెనలనుండఁగా నేర్చిరంత
హీనుఁ గంసుని జంపియే వీలనుగ్ర
సేనునిల్పుదమన్న శిరులగూర్చుండె
నడుచుధర్మము భూమినాల్గు పాదముల
నడవింతమనుభావనలఁ దొంగెయాడె
మనుజేతరమార్గములు మామార్గముల్నడక
అనిజూపుగతిఁ దప్పటడుగులు వెట్టి
మఁదఁటఁగంసు దున్మెదరు వీరనఁగ
మీఁవిపండ్లు మిసమిసగానుపడఁగ
మనుయంత్రపద్మాది మండితాక్షరము

లనఁబాదముల గజ్జియలు పొందు పడఁగ
అందులమైవలయంబులోయనఁగ
నందియులందమైనను వొందియుండ
మెరుపులు చుట్టిన మేఘపోతముల
మురువునగటిసూత్రములు దేజరిలుచు
సురగిరివళిత భాసురతారకాళి
సరవిమైమొలలఁ బూసలపేరులమర
నాగబాలకులు చందనశాఖలందు
బాగొప్పుగతిఁ గీరఫణిభూషలమరఁ
దనయందు నుదయించుధవళాంశుతునుక

లనఁబులిగోరువింపారంగఁ దాల్చి
హరిదశ్వుఁడద్దంబులందు బింబించు
గరిమతోరావిరేకలు తేటపడఁగ
ఖరుఁగంసుఁ జంపనేక తమాడుశీత
కదభామలనమద్ది కాయలు చెలఁగ

మావులతేనెకుముసురుతుమ్మెదల
కై వడినలకలఁ గప్పుమోములు
పూరినానాటి కుబ్బినముద్దుముద్దు
గాఱెనోయనఁ జొల్లుగారనోరెత్తి
కీరపోతముగొణగిన రీతిసొంపు

దేరఁదేసియలూరఁదెగడి పల్కుచును)
(గనకాద్రివిహారణ కరిపోతయుగ్మ
మనఘాళియుతమూర్తులై పుణ్యములకు
నాలవాలములైన యాలవాలములు
కేలగీలించి జంకించితోలుచును
జోడింతవాయక జోడుకోడియల
జాడనిద్దఱునొక్క జాడనాడఁగను
అప్పలప్పలు రమ్మటన్న నాయప్ప
యప్పలుకుటలె సందాయెఁబొమ్మనుచు
గబ్బిగుబ్బెతలలోఁ గౌఁగిళ్ల కురికి

యుబ్బరంబోడుము లంటియునంటి
కంటెన్నరానియాగముల యోగములఁ
జెందనిసౌఖ్యంబుఁ జెందఁ జేయుచును
యిందుశేఖర రవియింద్రాదిసురలు
నొందనిసౌఖ్యంబుఁ నొందఁ జేయుచును)
గలుషవల్లులద్రెంచు ఘనల విత్రముల
యలపునఁ జింతకాయలు తూలియాడ
గుంపులై చీఁకటి గుమురుల మూల
దుంపలోయన జడల్ తుంపెసలాడఁ
గొనమ వెన్నలపులుగుల గూఁటనిడిన

చదురునఁగేల లోచనములుమూసె
యంబుజోదర కేసరాగ్రంబులనఁగ

నంబుజోదరుఁడు దంతాళిగాన్పించెఁ)
కిలకిలనగుచుఁ జక్కిలిగింతచెంత
చెలులొనర్చినగోర జీఱిట్టుచును
ఘనయోగిమతులఁ జిక్కనివాఁడుగోప
వనితలఁకౌగిల్ల వశమయ్యెనపుడు
పొగడొందుతమదురూపులను జూపులను
బొగడనివారును బొగడుచుండఁగను
దమవిలాసములకుఁ దమముద్దులకును
భ్రమయనివారును భ్రమసిచొక్కఁగను
అంతవై యింతవై యరిదికూఁకటులు
నింతవై ముడిగూడి వెలయు ప్రాయమున
తనకదిదంటలై తనరు బాలకులు ))

(నవనీతచౌర్యాదిలీలావర్ణన)

వెనువెంటఁ జనవీధి వీధులవెంట
దొంగనునాతోడి దొంగలు మీరు
దొంగిలుండని గడిదొంగయై శౌరి
సదనముల్ సొరఁ బారినవరేయి యాలఁ
బిదికి వెండియునదు బిదుకింత లేక
విటులుమీరైరెతిరి విటుఁడనే గోప
కుటిలకుంతలలార గూడరమ్మనుచు
వ్రేలువ్రేతలుఁ జూడ వెన్నలు నేయిఁ
బాలు గోపాలుర పాలుగావింపఁ
జిరుతతమ్మొనరించునేద యశోద
యెఱుఁగునో యెఱుఁగదో యెఱిఁగింతమనుచుఁ
జాలంగ విసిగివేసరి సరిగొల్ల
వాలుఁ గంటులునందు వామాక్షిఁ జేరి
తల్లిని బిడ్డని తల్లిని యిండ్ల

నెల్లి కాపురముమే మెట్లు చేసెదము
దుడిదుడిఁబఱతేఱిఁ దొలఁగుమటన్నఁ

గడవఁ బల్కుచుఁ జన్నకడవపాలెల్లఁ
ద్రావి యీకమ్మని తావియంతయును
భావింపుఁడనుచు మాపై లాచి వైచి
నాకూఁతువెంటనానాల్లాడఁబోయి
కాకు గావించి చీకాకు గావించి
యానల నమ్మించి యంతలోఁగల్ల
యానవాలటు చెప్పి యానవాలెల్ల
బాఱఁబోయుచు గొల్లపడుచులుఁ దానఁ
జేఱులజుట్టివాచేఱలఁ గ్రోలుఁ
గిలకిలనగుచుఁ జక్కిలములదొంతిఁ

గలవెల్లదిని వేడుకల బర్వువిడుచు
జివి పాలు వెన్న మృచ్చివితనబలిమి
కొలదియెన్నక పొట్ట కొలదిఁ జూరాడఁ
గంటిగంటినటన్నఁ గదిసియామచ్చు
కంటికెమ్మోవిపైఁ గంటుగావించె
వేవేగఁబఱతెంచి వెలగొమ్మునమ్మ
మా వెన్న మాకమ్మమనిన మాపడుచు
అమ్మరో దేవరకన్న యీ వెన్న
నమ్మరాదింక మాయమ్మతోడనఁగఁ
దొడికియేతులకు గోతులకిడినగుచు

వడిఁబోయి యెచ్చుకై వడినొక్కరింట
మునియేటనేపైఁడి ముడిచిన పడుచు
చనుగుబ్బగోరొత్తి చనుగబ్బివాఁడు
తూలుచునుల్లనే తులనట్లు జూచి
రోలుమీఁదఁట నెక్కిరోలుగోలలను

గుడుచుఁగూడెల్ల నాకుండలువోవ
నడుఁచుమాతో వాదులడుఁచుమాపడుచు
మునిమాఁపె పఱతెంచి ముంగిటుపలువ
పనులకు మమునోడఁ బఱచునీపడుచు
వేల్పులేమిటికి నావేల్పులవేడు

వేల్పునుననుమీరు వేడినమీకు
ధనధాన్యవస్తు వుల్దగనిత్తుననుచు
మునుకొనిమగపోడుములఁ జేయఁబూను
నెఱవైనపెద్దలు నేఱనియట్టి
కఱపులుకఱఁచె నీ కతకారి బిడ్డ
గోడలుదుమికి నాకోడలుఁ గొడుకుఁ
గూడియుండెడి వేళగోవననార్చి
పాముపైఁబడవైచిబాములుఁ బెట్టి
భామలందఱుఁ బఱువడిఁ జూడఁ జూడఁ
బిలిచియేకతము జెప్పెదనంచు నోటఁ

బలికిచూపగరాని పలుకువలుకుఁ
బులుగాకులేల పోపొమ్మనన్నమమ్ముఁ
బలుగాకులాడు నీపలుగాకు వాఁడు
పాలిండ్లుచోఱఁ జూపఁ బట్టినగరిత
పాలిండ్లుదోడికి చేఁబట్టునే తల్లి
ఒక్కప్రొద్దుల వారికునిచిన యట్టు
లొక్కప్రొద్దునవచ్చి యొక్కఁడే మెసఁగు
నీరీతిఁ ద్రావెడివెన్నపాలైన
భూతంబులున్నవో పొట్టలోపలను
గటకటచిన్న కూఁకటి పట్టి పట్టి
చిటులనిజడలేఁగ చిఱుడొంక తోఁచఁ
ముడిచియాపడుచుకొమ్మడిదాను విడచి

పెడబొబ్బవిడునీదు పెడవెట్టు బిడ్డ
కట్టిన గురికొండ్లు కట్టినట్లుండఁ
వెట్టిన బీగముల్పెట్టినట్లుండఁ
యచ్చావధానుల యక్కచ్చిలచ్చి
అచ్చిబూరెల బుచ్చి యందఱుమీరు

వచ్చెదరే మన వారందఱెప్పు
డాయెడ హరివివాహంబును గోరి
పోయిరే మనమును బోవలెన్నగును
పప్పునేఁతులు పెరుగు బంతులు బట్టి
గుప్పదు రట్టని కూర్కొని త్రావ
సారంపు వాసన సగుడమైనట్టి
వారినెవ్వారి నెవ్వారికోనైన

చాఁపట్టులును బాయసము సొజ్జి బూరె
లోఁపినవారల కోఁపంత కొలఁది
కలలోన గంజియే కాని మాయత్త

పిలిచి యొకింతైనఁ బెట్టదన్నంబు
పడివచ్చెననుచు వేసరియప్పి గాని
వడువునాహుఁడ యింత పంతంబు పెట్టె
తడిలేని క్రావుడు క్రావంగఁ జంటఁ
దడిలేదు పాపఁడు ధరియింప నీఁడు
తడవేల కుడువఁబోదమురారె యొడలు
కడిగికోఁగదరె యోకైకలారనుచుఁ
దాలికల్గట్టి చెంతలఁగొంత జాఱి
ఫాలముల్పచ్చగాఁ బసుపులు పూసి
దళముగా నవ తైలధారతో మెదిచి

వెలయఁ జెంద్రపు బొట్లు వింతగాఁ బెట్టి
పచ్చనక్షతములాపై నిడిగచ్చు
విచ్చుటాకులు వెడవెడఁ జుట్టి తాల్చి
కాటుక కన్నులఁ గలయంగ నలఁది

...................

బలువిడి సెఱకల బారగాఁ దివిచి
నులిచిన పెనుబొగ్గు నూళులువైచి
పాడువారెనయట్టి పల్లవెంట్రుకలు
కూడ దువ్వుచునులి కొప్పులు వెట్టి
కడుముదుకగు చాయగల చీరలెల్ల

ముడుకులనొరయంగ ముఱియుచుఁ గట్టి
చతురాస్యుఁడాస్య రసంబుల నిట్లు
లతివలఁ గావించె ననిజనుల్వొగడఁ
గన్నబిడ్డలను జంకలఁ బెట్టిమున్ను

మున్న చెంతలఁ బెను మూఁకగా నడువఁ
గుసిగుంపు నడకల కోడెబాపెతలు
అసమాన గతివచ్చి నావిప్రవరులు
సతులతో సుతులతో జాడ్యంబు దేఱు
గతులతో రుక్మిణీకాంతుని జేరి
కరములు చూఁచి యాగమములు చదివి

హరి నీకు వేదోక్తమాయుష్యమస్తు
కంటగించని నీదు కల్యాణ మహిమ
వింటిమి మునుపని వింటిమీ వేళ
కృష్ణయొద్దుననుండి కృష్ణమాయాత్మ
తృష్ణ దీర్చె దవని తివిరివచ్చితిమి
పూనిన కార్పణ్యముడుగు సువర్ణ
దానంబు పరమాన్న దానమిప్పింపు
వరదుఁడవీవయీ నలయును గాక
యరయనన్యుల కీయ నలవియే కృష్ణ
యన విని హరి నవ్వి యారీతి విప్ర

జనములకెల్ల భోజనము గావించి
భూరి రత్నాంబర భూషణావలులు
భూరిగా నొసఁగి యప్పుడు వీడ్కొలిపి
నీల నీలాంబుదనిభ దేహుఁ డపుడు
బాలేందుసమ ఫాలబాలలతోడ
సమరభూపాలంబు చయ్యన నెక్కి

.....................

ధరదివ్య భేరివాద్యములు వాద్యముల
యురుతర ఘోషంబు లుడువీధిఁ బొదువఁ
గమ్మవిల్కాని శృంగారంపు తరువు

కొమ్మలోయన నొప్పుకొమ్మలంతంత
నురుతరాయత నేత్రయుగళ భావంబు
అరవిందముల మూయ నారతులొసఁగఁ
బురవీధినేగ గోపురవరభ్రాజ
తరుణు లానతులం సౌందర్య మీక్షించి
ఘననీల ఘనమిరుఁ గడలఁ జూపట్టు
మినుకైన క్రొక్కాఱు మెఱుఁగులో కాక
లలితేంద్రనీల శైలముల పార్శ్వముల
దలుకొత్తు కనక లతాయుగ్మకంబో
గట్టిగా నడుమునఁ గాంచనాంబరుఁడు

చుట్టు బంగరుదట్టి చుంగులోయనఁగ
నలినాయతాక్షు చెంతలనున్నయట్టి
నలినాయతాక్షులనలు వెన్ని మఱియు
మృగనేత్రనాతోడు మెలఁతుకకొప్పు
గగన నీలిమకన్నఁ గప్పొనొకాదొ
యన మఱియును గొప్పులట నివ్విధమున
వెనుకకుమఱి విజ్జపీఁ గంగవలదె
చెలియ నీగురునాన చెలువ నేత్రములు
కలువల కన్నఁ జొక్కలానొ కావొ
అవునే మఱియు గన్నులట నివ్విధమునఁ

గవగూడి తళుకులఁ గనుపట్టవలదె
కుసుమాంగి నీయాన కొమ్మకెమ్మోవి
కిసలయంబున కన్నఁ గెంపౌనొ కాదొ
యధర మఱియు మోవులట నవ్విధమున
వడిఁదేనిఁ జాటజొట వడియంగవలదె
నీకన్నులాన యన్నెలఁత కర్ణములు

శ్రీకారములను మించినవో నా కావో
యతివ మఱియు వీనులట నివ్విధమున
జితనవసంజ్ఞలై చెలువందవలదె
అని పక్కగతుల నయ్యంబుజాననలు
కొని యాడ సౌందర్యగుణ హారి శౌరి
యలఘుశోభాకరంబగు పురంబెల్ల
వెలయంగ మెఱసి యవ్వేళఁ దులతోడ
సుముఖులై సుమనసుల్సుమవృష్టి గుఱియ
రమణీయ నిజమందిరముఁ బ్రవేశించి
యతుల యౌవనసీమయగు సత్యభామ
కతిమోదమునఁ బ్రసేనాగ్రజుఁ డపుడు
సామజ తతులతో సతులతోఁ గూడ
నామణినర్పించె నరణంబుగాఁగ
దేవతల్ధారుణీ దేవతల్వొగడ
దేవకీతనయుఁడెంతే వేడ్కనుండె
చటుల నిండా సర్వ సర్వారియగుచుఁ
గుటిల పాతక దైత్యకుల చక్రవర్తి
ధరమించునట్టి చిత్రపు చరిత్రంబు
వర చతురతర కావ్యము సేయువారి
కున్నతోన్నతమతి నొకమాఱు వేడ్క
కొన్నవారలనునూఁ కొన్నవారలను
తాపంబు లఖిలనిందలు చెందవమిత
పాపముల్పాయు సంపదలెల్ల డాయు
కమనీయ గుణహారి కమలావిహారి
యమరారికుల హారి యాశౌరియంతఁ
గెంపు మించిన తురఁగీలాగి వెట్టి
సొంపుగానందుపైఁ జొక్కంబుచుట్టి

మెఱుఁగుఁ జుక్కల మిసమిస తేటతెల్ల
మఱపించు నవకుందమాలిక వైచి
యకలంకమై కెంపుటంచులు గల్గి
శుకవర్ణమైన యంశుకము ధరించి
కిసలయవాదనా కృతులైన శ్రుతులు
మిసిమి యందంబుతో మించుకందంబు
కడు వెడఁదై చెన్ను గలిగిన వెన్ను
నుడురాజుపూర్ణ తనొందు పిఱుందు
నరుణాంశుధామంబులైన రోమములు
తరుణేందువై మించఁ దలపించుచుంచు
నలఘు తేజోజ్వాలమైన వాలమును
గలుగు నుత్తమ హయకంఠీరవమును
సంజోగ మొనరించి సాహిణియెదుట
రంజిలి నిలిపి పరాకంచుఁ బలుకఁ
దననిటు కేలిచిత్తర పల్లెవాటు
గనుఁ గొని జనులు చొక్కఁగఁ బదాగ్రమున
నీరతుఁడై యంక వన్నియమెట్టి సర్వ
హారతురంగుఁడు తురంగారూఢుఁ డగుచు
నిండిన నిజకీర్తి నికరంబులనఁగఁ
బుండరీక ద్వయంబునుఁ జెంతనలర
నెలమి భూనాధులు హేమకాండముల
విలసిల్లుచుండెడు వీఁచోపులిడఁగ
కుడినీరు బిందియు కుంచ కాళాంజి
యడపంబుగిండియు నందంపు సురటి
మొదలైన యూడిగములఁ దాల్చి కదిసీ
పదరక చెదరక పరిజనంబరుగ
నతిభయావహ మహాహావభూ ఖురాగ్ర

హాతి కంపితారి కరాళింగరాళి
నరిశంభ భీకరుఁడగు నరుండెక్కి
యురుతర గతుల రాహుతులతో నడువ
దేవ! హెచ్చరిక దైతేయారి! యనుచు
శ్రీవిమైమున్న కట్టికవారునడువ
నలరు శంఖ ధ్వనులడరంగ దైత్య
కులవధూ గర్భార్భకులు రెంజితుంజి
యఱి ముఱిమురువేపనా వాద్యగతులఁ
గుఱుచల నిడుదలఁ గూడి వాయింప
సన్నయొఱెంగి యాసన్న కాళియలు
సన్నలోనుగఁ గూడి జమళిఁ బూరింప
యరి భీషణాకారియగు భేరిరవము
ధరనభోంతరము పాతాళంబు బొదువ
ఢక్కాహూ ఢుక్కాది ఢమఢమ ధ్వనులు
దిక్కులు నిండి యెంతే భోరుకలఁగ
కడిఁది హెగ్గళ్లు హెగ్గడికత్తియలును
బడిబడివడి బరాబరి సేయుచుండ
వాలుఁ గన్నులు రాణి వాసముల్చాలు
కీలుచుమ్మల పల్లకీలెక్కియరుగఁ
గనకభూషల పటికలనంబువారి
ఘనతర వస్తుసంఘములచే మిగుల
నలరుచు పెక్కసం బగు బొక్కసంబుఁ
బలువేసడంబులు భరియించినడువ
నమృతాన్నవర కాంక్షితాధరబింబ
రమణులనగు వారరమణులే తేర
రాజులు భటవీరరాజులుఁ గొలువ
వాజిదాఁటించి భావజగురుండపుడు

కేలవాగియు చక్కఁ గీలించి కుదిచి
తాళముల్ద్రొక్కించి దాఁటి యాడుచును
జోడనఁ గొనిపించి సొగసుగాఁ జుట్టి
వేడెంబు వడినడ్డ వేడెంబు ద్రోలి
నిగుడంగఁ గుఱుచల నిడుదలనూకి
మగిచివై చుచుఁగేల మస్తరించుచును
పాడకట్టి జనపదంబులు నదంబులును
కడతెంచి పోయి పంకజలోచనుండు
వృషభజిద్వాది విస్ఫూర్తి గలిగి
విషధరోత్తంస నివేశంబు పోలె
వరుణ కౌశికముఖ్య వర్ణితంబగుచు
వరుసనెన్నఁగ దిశావలయంబు పోలె
ఘన పద్మపత్ర ప్రకాశత కలిగి
గనుపట్టు గగన మార్గంబునుం బోలె
నందమై నిరతిశయానందమొసఁగు
బృందావనము గల్గి పెంపొందువనము
కనుఁ గొని సొత్తెంచి కాంతలుఁ దాను
వనకేళిఁ దవిలి యవ్వాసుదేవు చూలి
కమ్మగా వాసనల్గ్రమ్మఁగా నొక్క
కొమ్మవూఁ గొమ్మగై కొమ్మనియొసఁగ
మంజీర కుచయోర్తు మంజుల కుంజ
మంజరులొసఁగ నమ్మాధవుండలరి
విరిమొల్లనొల్లను వెలఁది నీచన్ను
విరిగుత్తులే నాకు వేడుకయనినఁ
గడివాని తీఁపులు గలుగు నెమ్మోవి
పడఁతి యొక్కతెదొండ పండుచేనొసఁగ
బింబమే నొల్లనో పికవాణి యధర

బింబమిమ్మని చేరఁ బిలిచెఁ గృష్ణుండు
మఱికొన్ని యెడలనే మఱియున్న చిఱుత
యుఱుతలఁ దఱుముచు నువిదలొండొరులు
ఇత్తమా శౌరికి నిత్తమాలములు
వాత్తియా పికముల నందందబట్టి
నాగకేసరమేల నాగకేసరుగ

నీగు బాగులుమాని యీఁగదే యమ్మ
యతిసౌరభంబైన యతిసౌరభంబు
తతివూఁచెఁ గంటిరే తరళాయతాక్షి
నాగేంద్రగమన పున్నాగంబు సుమము
లాగడంబులు మాని యందికోఁ గదరె
దవనంబు ఘనశారద వనంబు చూడ
దవళాక్షిమైఁ జల్లఁ దావిచల్లెడిని
నని యిట్లు చతురవాక్య ప్రౌఢి నెఱయ
వనకేళి సల్పి జీవనకేళి సల్పఁ
దలపోయ శౌరి వైదర్భియాదిగను

గలకలకంఠులు కదిసి వేనడువ
నాకీర్ణ కోకిలకానీక వృండ
రీకవర్గముఁ జంచరీక వర్గమును
నమల కారండవ హంస గాంగేయ
కమల విస్ఫూర్తియంగముల విస్ఫూర్తి
తావిజొంపములతో దరులఁ జానొందు
మావుల వెడవిల్తు మావులు గలిగి
వర కేకి పిక మధువర నినాదములఁ
గరమొప్పుచున్నట్టి కమలాప్త తనయఁ
జేరి బిత్తరివగ జిలుగు పుట్టములు

సారసలోచనల్సవరింప హారియు
వాలారుచుంగు క్రేవలనాడ మడుపు
తాళిగోణంబు వింతలుమీఱఁ గట్టి
మంచు నీరును గుంకుమము మేళవించి
నించినయొక మంచి నేత్రంబు పూని
సుకుమారముగఁ గళ సోఁకంగనొక్క
సకియమెఱుంగారు చనుదోయిలై వ
నానలోనాన నానాగేంద్ర యాన
దానవారికిని హస్తము మాఁటుఁ జేసి
చొక్కపుతావులఁ జొక్కవేరొక్క
లక్కుసుప్రియుపై చి లాఁగించి మఱియు
ఘనసార మృగమద ఘనసారజలము
కనక శృంగముల వేడ్కలనించి సతులు
జలజాక్షుమైఁ జల్లి చల్లించికొనుచు
నలరుగుత్తులవేఁటు లాడుచు మఱియు
నలినాక్షుతోఁగూడ నళినలోచనలు
కలయ వసంతమీగలి నాడియాడి
కుంకుమపంక సంకుమద మృగాంగ
సంకులాంబువుల నచ్చటఁ దొప్పఁదోఁగి
యలపెల్లఁదీర నాయమున నాయమున
జలకేళి మనమింక సవరింతమనుచుఁ
గిసలయాధరలుకే కిసలనాదరులు
నసమానగతుల రాయంచలఁ బట్టి
సారసంబులఁ బట్టి సరసజానొందు
సారసంబులఁ బోఁపి నరసమాడఁగను
బహు కరేణులతోడ భద్రకుంజరము
విహరించుగతి శౌరి విహరింపఁ దొణఁగె

కమనీయగతిఁ దరంగంబులు సాఁచి
రమణీయ రమణుల రాసిపోనీక
యొఱపులఁ దిట్టుచు నోలఁ బెట్టుచును
దఱుమఁ బెట్టుచు వడిఁదరులు మెట్టుచును
సరలి నారాయణ శబ్దార్థమనిన
నరులకుఁ దెలుపు చందముగ శోభిలఁగ
నొకలేమఁ గని యొకానొక మోహనాంగి
చికిరి నవ్వులఁ జేరి చేయి బట్టినను
శేలఁ గట్టఁగ నన్ను సెలసి పట్టెదవు
మేలమో యిది మంద మేలమోయనుచు
మెండుతుమ్మెదలతో మేకులు జేయు
పుండరీకములన పూఁ బోణివై వఁ
దరుణులు మెచ్చ నాతరళాక్షి వెనుక
మరలఁ దామరలఁ దామరలవైచినను
వెండియు నీలాహి వేణులుద్దండ
నొండొరుల్దమలోన నుద్దించికొనుచు
జడియ కుంచలను గొంచలను గిట్టుచును
నడిచి మీనముల ఫేనములఁ బట్టుచును
దొడరి చెందొవల కందువుల వైచుచును
గడిఁగి చక్రముల చక్రములఁ బోఁపుచును
అలమోముదమ్ముల కచటితమ్ములకు
నెలకొన్న నగవు వెన్నెల వింతలనఁగ
నలకభృంగములకు నచటిభృంగమ్మ
లలవిమీరిన ప్రోఁత లవియెవింతనఁగఁ
జనుజక్కవలకు నచ్చటి జక్కవలకు
ననయంబుతాయని యదియెవింతనఁగ

నొప్పునంగములతో నొవ్వు లతాంగ
లప్పంకజాక్షులా యమునలో వెడలి
చుట్టు బవంతులఁ జూపట్టు పట్టు
పుట్టముల్గట్టి యొప్పుగనుఁగై సేయఁ
గనకాంబరుండు గనకాంబరాది
ఘనతర శృంగార కలితుఁడై యపుడు
కుంద లామంజక కుటజ పున్నాగ
నందదిందిందిర నలిన గుచ్ఛముల
ఆవేళకాలాంత రాంతరంబునకు
కుంతీతనూజు దోడ్కొని శౌరియరిగి

..................

పసిఁడి కుండలమాలు పఱచు పాలిండ్లు
కుసుమాంగి యోర్తు చెక్కులడాలు మెఱయ
సలలితరేఖఁ గంచము పట్టు చేసి
వలిపె దుప్పటి నిజావడమీఁదఁ బఱచి
యరవిందమిత్ర బింబాకృతి ద్యుతులఁ
బరఁగు పళ్లెరమందుపైఁ బొందు పఱచి
నిగనిగమనెడు వన్నియల గిన్నియలఁ
దగఁ గ్రమం బెలిఁగి చెంతలఁ బాదుపఱచి
యంబళి విరళంబులకు నూత్నరత్న
కంబళములఁ బొందుగానంద పఱచి
యూయెడ హరిఁ జేరి యారగింపంగ
నాయత్తమనుఁడుఁ గంజాయతాక్షుండు
ఉరుతరంబైన వేఱొక్క పాత్రమున
సరస మారుతజన్ము సహజన్మునునిచి
తన పట్టమహిషులుఁ దాను నచ్చోట
నొనర నాసీనుఁడై యుండె నుండుటయుఁ

దెలితెక్కఁపులుఁ గులఁ దెగడెడునడలు
గల సతుల్పాత్రముల్గరములఁ దాల్చి
కంకణ ఝణఝణత్కారముల్వివిధ
కింకిణీ కిణకిణత్కృతులతో బొఱయ
పొడవడిరాలుచుఁ బొదలిన రుచులు
గడుఁ బ్రకాశముగల కలవంటకములు
ముప్పిరి సంభారముల మించినేతఁ
జొప్పిల వగ్గళించిన తాళిదములు
పరిపక్వమై దోరబాటికన్నులకు
నురుదైన తురుఁగులు నప్పడంబులును

నటులైన బేడల పగిదినేయొప్పు
పటుతర మృదు సూపముల సూపములుఁ
గ్రమము తప్పక పచ్చగందక తెచ్చి
యమృతోపమానంబులైన శాకముల
రాజరాజర్ధాను రాజుల మించి
రాజమాన్యములైన రాజాన్నములను
నంబుజ మోదంబులై నవకుఁకు
మాంబుధారల రీతులైన నేతులును
మరిచ జీరక కొత్తుమరి మిరియముల
మెఱయుచు రుచులచేమించు చేరులును

దిరమైన యొప్పులఁ దేరుచు దేవ
పరమాన్నముల సజ్జ పరమాన్నములును
జలలగాబూపు వాసనగట్టి తెచ్చి
వల్లగట్టిన రసావళ్లు నంబళ్లు
నిరవైన చవినోట నిడినంతతోన
కరుఁగునో యననొప్పు కజ్జాయములును

గడలేని రుచుల మీఁగడ పెరుంగులను
. . . . . . . . . . . . . . . . . . .
రవరవ గాఁచు ప్పు రవగూడి సొంటి
లవయుక్తమైన చల్లని మజ్జిగయును

నెడనీరు నెడనెడ నింపుసొంపైన
కుడిచిరు వేరుసఁజేకొనుచు వడ్డింప
సరసిజాక్షులుఁ దాను సరసిజాక్షుండు
సరసభావముల నీసరణి భుజింప
నంబుజ శశివాసితాంబుల జీవ
నంబుచేఁజే మజ్జనంబు గావించి
గారవంబున సారకర్పూర పూర
చారు వీటికలెల్ల జనులకు నొసఁగి
యొకకొంత తడవందునురు సౌఖ్యకేళి
వికచాబ్జముఖులతో విహరించియంత

కమలారి బింబరాగంబుమై పసలు
తెమలించు నిండు చంద్రిక దట్టిగట్టి
శ్రీరామచంద్రుని చెలువు దీపింప
నారూఢ కోదండుఁడై ప్రకాశించి
సకలసైన్యంబు నచ్చటనుంచి పార్థుఁ
డొక్కఁడు దానొక్కఁడు వేఱొకచోటి కరిగి

( భ్రమకము )

వరకు తాల నవసవ నీలతాకురవ
కరక సారస కనక సరసాకరక
కలదర వీరక కరవీర దలక
కలకద వాసి కకసి వాసిదలక

తరుముఖ్య వివిధ లతా వితానములఁ
గరమొప్పు నొక మహాగహనంబు సొచ్చి

కరిణుల హరిణులఁ గరుల సూకరుల
శరభ శార్దూల పుంజములఁ జెందుచును
లీలమైఁ గన్నియలెల్లఁ బూరెల్లఁ
దోలిపోసికయేదులను గైదులను
వడిసూడి పట్టి యవ్వాలను గవ్వాలను
గడపుచు వేఁట నీ క్రియఁ జల్పు వేళఁ
దఱచైన పికిలి పూదండలనొప్పు
నొఱయు గుబ్బలలోడ నొఱయుచునుండ

నొఱపులు చిల్కు బిట్టులుక్కు కన్గొనలఁ
జిఱుత వెన్నల తేట చిందఁ గన్గొనుచు
పుప్పొడిపొడల యొపుల చన్నుఁగవలు
గప్పనేరక శౌరిఁ గన్గొను వేడ్క
సమరంద గణగణ సంశోభితాధ
రములపై దంతగౌరత తేజరిలఁగఁ
గోకిలములు కేరిగొణఁగు చందమునఁ
బీకము చందముమాట బిల్చుచెంచెతలు
కందర్పునకు నాది కందర్పుఁ డగుచు
ముందరనున్న యమ్మురవైరిఁ జూచి

మదకరి మద సంకుమద మృగమదము
లుదుటైన డేగలనోరణంబులును
గానుకలొసరింపఁ గైకొని వేడ్క
లానవేపిన్నపాయమున నాయమున
దరులనాపూరి నెత్తముల మొత్తముల
గరిమ గోగణములఁ గాచుచందములఁ
గ్రీడికిఁ దెల్పుడు గ్రీడింప శంప
జాడల నన్నదీ జలమధ్యమునను

శశికాంత శిలమీఁద శశికాంతమించి
శశిబింబ ముఖయోర్తు సరసభావముల

హరిమూల ములనవ్వునవి పంక్తి నెఱయు
నరిపదాధిక్యంబు నలరెడుతురుము
జలజంబు తెగబేడ సలబెళుకులును
గలువల సోఁగయుఁ గలకన్నుఁ దోయి
యమరెడువట్రువ యందంబు మెఱుఁగు
కమలంబు తావియుఁ గలుగకమ్మోము
తలిరుమై జిగికి పంచదారలో మేలు
కలిత బింబము కెంపుఁ గలిగినమోవి
పూఁ గొమ్మబిగి బిసముల జిగి తేఁత
తీగెల సొబగు వర్తిల్లు బాహులును

గొండల పొడవు పూగుత్తుల మురువు
మిండ జక్కవ నీటు మెఱయు పాలిండ్లు
సైకతముల నవ్వు చక్రంబు బటువు
నాకేభ మస్తకోన్నతిగల పిఱుఁదు
కరితుండముల తీరు కరభంబు బాగు
సరస రంభలనిగ్గు సవరించుతొడలు
కమలకోమలతాలాక్తారక్తిమంబు
విమల కూర్మాకృతివెలయు పాదములుఁ
గలిగి యాకలశాబ్ధికన్య చందమున
విలసిల్లుచుండునా వికసాబ్జనేత్రఁ

గని శౌరి గోరిచొక్కక్కఁగ భావభావ
మనుపొందఁ దెలిసి యయ్యమరేంద్ర సుతుఁడు
కమ్మవిల్తుని తల్లి గతినున్నకొమ్మ
యమ్మ నీ వెవ్వ తెవనిన నాచెలువ

# 4. చతుర్థ పట్టమహిషి

## శ్రీ కాళిందీదేవి వివాహ వర్ణన ప్రసంగము.

యేను గాళిందిని యను కన్యఁ గన్యఁ
గాను శ్రీపతి పతిగాఁ గోరి యిచట
నున్నతిఁ దపము సేయుచునుంటినన్న
మిన్నంది కృష్ణుండు మెలఁత నీక్షించి
యాతపంబునఁ జేయు నాతపంబెల్ల
నాతినికొనఁ గూడె ననుఁగూడుమిప్పు

డనిశంబు భర్తగానాత్మనీవెన్ను
వనమాలినేనయో వనజాప్తపుత్రి
యనుచు నూఁదార్చి యొయ్యననెదఁ జేర్చి
ఘనతర కుతుకాబ్ధిఁ గడునోల లార్చి
కమలాప్తుఁ డప్పుడు కమలాప్త కూర్మి
కొమరితఁ దోకొని కొమరు దీపింప
మును వసించిన వనమున కేఁగుదెంచి
యనుపమ సకలసైన్యంబులు గొలువఁ
బౌరులునల నాకపౌరులుఁ బొగడ
ద్వారకాపురికిఁ దీవ్రనేగుదెంచి

వరమణిమునులాది వస్తుసంతతులఁ
బురముకై సేయించి పురమెల్లఁ బొగడఁ
బాండవేయుల సర్వ బంధుజాలముల
వెండియుఁ బిలిపించి విభవంబుమెఱయ
వేదోక్త వేదవిధు లాచరించి
యాదేవదేవుఁడ డత్యాదరంబొదువఁ
జారు ప్రసూన కాంచనచేల గంధ

భూరి భూషణగణ భూషితుండగుచు
శ్రుతులు ఘోషింప సంస్తుతులతో నాక
పతులు గంధర్వదంపదులుఁ బాడంగ

హరిపిత దేవకి యాదవుల్దాము
హరిరాణిఁ గొనివచ్చి యర్థిఁ బూజింప
ఝల్లరీ కాహళీ శంఖ మృదంగ
వల్లకీధ్వనులు దిగ్వలయంబుఁ బొదువ
దేవకీతనయు డెంతయు వేడ్కతోడ
నై నాహి కోత్సవావని నొప్పుచుండె
నహిశాయి తనయల్లుఁడయ్యె నటంచు
మిహిరుఁ డప్పుడు కడుమిన్నంది పొంగి
గ్రహమండలముఁ దారకా మండలమును
బహు మానిపతులు సంభ్రమమునఁ గొలువ

ఛాయానువృత్తి నిచ్చలుఁ గూడియుండు
ఛాయతోఁ గూడ నచ్చటి కేగుదెంచి
తరుణిఁ బుల్కడిగిన దర్పకాస్త్రంబు
కరణిఁగై సేసి చెంగటనొప్ప కన్యఁ
గనకాంబరుని పాద కమలముల్గడిగి
కనకధారా పూర్వకంబుగానిచ్చె
జలజాతమిత్ర సంజాత నీక్షించి
పలికిరి :మునివరప్రముఖులు చెలఁగి
సతిబొమల్గన్ను లెంచఁగఁదగునిమ్మిన
పతులౌటనో గురు భావంబు దాల్చి

తలపోయ నిత్యమూర్తంబైనక తనఁ
దనకొను పరమాణు తనువెన్నఁదగును
నీలంబు విభువును నిత్యంబునగుట
బాలకీల్గొప్పు నభ్రంబనవచ్చు

నని వితర్కించుచు నన్యోన్యమిట్టు
లనుమానమునుజెంద నంబుజాక్షుండు
వనజాప్తపుత్రి నుద్వాహమై బంధు
జలములఁ గనకభూషణములం దేల్చి
గ్రహములతోఁ గూడి గ్రహరాజముఖుల
మహితానురక్తి సన్మానంబు సేసి 6440

గణుతింపరాని సౌఖ్యములతో నభ్ర
మణిపుత్రికా సతీమణితోడఁ గూడి
జగములు జయవెట్ట జగదేకనాథుఁ
డగణిత శ్రీయుక్తుఁడై యుండె నంత

# ౫. పంచమ పట్టమహిషి

## శ్రీ మిత్రవిందాదేవీ వివాహ వర్ణన ప్రసంగము.

రారాజుహితులతో రంపుసంపదల
రారాజఁ దెగడు ధరాధినాయకులు
విందానువిందులు వివరింపఁ గూర్మి
విందైనయట్టి గోవిందుఁడుండఁగను
గురునాయకుని కొఱకొఱ మాటలకును
హరిమీన భావనునాత్మఁ గైకొనక
కలకంఠి ముకురాస్య కంజాయతాక్షి
నలికులాలక బిసహస్త లతాంగి
హరిమధ్య గిరికుచ హరిచక్రజఘన
సరస రంభోరు కాంచనతూణ జంఘఁ
గిసలయపద వల్లకీవాణి దంత
హసితకోమలకుందయగు మిత్రవింద
యను పేర యనుజన్మ నాకామపాలు
ననుజన్మునకు నెంతయైన నీమనుచు
ధరమీఁదఁ గల్గునుదారభూనాధ
వరులు గూడఁగ స్వయంవరము చాటింప
నావార్త విని కృష్ణుఁడా మిత్రవింద
భావార్థమెంతయు భావించి తెలిసి
మీఁటలై సోఁగలై మించులై మిగుల
తేటగానొంటి ముత్తియములు దాల్చి
యేణాంకుమై చాయనెక సక్కెమాడు
నాణియంబగు ధౌత నాధారియించి

మృగమద కర్పూర మిళిత చందనము
నిగనిగపుటమైన నెఱిపూఁత పూసి
తరణి శీతాంశుల ధళధళల్గులుక్క-
ధరచక్రముల నొప్పు తాళిఁగీల్కొల్పి

బంగారు పూవులఁ బచరించునట్టి
చెంగావి దట్టిగా సించి వింతగను
సొలపు గోణముచుంగు సొంపు జూపట్ట
వలిపంపు దుప్పటి వలెవాటు వైచి
కళుకుల ముద్దుటుం గరము గీలించి
వలకేలముకులపై వంకిలొలిడించి
కనుపట్టునెఱకూడె కానితనంబు
తన సొమ్మొయనఁగ నెంతయు సొంపు మిగిలి
విహగేంద్రకేతన విలసితంబైన
మహనీయ నవరత్నమయ రథంబెక్కి-

యమితబాలాన్వితుండై భానుకోటి
రమణ నవంతిపురంబున కరిగి
బహురాజ కోటీరపటు రత్నకాంతి
వహియించునా స్వయంవర భూమినుండ
నురుణు రాకకుఁ బద్మములరు చందమున
హరిరాక విని పొంగి యామిత్రవింద
జలజంబుతల క్రింది సవరించినట్లు
జిలుగు దువ్వలువ పింజలు వాఱఁ గట్టి
నలువంద నెలవంక నామంబు దీర్చి
కొలఁదిగా నడువఁ గుంకుమ రేఖఁ దీర్చి

రవికాంతులొలుకు పురాణహారములు
బవి దీర్చిన కర్ణపత్రముల్దాల్చి

యరవిందదళరుచి మోహన పాశవితతి
సరవినొప్పెడు పంచసరములు పూని
సిరిమించు నెఱుల కుచ్చెలమీఁద జార
ముర్వైన మొఱపుల మొలనూలమర్చి
దివి శక్రధనువొప్పు తెఱఁగునఁ గొప్పఁ
దవిలి చిత్రంపు పూదండచెన్నొంద
లలితపుష్పిత కల్పలతిక చందమునఁ
గలితభూషణములఁ గడుసొంపు మిగిలి

వాసుదేవునిఁ గొలువరుఁ గూడుమనుచు
నేసకొప్పున సతులేసఁ బ్రాలిడఁగ
సతులింత నంత వెచ్చెరికలు వేయఁ
జతురంతయానంబు సరసమై నెక్కి
వాణి వాక్యప్రౌఢి వరియించు కీర
వాణులప్పుడు ధరావరులఁ జూపంగ
నరుదేర నరుదార నాయింతిఁ జూచి
ధరణీశులును జారతరళ లోచనలు
నలిపంక్తి రంగొత్తొయ్యాలి కప్పురంగో
నెలవంక మురువొయా నెన్నొసల్మురువో

కలువల మించొ యీ కనుల మించొ
జలజంబు బాగొ యీ సతిమోము బాగొ
శైలముల్దీరొ యీ చన్నులు తీరొ
నీలాహినలువొ కన్నియయారునలువొ
యనఁటులు మెఱుఁగొ యూరుయుగముల్మెఱుఁగొ
దొనలువట్రువలొ లేఁదొడలు వట్రువలొ
తలిరుల సొబఁగొ పాదంబుల సొబఁగొ
తెలియ రాదనుచు నెంతేఁ జోద్యమంది

తూణంబు నెడలిన తోవయంప కాని
బాణంబొ వాని కృపాణంబొయనఁగ

గరిసమూహము సొచ్చు కరివైరిపొల్కి
ధరణీశవరుల బృందంబు సొత్తెంచి
విందానువిందులు వెఱఁ గంద మిత్ర
విందకెంగే లరవింద లోచనుఁడు
పట్టి శతాంగంబు పైఁ బెట్టికొనుచుఁ
జుట్టి యున్నట్టి రాజులఁ బాఱఁబట్టి
పరమకీర్తి ప్రతాప ములతో నమర
వరులు మెచ్చఁగ ద్వారవతికే గుదెంచి
వేదవేత్తలు చతుర్వేదముల్జదువ
వాదిత్రములు పెక్కువ గలఘూర్ణిలఁగ

నాగకామినులుఁ బున్నాగకామినులు
బాగుమీఱఁగను శోభనమువాడంగఁ
బటుతరాలంకార భరితుఁడై రత్న
పటల మండిత మంటపంబులోఁ జెలఁగి
సకల బంధువులు నిర్జరులుఁ గీర్తింప
నకలంక గుణబృందయగు మిత్రవింద
నిగమోక్త విధినిఁ బాణిగ్రహంబు
ఖగరాజవాహుండు గావించియంత
నాలేమతోఁగూడ యంగజకేళి
దేలిమెంతయుఁ బ్రమోదింపుచునుండె

అవనీశ నగ్నజిత్తను పేరఁ బరఁగు
నవనీధవుఁడు కోసలాధినాయకుఁడు
సురుచిరాకార సంస్తుత గుణోద్ధార
నిరుపమాలంకార నిర్మలాచార

# 6. షష్ఠ పట్టమహిషీ

## శ్రీ సత్యకీర్తీదేవీ వివాహవర్ణన ప్రసంగము.

నిత్యకల్యాణి వర్ణితసత్యకీర్తి
సత్యనావిలసిల్లు చంద్రబింబాస్యఁ
దన తనూభవ వసుంధరఁగల్గి నట్టి
జననాథులడుగ నచ్చటి కేదుదేరఁ
గిలికిలాహా హాకృతుంగ్రాలు
వాలుఁబోలెడునిడు వాలుఁగొమ్ములును

నంబుధితుంగ భంగాలోలకాల
కంబళాయతగళ కంబళంబులును
బంధుర విద్యుత్ప్రభా భాసితోరు
కంధరంబుల బోలు కంధరంబులును
సమధిక శైలాగ్ర చటులశృంగముల
రమణఁ జూప్పడు మూపురములునుం గలిగి
బలిమి శంకరుగిబ్బఁ బడగిబ్బఁ జాలు
లలిమీఱునేడు మల్లరపుఁ గోడియల
నాజవరులకు నారాజు చూపి
యేరాజవరుడైన నీ వృషంబులను

బట్టి యొక్కటికినిఁ బైదామకమునఁ
గట్టి యెంతయు భుజాగర్వంబు నెఱుపు
నట్టి విభుండు వోసరయనాకూర్మి
పట్టి విభుండని పల్కఁగ భూవరులు
నామెడ వానితో నరిమురిఁ బోరి
పోయిరి కొందఱప్పుడు జముపురికి

వేయైన నిదికాదు విడువఁడంచుఁ జడిసి
పోయిరి కొందఱప్పుడు పురములకు
వారి శౌర్యములకై వడి విని దాన
వారి యాపనియెంత యని నవ్వు కొనుచు

వాలారుచంద్రిక వన్నియచుంగు
డాలువాటిల్ల మూడాసంబుఁ జుట్టి
తరుణారుణోద్దామ ధామసంతతులఁ
బురణింపఁ గెంపుల పోఁగులు వెట్టి
యసమసాయకుని మోహన తురంగముల
పసమించు పచ్చకబ్బాయి ధరించి
చుట్టు వజ్రంబుల సొబగు దీపింప
గట్టాణి ముత్తెంపు కడియముల్దాల్చి
తెలిమించు క్రొత్తముత్తెముల గెంటెములు
పొలుచునాణెపు పట్టు పుట్టంబు గట్టి

యచలాగ్రమున నొప్పు హారి కిశోరంబు
రచనబొప్పడ హేమరథవర్తియగుచు
బలములునరుఁడు సంభ్రమలీలఁ గొలువ
బలమును జలమును నేర్పడ శత్రుసమితి
భయమంద కోసలపట్టణంబునకు
రయమునఁ జనుదెంచి రాక్షసాంతకుఁడు
ఎదురేగి యావిభుఁ డిందిరావిభుని
బదివేల తెఱఁగులఁ బ్రణుతించి మ్రొక్కి
సకలోపచారముల్సవరించి భక్తి
నకలంక సింహాసనాసీనుఁ జేయ

నలఘు సౌధాగ్రంబునందు శోభిల్లు
జలజాతనేత్రి కోసలరాజపుత్రి
మరకతశ్యామ కోమలకల్పధామ

నరవిందదలనేత్రు హాటకనేత్రుఁ
గురువిందరదను నక్రూరాంశురదను
సరసమంజులహాసు చంపకనాసు
ఘనకిరీటోద్దారుఁ గౌస్తుభహారు
ననుపమాయతదేహు నాజానుబాహుఁ
జెలువొందఁ జూచియా శృంగారరసము
పొలుపారవాలుఁ జూపులనే క్రోలుచును

నీ రమేశ్వరుఁడు ప్రాణేశ్వరుండైన
ధారణి నేఁ జేయు తపమే తపంబు
భావింపనేవేల్పు భక్తమందార
మావేల్పు నాభర్తయైయుండుఁ గాక
యరయంగఁ దొలుత భావమున సత్యముగ
సిరివరునేఁ బూజ నేసితినేని
నీ మోహనాకారుఁడెన్ని బాగులను
గామించినను బత్నిఁగా నేలుఁగాక
యనుచు డెందంబున నానవాలమున
ననురాగవల్లిక నలరింపుచుండె

నంతఁ గృష్ణుండుఁ గోసలాధీశుఁ జూచి
సంతసంబునఁ బలుచని నవ్వుమోవిఁ
బెనఁ గొన జలద గంభీర వాక్యమున
ననియె భూనాయకులన్యులు వేఁడఁ
దగవైన నవరతము మీకు మాకుఁ
దగువైన పూర్వబాంధవము చింతించి
యడిగెద నీ కూఁతుననియె మోదించి
పుడమిఱేడనియె నప్పుడు కృష్ణుతోడ
శ్రీవర భాగ్యంబు నేసితి నాకు
నీవంటి బంధులెన్నిన భూమిఁ గలరె

ఐనమున్నొకటి మర్యాద నేసితిని
నీ నగంబులఁ బోలు నేడుకోడియల
నుర్విపై నొక్కనాఁడొక త్రాటఁ బెనుచు
నుర్వీశునకుఁగాని నొసఁగఁ గన్నియను
ననియుంటి నీచిత్త మనిన దైత్యారి
విని నవ్వి యట్లకావింతునే ననుచుఁ
దనరూపు పౌరకాంతలు తెప్పలిడఁగ
కనుఁ గొన నగరోపకంఠంబునందు
గర్జించి లయకాల కాలమేఘములఁ
దర్జించుఱంకెల దశదిశల్వడఁకఁ

బొదరి చింద కొట్టి భువితల్లడిల్లఁ
గదిసికయ్యమునకు గాలుదువ్వుచును
గొమ్ములు పాతాళ కుహర మేర్పడఁగఁ
జిమ్ముచు నేత్రముల్జేవురింపఁగను
గాలకూటార్చుల కరణిరోషాల
వాలంబులగు ఘనవాలముల్మెఱయ
భాసురోన్నత దిగిభములచందమున
భాసిలు మదవృషభముల నీక్షించి
గట్టిగాఁ దళుకు బంగారుకానె బిగ్గఁ
గట్టిచొల్పడు బాగుగాఁ జుట్టి యపుడు

దానవారాతి నందఱునాలకింప
భూనాథుఁ బచరించి భుజమప్పళించి
యిలబెల్ల గిలగిరులెల్లఁ బెల్లగిలఁ
జలమున నార్చి మచ్చరమునఁ బేర్చి
చటుల మృగాళిపై శార్దూలములకు
ఘననాదబోతులఁ గడిమి వేఁడించి
మల్లడిగొననొక్క మఱిమల్లరముల

వల్లవల్గొమ్మలుద్ధతి నొల్లగిల్లఁ
దల్లడిల్లఁగఁ బట్టి దట్టించి జగతి
ద్రెళ్లంగవైవ సందిచూచు జనులు
ఝల్లున నివిగ నిర్జరులెల్లఁ జెల్లు
జెల్లునీకనియుల్ల సిల్లంగ శౌరి
యుదుటునఁదన బాహాయుగముచేవాని
మెదిచి చాగతఁగొని మెడవల్లె వైచి
పెడవెట్టు కొండలు పెంపెల్లఁ బొలిసి
యడవెట్టుకొనఁచు నోండ్రనుచు స్రుక్కఁగను
వడిఁగట్టివైవఁ గవ్వడిమనబావఁ
గడఁక నీక్షించి డిగ్గన నగ్న జిత్తు
ఇచ్చునెంతయు మెచ్చి యిందిరానాథుఁ
గ్రుచ్చి కౌగిటఁ జేర్చికొని సంతసించి
వర తూర్యజాల నిస్వనములుఁ జెలఁగ
నరులు గిన్నరులు నెంతయు సంతసింప
లోకేశ భవుఁడు పులోమజా విభుఁడు
నాకమానులు దిశానాయకోత్తములుఁ
బరిణయాలోకన పరతఁజెన్నొంద
హరురాణి యజురాణి హరిరాణి దేవ
నలినలోచనలుతోయంబుగాముద్దు
గిలుకొట్టు శోభన గీతంబువాడ
రమణీయతర నవరత్న వేదకను
గమలాక్షు మహిత శృంగారుఁ గావించి
శృంగార మొకకుప్ప సేసినట్లున్న
శృంగారవతి నాగ్నజితి యను కన్య
సంకల్పమన్న కోసలరాజు సత్య

ద్విప. 33.

సంకల్పునకు నిచ్చె సంకల్పమలర
మురవైరివర వజ్రములు దోయిలించి
తరలాయతాక్షిపైఁ దలఁబ్రాలునించి
తమములో ఖద్యోతతతి ప్రకాశించు
రమణఁ గొప్పన సేసఁబ్రాలు శోభిలఁగ
ముకురాస్య నవరత్నములు దోయిలించి
మకరకుండల ధారి మైసేసనించె

నురువైభవమున వేదోక్తమార్గమున
హరి నాగ్నజితిఁ బెండ్లియాడె నవ్వేళ
రాజకాంతలు రతిరాజుఁ గన్నట్టి
రాజీవనేత్రు విరాజి విగ్రహముఁ
గని సంతసిలి యాత్మఁ గన్యకామణికి
ననుకూల వరుఁ డయ్యెనని పొంగిరంత
నందనందను మామ నవ్యవైఖరుల
విందులకెలమిమై విందుగావించి
యంబరాదులనోలలాడించి సమ్మ

దాంబురాశుల నోలలాడించి మెఱసె
హేమాంబరుండు నయ్యెడ బాంధవులకు
హేమాంబరాదుల నేకంబులొసఁగె
తనుజాత వనజాత దళనేత్రుతోడ
ననుప నుద్యోగించి యయుత ధేనువులు
నగణితాలంకృతులగు రెండు వేలు
మృగలోచనులును దొమ్మిది వేలు కరులు
నన్ని లక్షల తేరు లశ్వరత్నములు
నన్ని కోటులు శూరులై నట్టిభటులు
పరమసాహసులు తొంబది నూఱు కోట్లు
నరణంబుగానిచ్చి నవ్వధూ వరుల

నారూఢిఁ బూజించి యరథంబు వీఁద
నారూఢులుగఁ జేసి నారాజు కొలువ
మెఱుపుతో మొగులద్రి మెఱయుచందమున
దెరవలో శౌరి యాతేరుపై జెలఁగి
నరునితో ద్వారకానగర మార్గమున
నరుగుచో నావార్తనరసి కోపించి
వెనుకొనిమున్ను దద్వృషభ నిర్భిన్న
తనులైన రాజనందనులెల్లఁ గూడి
పరమ లజ్జా రోష భరితులై వచ్చి
హరిఁ దాకి యిభములు హరిఁ జుట్టు పగిది

నపుడు కృష్ణుఁడు శార్ఙ్గమంది యారిపుల
కపుర మాపెదనని గమకించు విధము
భావించి యాయల బలములకెల్ల
నీవేళ నీవేల నేన చాలుదును
దేవ నన్నొక యింత దృష్టింప మనుచును
వేవేగ గాండీవి విల్లెక్కు వెట్టి
గుణ నినాదమున దిక్కులు పిక్కటిల్ల
గణుతింపరాని మార్గణ పరంపరల
భూ నభోంతరము లప్పుడు నిండనంప
వానలు గురియించి వానల మెఱసి

రథములఁ దునిమి సారథులఁ గాఱించి
రథికులఁ దెగటార్చి రథ్యముల్గూల్చి
కేతువుల్నరికి పక్కెరలెల్ల వాల్చి
హేతులు సమయించి యేఁపు తూలించి
హరులఁ దుండించి భటాళి ఖండించి
కరుల నిర్జించి భీకరములైనట్టి
కాండముల్బఱపి నల్గడవచ్చు శత్రు

కాండముల్ధరవ్రాలఁ గామోది మోది
శరనిధి మంధరశైలంబు గలఁచు
కరణిఁ బిండిలి వండుగా సేనఁ గలఁపఁ

ప్రళయ ప్రభంజన పారవేగమున
శరదాళి పీఁగిన సరవిఁ దద్బలము
బలభేదిసుత వజ్రబాణ ఘాతముల
కలికినల్గడలకే పఱివీఁగి పఱవ
దేవేంద్రసుతుఁడు నంతే వేడ్కనగ్ని
దేవదత్తంబైన దేవదత్తంబు
పూరించె దెనలు నంబుధులు ఘూర్ణిలఁగ
శౌరి యప్పుడు ధనంజయు జయమ్మునకు
మెచ్చి వివ్వచ్చు నర్మిలిఁ బెచ్చుపెరుఁగ
గ్రుచ్చి కౌగిటఁ జేర్చికొని యాదరించి

కన్యతో జయరమా కన్యతో నబ్ధి
కన్యకాపతి ద్వారకాపురంబునకు
నరిగి యాపురవీధినరుఁదేరఁ బౌర
తరుణులు కోసలతనయ నీక్షించి
ముకురమో శశిబింబమో కాదు మోము
మెకరిమా గురుకందు మెలయదుగాన
కలువలో మగమీలో కావు నేత్రంబు
లలవాడు వేడగంబులు లేవు గాన
సరసపూరమొ జలజమొ శ్యామగళము
హరికథావేద్యంబు లవిలేవు గాన

వలుకొండలో జక్కవలో కావు గుబ్బ
లలదంతురత జెక్కలవిలేవు గానఁ
బులినమో కరిశిరంబొలుకాదు జఘన
లలజారులును నేఱులవిలేవుగానఁ

గాళెలో శరధుమో కావులేఁదొడలు
కామక కఠినతల్గలు గవ్వుగానఁ
రవికాబ్జములో లత్తుకలో కావో పాద
ములు కంఠనకలత్వములు లేవుగాన
నని సన్నుతింప నందందని లింప
జనమవలోకింపఁ జలజలోచనుఁడు

చెలఁగి భూమీసురాశీర్వాదతతుల
విలసిల్లు సదన ప్రవేశంబు సేసి
ప్రణుతింప వసుదేవ బలదేవులకును
బ్రణమిల్లి కలిసి సౌభాగ్యంబు మెఱసి
సౌవర్ణగాత్రి కోసలరాజపుత్రి
భావజకేలి శంబరరాశిఁ దేల్చి
యతుల శోభనవతి యమితసౌభాగ్య
వతియునునగు ద్వారవతియేలుచుండె
అదట మఱియును నయ్యంబుజోదరుఁడు

# 7. సప్తమ పట్టమహిషి

## శ్రీ భద్రాదేవీ వివాహ వర్ణన ప్రసంగము.

---

మేదినీశ్వర తమ మేనత్తయైన
శ్రుతకీర్తి తనయ విశ్రుతకీర్తి వినయ
సతిదివ్యరూప మోహనభద్రభద్రఁ
తను గేకయ మహీధవుఁడు కల్యాణ
మొనరింపఁ గోరి కెయ్యనను బుత్తెర
నానసవిల్కాని యయ్యె సొంపంది
యానన చంద్ర సేవాసక్తి వచ్చు
నక్షత్రమాలిక నటనమైఁ దాల్చి
యిక్షు చాపుని తండ్రి యింపు సొంపలర
చటుల నిజాపాంగ చంద్రికా సార
ఘుటికలోయన ముద్దుగులుకు చౌకట్టు
ధరియించి జాతిప్రదళుకు వజ్రములఁ
గరమొప్ప రవిపదకంబు గీలించి
యరవిందమూల మత్తాళి చక్రముల
కరణిఁ జేతుల నీలకటకంబు లలరఁ
ధవళాంశు రుచి ధాళధళ్యమైనట్టి
నవదుకూలంబు వింతలుమీఱఁ గట్టి
పసనిడుపాగంబు పట్టుకుళ్లాయి
మొనపరిచందంబు లొలుకంగఁ దాల్చి
దేవకీ వసుదేవ దేవకుల్వలుఁడు
దేవేంద్రసుతుఁడునే తేరనల్గడల
నరి వీరప్రదరంబున రథంబునెక్కి
పరివారమును సర్వబంధువుల్గొలువ

ఘనతర పటహ ఢక్కాహుళు డుక్కాది
నినదముల్దిక్కుల నిండ ఘూర్ణిలఁగ
గరిమమైఁ గదలి కేకయపురంబునకు
నరుగనప్పుడు కేకయాధీశ్వరుండు
తత శుభద్రవ్య సంతతులతో భూమి
పతులతో విప్రదంపతులతోఁ గూడఁ
గొమరు మీఱఁగ నెదుర్కొని వసుదేవు
కొమరు నవ్వేళఁ దోఁకొని యేగుదెంచి

యనుపమ హేమగేహమునందు నునిచె
జననాథ కేకయ జననాథ వరుఁడు
అప్పుడు శుభలగ్నమాసన్న మగుటఁ
జెప్పి పుత్తేర రాజీవలోచనుఁడు
రత్నకంబళ దివ్య రత్న పల్యాణ
నూత్న చామరజాలనుత పుష్పధామ
కాంచన ఘంట నానాశుంభ పట్ట
చంచదలంకార సహితమై మించి
హసిత దిశాదంతియగు దంతి నెక్క
వసుమతీసురలు దీవనలు గావింప

బ్రచుర మార్తాండబింబ ప్రభల్దెగడు
రుచులఁ జూపట్టు కర్పూర దీపికలు
పుష్పబాణుని బాణముల రీతిఁ బొల్చు
పుష్పబాణంబు లద్భుతములై తనర
సురలకు నీవార్త సూచింపనరుగు
కరణి శోభిల్లె నాకాశబాణములు
భ్రమదంశు విజిత చంద్రజ్యోతులైన
రమణీయముగను సాంద్రజ్యోతలెసఁగ

నిక్షు కోదండుఁ డనేక రూపములఁ
బక్షివాహానుగెల్వఁ బఱతెంచెననఁగ
దండిమై రాజనందనులోలి యిక్షు
కాండముల్గొని పెక్కుగతునే తేర
వడిమీట ఖణిఖణి వాగుచు గిరుల
బొడఁగుఁ గై కొను జిగిబిగిచన్నుఁ గవల
మెఱుఁగు దీవల నవ్వ్యమేనుల నొప్పు
మెఱుఁగుబోణులు సంభ్రమించి యంతంత
పరమ సంతోషాబ్ధిఁ బ్రబలించుమించు
నురువులోయన మించు నురువులగములు
తళుకు గుబ్బలతోడఁ దడబడి సిరులు
గలిగి ప్రకాశించు గజ నిమ్మపండ్లు
పాలుపైన పలుకునొప్పుల కుప్పలనఁగ
లలితంబులైన బెల్లంపుటచ్చులును
వరకపోలముల భావంబులఁ దెలుపు
వరుస నొప్పెడు నాగవల్లీ దళములుఁ
గరమొప్పుచును భాతికలయురోజముల
కరణిఁ జూపట్టు పూగముల జాలముల
జిగిమించుతమ నవ్వు చిఱుతవెన్నెలలు
నిగిడిన రీతి మానికములౌవిరులు
కమ్మవిల్కాని చక్రములననొప్పు
కమ్మదోవులుఁ బెక్కుగతుల వస్తువులు
కనక పాత్రములందు ఘటియించిచెంతఁ
గనుపట్టుఁగా వింతగాఁగ్రంత నడువఁ
దఱుచుగా వాద్యనాదంబులు చెలఁగ
మెఱసి గోవిందుఁ డమ్మేదినీవిభుని
నగరువాకిటను మాతంగంబు డిగ్గి

నగరకామినులు క్రన్నన సేసలిడఁగ
వరుసనేతెంచి వివాహమంటపము
సరసఁ జెన్నొందనా సమయంబునందుఁ
జికిలి చేసినమారు చేవాలుబోలె
నకలంక శృంగార హారిణియైన

కేకయాధిపపుత్రి కిసలయగాత్రి
రాకేందువదనలు రమణఁదో తేర
నారాజువిమలతో యములనింపొదవ
మారాజ పాదపద్మంబులఁ గడిగి
యర్చించి మధుపర్కమర్పించి యాత్మఁ
జర్చించి హరిమానసంబున నిలిపి
తనుజన్మ వసుదేవతనుజన్మునకును
ఘనత ధారాపూర్వకంబుగా నొసఁగఁ
గందువాయుచుఁ బూర్ణకలలతోఁ బొదలి
యిందుండు నిందుండు నెదురించెననఁగ

నపుడు వధూవరు లాననాబ్జముల
నిపుణతతో నిక్కి నిక్కికన్గొనిరి
ఆగమవేద్యుఁ డిట్లాగమోక్తముగ
బాగుమీఱఁగ భద్రఁ బరిణయంబయ్యె
హరియు నాజనపాలుఁ డన్యోన్యమిట్లు
సరవిమై నుచితముర్సలిపి రంతటను
భద్రతో నాబలభద్రసోదరుఁడు
భద్ర శతాంగంబుపై నెక్కి మెఱసి
సురలు నప్సరలు భూసురులు గీర్తింప
వరభాగ్యవతి ద్వారవతి బ్రవేశించి

రాజమార్గమున దీరతనేగఁ బౌర
రాజపద్మాక్షులా రాజాస్యఁ జూచి

అష్ట. 34.

పలుమఱూరకమిట్టి పడుటింతె కాని
కలికి కన్నులసరిరావు బేడిసలుఁ
తమఁ జూడగాఁ గొంత తటతిపకాని
బొమయియాడగునెకం పొలయించు విండ్లు
కలఁగక యెంతమూఁకలు సేసెనేని
నలకంబులకు సాటియగునె యీయలులు
వెక్కసంబుగనెంత విదిరించికొన్న
జక్కవల్దామేలననుఁ దోయిఁ బోలుఁ

మునుకొనిలోలోన మొఱసిననేమి
యెన రావు గళమున కీయంబుజములు
వెలిమీఱెక్రంతులు వేయుటేకాక
పలుకుల సొగసేల పట్టుచిల్కలకు
నెలమిఁ గూర్చినవారి నెంతల్లుకొన్న
నల బాహులకుఁ బురుఁడగునె యీలతలు
మానుగా నెన్నిసూక్ష్మములు బోయినను
కౌనుఁ దీగకుసాటిగా నేరవణులు
సుడిగొని తామెంత సొబగైననేమి
తొడలకు సరిరావు తుదఁ గదళికలు

తమవారిగూడి యెంతయునుబ్బెనేని
సమమౌనె తత్పదాబ్జముల కబ్జములు
అని కొని యాడంగ ననిమిషోత్తములు
వినుతింప సదనప్రవేశంబుఁ జేసి
యల రోహిణీయుక్తుఁడగు రోహిణీశు
చెలువున భద్రతోఁ జెలఁగి నిచ్చలును
నించువిల్తుని తండ్రి యెనలేక యాత్మ
నించు రాగమున నభీష్టభోగమున
ద్వారకాంచన ప్రవర్తితమైన
ద్వారకానగరి నెంతయు వేడ్కనుండె

# 8. అష్టమ పట్టమహిషి

## శ్రీ లక్షణాదేవీ వివాహవర్ణన ప్రసంగము.

---

ధరణీశయట మద్రధరణీశ పుత్రి
మరుని సామ్రాజ్యపద్మ పద్మనేత్రి
ధరణి సంచారి నూతన చంద్రరేఖ
నిరుపమ భూషణాన్విత కల్పలతిక
తరళితాదూర సౌదామనీలతిక
గరమొప్ప సప్రాణ కాంచనప్రతిమ
యక్షీణ శుభమూర్తి యవిరళ భవ్య
లక్షణయగునట్టి లక్షణాకన్య
నారద మహతీ నినాద సంభూత
శౌరి కథామృతసారంబు గ్రోలి

యితరంబు మఱచి యా యిందిరాపతినిఁ
బతిగాఁగఁ గోరి తత్పరబుద్ధితోడ
సారసమ్ములకుఁ గన్నియచాలనులికి
ముడివడు విరులు క్రొమ్ముడి సఖిజనము
తడవదురారాము తమ్మునినోట
నుడువదు చింతతో నూల్కొన్న చింత
విడువదు............
అల మద్ర భూవరుం డంతనానాఁటఁ
జెలులచేఁ దనుజాత చెలువంబుఁ దెలిసి
తనయకు ననుకూల ధవుఁడెందుఁ గల్గు

నని తానె యొక యుపాయంబు చింతించి
పుష్కరంబునఁ జూడఁ బొడగానరాక

పుష్కరాంతరమునఁ బొడకట్టుచుండ
మీనయంత్రంబు నిర్మించి యాదేవ
మానవులకు భరియింప రానట్టి
బాణాసనంబును బటువజ్ర నిసిత
బాణంబుఁ జూపించి ప్రార్థించి యునిచి
యీ విల్లుమోపెట్టి యీమార్గణంబు
తీవ్రమైఁ దొడివి దృష్టించి యిమ్మీను
ధరఁగూలవైచు నాధారుణీనాధ

వరుఁడునాపట్టికి వరుఁడంచుఁ బలికి
పాటించి యఖిల భూపతులెల్ల వినఁగఁ
జాటించి యంతనా జననాధవరులు
పటుతర సైంధవ భద్రేభ వీర
భటపటలంబు లుద్భటవృత్తిఁ గొలువ
రయమున వచ్చి మద్రపురంబు సొచ్చి
భయద భుజాగర్వ భరితులై యుండ
నది విని దనుజారి యారాకుమారి
నిదే పోయి వేవేగ నేఁ దెత్తుననుచు
గురుకాంతిజిత రవికోటి కోటీర

మకరతమకుటంబు మస్తమందుంచి
ముకురకపోలాగ్ర ములుడాలు గులుక
మకరకుండలములు మహిమమైఁ దాల్చి
ఘనచంచలోదీర్ణ ఘనవైభవంబు
గనుపట్ట వనమాలి కాయుతుండగుచు
నాతతాంచలచంచ దంశుసందోహ
పీతాంబరంబైన పీతాంబరంబు
ధరియించి మెఱుఁగు గాఁదావి కస్తూరి

తిరునామమొకకొంత తీరుగా దీర్చి
రటదంఘ్రి కటక సారససుమాణిక్య

కటకాంగుళీయక గ్రైవేయ హార
సురుచిరుండై శైబ్య సుగ్రీవముఖ్య
హారిణవర్ణ సమిద్ధ హారి బద్ధవిష్ణు
రథకేతనోదీర్ణ రథమెక్కి మేటి
రథికులు భటులు వారణతురంగములు
చనుదేర మురజ జర్ఝరశంఖ ముఖ్య
ఘనవాద్యఘోషము ల్గగనంబు బొదువ
రాజసందోహ సంరాజిత మద్ర
రాజధానికిని దీవ్రత నేగుఁదేర
మద్రేశుఁడపుడు సంభ్రముతో వచ్చి

భద్రేశు గనుఁగొని ప్రణుతిగావించి
తోకొని పోయి సంతుష్టుఁడై భక్తిఁ
జేకొని శౌరిఁ బూజించె నవ్వేళ
గురుతర మాణిక్య కోటీరకోటి
నిరత ఘర్షణజాత నిబిడగాంగేయ
ఘనధూళి శబలిత గగనాంతరాళ
కనకమంచాంతర కలితులై నట్టి
భూనాథులా రమా భూనాథుఁ జూచి
భానుబింబ ప్రభాపటలంబు నెదుట
ఖద్యోతకాంతులు గనరానియట్లు

ఖద్యోతులయ్యు ముఖద్యోతమాన
కాంతులు దక్కి భూకాంతులారజని
కాంతునిఁ గనుఁగొని కైవాలుచున్న
తమ్ములుభాతి మోదమ్ములు సడలి
బిమ్మరిఁ గొనిలోన భీతిల్లిరంత
అంతరంగంబున నారాజకన్య

సంతసం బొదువఁ గజనకు సమ్మతిని
బరిమళమిళిత శుంభత్కమలముల
సరఁగున మంగళస్నానంబుఁ జేసి
నెఱియు గోధమగింజ నెఱివట్టినట్టి

మెఱయు చెంగావొప్పు మీఱంగఁ గట్టి
నెలవంకతూఁపు పూనిన కంతుశార్ఙ్గ
మలరికఁ బొమదోయి నలరు నామంబు
నడుమను మృగమద నవచిత్రకంబు
కడుఁ జిత్రరీతులఁ గనుపట్టఁ దీర్చి
కొఱనెల నఱ్రమింగు కుముదాప్తవైరి
నెఱఁ గేతకీ దళాన్వితవేణి యులర
రవిచక్కఁ దనమ సారసమిత్రతేవ
శవణించు రత్నతాటంకముల్దాల్చి
హరికథామృతము కర్ణాంతరాళములఁ

బరిపూర్ణమగుచుఁ బైపైనుబ్బెననఁగఁ
బ్రవిమలచ్ఛాయల పండుముత్యముల
బవరులఁ గనుపట్టు బవెరలు వెట్టి
నిగిడి శైలములపై నిర్ఝరుల్వ్రాలుచు
పగిఁది హారములు గుబ్బలమీఁదఁ గసర
మలయు వెన్నెల సోఁగమైతొలుగులుకు
మలుకు సొమ్ములను దీమంబుగాఁ బూని
మరకత వైడూర్య మణులు సొంపొందు
సరిలేని దొకబన్ననరము గీలించి
జిగిమించు కెంపులు జేర్చి సోయగపు

మొగపు తీవ బిటారముగ సవరించి
రమణీయ దూర్వాంకురములమై చాయఁ
గనిపించు పచ్చల కడియముల్దాల్చి

కొండలవలెనున్న కుచములనాను
చుండులేఁ గానునకురు సత్త్వమొదవ
నలువమై చినకట్టు నానొప్పు మీఱి
తలుకొత్తు నుదరబంధంబు చొప్పడఁగ
నాహరి కనుఁ దోయి యక్కఱ దీర్పు
మోహానంబగు నొక్కముక్కర వెట్టి
తళుకు గుబ్బలమీఁది ధగధగల్మించు

జిలుఁగు దువ్వలువ కుచ్చెలమీఁది కురుక
బహువిధ శృంగార భాసితయగుచు
గురుతరంబుగ వాద్యఘోషంబు లడర
నరుదేరఁ జూచి పౌరాంగనామణులు
చేరుకొలంది నూర్చిన నెడలేక
నూరకుండినమేలె యువిదకెమ్మోవి
యురిదిచేకొలఁ దినినూదినఁ బెచ్చు
పెఱుఁగుచుండెను లేమ బిగిచన్నుఁ దోయి
యొఱపులై యొక్కటికొకటి మిన్నేల
మెఱవ కుండినఁ జూడ మెలఁత నేత్రములు

అండఁ జొప్పడ నిల్పి యలమనందిటను
నిండ కుండినఁ గాంత నెఱేఁ గప్పుకొప్పు
అని యిట్లుకొని యాడి యలరి వెండియును
గనుఁగొని పల్కు రుత్కంఠ దీపింపఁ
గనక కూటములనుఁ గావిందు మఱియు
వనజాక్షి పాలిండ్ల వలనుండఁ బోలు
గరివైరి నడుమనఁ గావిందు మదియుఁ
దరుణిమధ్యంబు చందంబుగానోపు
కంతువిల్లదియనఁ గావిందు మదియుఁ
గాంతనూగారు సంగతినుండఁ బోలుఁ

గలహంస గతియనఁ గావిందుమదియు
వలనొప్పు గతినడవడ్డంబు బోలు
నని మెచ్చి పొగడ స్వయంవరాయాత
జననాథులెల్లను జలజాక్షిఁ జూచి
నగుమొగంబమరెఁబో నగుమొగంబునకుఁ
దగిన యీ విపులనేత్రములెట్లు గల్గెఁ
గనుదోయిఁ గలిగెఁబో కన్నులందములకుఁ
నొనరిన యాకర్ణయుగమెట్ల కల్గె
వీనులుగల్గెఁబో వీనులచెంత
నానీల ధమ్మిల్ల మదియెట్లుకల్గెఁ

దురుముచెన్నొందెఁబో తురుముమై గౌను
మెఱుఁగు సంకునదల్చు మెడయెట్లు గల్గె
గళము శోభిల్లెఁబో గళము చెంగటను
దళుకొత్తు కుచపర్వతము లెట్లుగల్గె
పాలిండ్లు గల్గెఁబో పాలిండ్ల బరువు
దాళులేఁ గాఁదీవతానెట్లు కల్గె
నడుము శోభిల్లెఁబో నడుమునకొక్క
బెడఁగు సంపాదించు పిఱుఁదెట్లుగల్గె
ఘన కటికలిగెఁబో కటిచక్రమునకు
సొనసిననును దోపలే రీతిఁ గల్గె

నల యూరులమరెఁబో యాయూరువులకు
నెలమిఁ జూపెడి జంఘలేరీతిఁ గల్గెఁ
జిగితొడల్మించెఁబో జిగిఁజిఱు దొడలు
కొలుపుఁ గొప్పదు పాదయుగ మెట్లుగల్గె
ననుచు శ్రీదేవి రెండవ మూర్తియనుచుఁ
గనుఁ గొన రాజమార్గమున కేతెంచె

తలకొన్నకడిమి నత్తఱివచ్చి కొంద
ఱలఘుబలోద్ధతులైన పార్థివులు
హరువిల్లనఁగఁ జెల్లు నావిలుఁ జేరి
ధరయంటువాయ యనెత్తఁగ లేకచనిరి

లయ కాలదండంబులాగు దీపించి
భయదమైఁ యెదుట జూపట్టు నమ్మేటి
విలువంచలేక భూవిభులలో నెల్లఁ
దలవంపులైనఁ గొందఱు పిన్ననైరి
చేనంటి యెక్కు ద్రోచియు ద్రోవలేక
హీనతనొంది రయ్యెడఁ గొందఱంత
భీమ విక్రములైన భీమ రాధేయు
లామహాధనువు సజ్యంబుఁ గావించి
శరము సంధించి ఖేచర సీమమీన
చరముపైఁ బూని తజ్జలముల దాని

తిరుగుడువడిఁ గాంచి తెలియఁగ లేక
తిరుగుఁడు వడిరంత దేవేంద్రతనయుఁ
డేయుబాగెఱిఁగి తానేయఁగాఁ బోవ
నేయునుపాయముఁ గన కేటిది తొలఁగ
కని దానవారి యక్కడనున్న వారిఁ
గనుఁగొని చెలఁగి క్రేఁగంట నవ్వుచును
నలవోకడాకేల నలధనువంటి
వలకేల మౌర్వి చువ్వన నెక్కువెట్టి
యంబకంబరి వోసి యంబరమధ్య
శంబరచర వరచ్ఛాయభూ భాగ

శంబరంబునఁ గాంచి సరఁగున మీను
శంబరాంతకు తండ్రి చక్కఁగా నిగిడి

అష్ట. 35.

ధరఁగూలనే సెన త్తతిఁ బుష్పవృష్టి
గురిసె దుందుభులు గ్రక్కునమింట మొఱసె
నా రాజనందన యానందమంది
యారూఢ మణి కంకణారవంబెసఁగ
నడుము జవ్వాడ నాననమింత యెత్తి
బెడఁగు గుబ్బలు జిగిబిగి రాయుచుండఁ
గేలి సారభారసాకీర్ణ గాంగేయ
మాలిక నవ్వన మాలికంఠమున

వైచవైచుటయు శ్రీవరుఁడు నమ్మోటి
రాచకూతును దన రథమువై వేగ
మెక్కించుకొని చలంచేచనంతంత
కెక్కించికొని సైన్యమిరుమేలఁ గొలువఁ
దేరు దారకుఁ డతి తీవ్రతఁ బఱప
ద్వారకాపురము త్రోవన యేగుచుండె
దుర్వార గర్వ బంధురులైన యట్టి
యుర్వీశులప్పుడు చూపోపకేతెంచి
భటులతో నిరుపమార్భటులతో నాగ
ఘటలతో సకలదిక్తటముల శార్ఙ్గ

రాము తమ్ముని జుట్టి రాక్షసులోలె
శరవృష్టి గురిసి మార్జనములు సేయ
నాదట గోపించి హసితామరేంద్ర
కోదండమగు శార్ఙ్గకోదండమంది
బలునారి మ్రోయించి బలునారి మఱఁది
బలునారసములఁ దద్బాణముల్దునిమి
ప్రలయ ధారాధర పటలంబు కెరలి
కలిశ బృందంబులు గురియుచందమున

దారుణ బాణసంతతుల భూపతుల
ఘోర సైన్యములపైఁ గురిసి వెండియును

బగరకు నుత్పాతభావంబు దోపఁ
బగలు చుక్కలు గనుపట్టెనోయనఁగ
శరజాల దారుణ చటుల ఘట్టనలఁ......
నగలనందలి ముత్తియంబులుమింటి
కెగసి చూపట్ట నిమ్మెడ శార్ఙ్గపాణి
తఱచుగా రిపులనుద్ధతి పింజ పింజ
గఱవనేయుచుఁ బూరిఁ గఱవఁ జేయుచును
నందంద శరముల నలిగి కొందఱును
జిందర వందరల్ సేసి నల్గడలఁ
బాఱఁజేయుచు విజృంభణ వృత్తి మెఱసి......

బాణముల్దునిమి కృపాణముల్వ్రేచి
ప్రాణముల్గొనుచు శౌర్యంబు చూపుచును
రథుల ఖండించి సారథులఁ దుండించి
పృథుల రథ్యంబుల పిండి సేయుచును
రదనముల్వదనముల్రాలఁ గొట్టుచును
బదములు మదములు వాయమోదుచును
గాత్రముల్నేత్రముల్గత్తిరింపుచును
ఛత్రముల్పత్రముల్తుక్కు సేయుచును
దొడవిన తూఁపునుఁ దొడ్తొడ వింట
వెడలిన తూపును వివరింపకుండ

శరజాలముల రిపుసైన్యంబుఁ బొదివి
పరివేష యుక్త ప్రభాకరుండనఁగఁ
గుడివడువిలుతోడఁ గూడి శాత్రవులు
సుడివడ వడినంప సోననింపుచును

పోలి లోకములొక్క జూఱగాఁ గొనెడి
కాల సంకర్షణుగతి నుగ్రుఁ డగుచు
నఱిముఱి సమయింప నలవేఁదివెఱచి
పఱచిరి హతశేష పార్థివులంత
భాగ్నారి జన్యంబు పాంచజన్యంబు
నాగ్నజితీసుఁ దున్నతగతి నొత్తి

సంగతి నాగరాజ స్ఫూర్తి గలిగి
నింగియు భువిబలి నిలయంబు పోలెఁ
ఘన కబంధావాస కలితమై ఘోర
వనమును నగరంబు వనధియుఁ బోలె
నారూఢ వర్ధిత హరిమహాస్ఫురణ
నారయ హరి నిలయంబులు వోలె
గణుతికి నెక్క భీకరమైనయట్టి
రణముఁ గన్గొనుచు వారణముఖ్య తురఁగ
యదు వృష్ణి భోజాంధకాదులు గొలువఁ
గదియుచు వంది మాగధులు గీర్తింప

నక్షీణబలుఁడు పద్మాక్షుండు భవ్య
లక్షణయగునట్టి లక్షణతోడ
సురలు సన్నుతి సేయ సురుచిర గతుల
వరకీర్తి ద్వారకావతిఁ బ్రవేశించి
యారాజమార్గంబు నందేగుదేర
నారాజవదనఁ బౌరాంగనల్జూచి
పోలఁతి కన్నులుదాఁకఁ బోలునే దీని
చలితకాంతియుఁ జాలు సంపంగిఁ గెలువ
భ్రూలతికలదాఁకఁ బోలునే దీని
వాలుఁ జేతులు చాలు వల్లికల్గెలువఁ

బొదలు చేతులుదాఁకఁ బోలునే దీని
పదములె చాలు నజ్జంబులుగెలువ
నని కొని యాడ మహావైభవమునఁ
దన రాజనగరమత్తఱిఁ బ్రవేశించె
నల శౌరితనయల్లుఁ డగుటకు వేడ్కఁ
దొలుక మద్రుఁడు సముద్రుఁడు వోలెఁ బొంగి
వాహినీయుక్తుఁడై వరమణి వస్తు
వాహనాదులతోడ వచ్చినవ్వేళ
మామఁ బూజించి యమ్మామనో హరుఁడు
హైమ విశాల గేహమునందు నునిచి
చేలమ్ములు నమువ చిత్రిత కేతు
జాలమ్ములును ఘనచామర పుష్ప
వారమ్ములును జంద్రవాసిత గంధ
సారమ్ములును భవ్యసౌరభ మిళిత
ధూపంబులును భానుతోరాయు రత్న
దీపంబులును సర్వదివ్యవస్తువుల
బాగుగా నిర్జరపతి రాజధాని
లాగుగా నగరు నలంకరింపించి
నందాదులును శతానందాది భూమి
బృందారకులు బంధుబృందంబునపుడు
రావించి తత్కాల రమ్యకృత్యములఁ
గావించి యంతరంగమున భావించి
పసిఁడి తెక్కలడాలు భానుభానువుల
పసలకు మించనొప్పము వెట్టుచుండ
మండిత ముఖచంద్ర మండలద్యుతులు
నిండుచెందురులోని నెఱకందు దీర్ప
మానిత ఘనదేవమణి రోచమాన

మాన పక్షీంద్రవాహన మేగుదేర
నానందనందనుఁడా వైనతేయు
నానందమును గంధమప్పళించుచును

నారాధ్యుఁడై యనంతాది నిత్యులను
నారద సనక సనందనాదులను
భవుఁ డబ్జభవుఁడగి భవుఁడును నదితి
భవుఁ డబ్ధిభవుఁడు దిక్పతులును గొలువ
నాపూర్ణ కలలతో నఖిలతారకలు
దీపిత మూర్తులై తేజరిల్లఁ గను
నతను శోభనురేఖ యాచిత్రరేఖ
యతుల మంజుల భాషయగు చిత్రఘోష
చారూరు విజిత కాంచన రంభ రంభ
తారుణ్యయుత వధూత్తమ తిలోత్తమయు

మొదలైన యప్సరో ముకురాస్య వెదుట
ముదమంది నర్తనములు సేయుచుండ
తీవిమై మద్దు డిండిమ ఝర్ఝరాది
రావములుభ్రమి నభమున ఘూర్ణిలఁగ
నురగులు సిద్ధసాధ్యులును యక్షులును
సురలు గంధర్వులు సొరిది సేవింప
చందంబులా శౌరిచందంబులెన్ని
వంది మాగధులు భావంబులు దాల్చి
మంగళం బరవింద మందిరాపతికి
మంగళం బహివైరి మహిత కేతునకు

మంగళం బమృతాబ్ధి మధ్యగేహునకు
మంగళం బనువరు మధుసూదనునకు
నని సన్నుతింప గానామహోత్సవముఁ

గని వసుదేవుండు కామపాలుండు
దెక్కిన యాదవోత్తములు వాహనము
లెక్కి సంభ్రమమునఁ దేరఁ బురము
నేగి మద్రేశ్వరు నింటి వాఁకిటికి
నేగి తార్క్ష్యునిడిగ్గి యేణలోచనలు
భద్ర నీరాజనల్పలుమాఱు నొసఁగ
భద్రావిభుండు సుభద్రావిభుండు

కై దండ గావింపఁగా మద్రసుతులు
పాదసజ్జనమొ నర్పఁగ నేగుదెంచి
కాంత రత్నోజ్జ్వల కల్యాణమంట
పాంతరంబుననిల్చెనంత నారాజు
హరిని గాంచనపీఠి నాసీనుఁ జేసి
చరణపంకజములు జలజంబులార్చి
మధుర మంత్ర స్వర మంత్రస్వరముగ
మధుపర్క మొసఁగి ప్రేమంబుతో మున్ను
కై సేసియున్న లక్షణను లక్షణను
భాసుర సంఫుల్ల పంకజేక్షణను

జెలువలుదోతేరఁ జెలువమేపారఁ
గలహంసగతుల నక్కన్యయేతేర
నా సమయంబున యజుఁడుఁ గాయజుఁడు
భాసిల్లఁగాఁ దెర వట్టిరవ్విభుఁడు
వొనరంగ నాగమప్రోక్త మార్గమునఁ
దనయను వసుదేవతనయున కొసఁగె
దేవకామినులు భూదేవకామినులు
భావజగురుపెండ్లి పాట పాడఁగను
వనజలోచనలు సౌవర్ణపాత్రికలఁ
గనుపట్టునెడకుడు కలుసేసఁబ్రాలు

సవరింప మంగళాష్టకములు చదివి
రవళిమీఱఁగ ముహూర్తంబని చెంత
గురుఁడు వచింపనిక్కుచుఁ బంచబాణ
గురుఁడు లక్షణయును గుడజీరకముల
నొండొరు శిరముల నునిచి నెమ్మోము
లొండొరు వీక్షించి యున్నతరప్రేమఁ
దనదు కటాక్ష సుధాబిందుజాల
మననొప్పు తెలిముత్తియముల దోయిటను
బలసోదరుఁడు ముంచి పట్టిచేముంచి
తలఁబ్రాలునింప దాత్పర్యంబు మెఱసి
కంకణంబులదండ గలియనొండురులు
కంకణంబులు పొందుగాఁ గట్టిరంతఁ
కల్యాణ చేలుండు కల్యాణిఁ గూడి
కల్యాణ వేదిపై ఘనరత్నపీఠి
నాసీనుఁ డగుచు హోమాది కృత్యములు
నేసి యాశీర్వాద శ్రీలఁ బెంపొందఁ
దళుకుఁ జూపులు బేడసలు జాడసలుపు
తళుకుఁగన్ను విరిదమ్మిమోములును
వీగిననెఱికప్పు వేనలురెదురు
గాఁ గీలుకొనినకర్కశపు పాలిండ్లు
గలకలకంఠులు కలధౌతపాత్ర
ములను నీరాజనమును సమర్పింప
హరి యిట్లు లక్షణ నతివైభవమునఁ
బరిణయంబై యాత్మఁ బరిణామమొదవఁ
దదనంతరమున శాస్త్రప్రకారమునఁ
దుదలేని యర్థి చతుర్థికావించి
వీడునఁగల బంధువితతి సంతసము

వీడుఁజోడారంగ వీడులు వెట్టి
మఱినుబ్బియల పితామహ మహాదేవ
దివిజారి నాధారి దేవతావరుల
సురుచిరాంశుక ఘనాంశుకములతోడఁ
గరమర్థివేర్వేఱ కట్నముల్జదువ
హరియుదానందఱ కన్నిలాగులను
వర భూషణాదుల వరుసతోనొసఁగి
భూసురాశీర్వాదములఁ జెందివారి
భాసుర కాంచనప్రతతులఁ దనిపి
వందిత జనులకు వంది మాగధుల
కందంద వేడ్కఁ నిష్టార్థంబు లొసఁగి
యలరుచువీరు వారనక సంపదలు
వలసినవారికి వలసినట్లిచ్చి
లక్షణతో భవ్యలక్షణ వేళ
లక్షణానాథుఁ డుల్లమున సొంపొదవ
విబుధులతో ధరావిబుధులతోడ
సబలులైనట్టి రాజన్యులతోడ
నగధరుండర్ధేశుఁ డనుపంగ నాత్మ
నగరప్రవేశమున్నతిఁ జేసియపుడు
దేవకీవిభునకు దేవకీసతికి
దేవతీసవతి కెంతే వేడ్కఁ మ్రొక్కి
రేవతీవిభునకు రేవతీదేవి
నావలవరుసతో నభినుతుండయ్యె
నామద్రసుతయుఁ దానత్తమామలకు
రామునకా బలరాము దేవికిని
సవతులైనట్టి యాసవతుల కెలమి

అష్ట. 36.

నవిరళభక్తిమై నభినుతుల్సేసె
నప్పుడు పద్మ పద్మాయతనేత్రుఁ
డప్పద్మభవు శివు నమరేంద్రముఖుల
గారవంబున శుభాగతులైన యట్టి
వారిఁ గృపామృతా వారినోలార్చి
మదవతీకుల శిరోమణి రుక్మిణికిని
వదనేందు సౌభాగ్యవతి జాంబవతిని

నమిత గుణస్థేమయగు సత్యభామఁ
గమల శోభనగాత్రి కమలాప్తపుత్రి
నమితశోభనవిందయగు మిత్రవింద
నమరజాలస్తుత్యయైనట్టి సత్యఁ
బ్రకట లావణ్యసంపద్భద్ర భద్ర
సకలకల్యాణ లక్షణను లక్షణను
గనుఁ గొని యంతరంగమునఁ బ్రేమంబు
ననలొత్తఁ దన్మోహనతఁ జూచి పలికె
నిప్పడంతులకొప్పు లింద్రనీలముల
కుప్పలో యొప్పుల కుప్పలో యనుచుఁ

గొమ్మల నేత్రములో కమల జలచ
రమ్ములో వరచకోరమ్ములోయనుచుఁ
బ్రవిమలాంగుల యధరములంబరాగ
లవములో బాల పల్లవములో యనుచు
పొలతులమాట లబ్బురమైన చిలుక
పలుకులోకప్రంపుఁ బలుకులోయనుచు
నంబుజాననల సొంపారుగళములు
కంబులో తజ్జన కంబులోయనుచుఁ
గువయూత్ములగుచన్ను గుబ్బలు గిరుల
కవలొక్రొమెఱుఁగు జక్కవలోయటంచు

ఉరుపయోధరులూరు లున్నతకుంభి
కరములో మోహనా కరములో యనుచు
నమ్మానినుల మించునైన పాదములు
తమ్ములో కూర్మ మేమొ త్తమ్ములోయనుచు
నీరీతిఁ గొనియాడి యిందిరావిభుఁడు
వారితో వేడ్కఁ గైవారనందంద
వారితపంచాస్త్ర వరకేళిఁ దేలి
వారిజాసన దేవవరముఖ్యులొలువ
నిచ్చకల్యాణములెన్నెరయంగనింటఁ
బచ్చతోరణములు భాసిల్లుచుండ
నారూఢి లోకారాధ్యుఁ డగుచు
ద్వారకానగరి నెంతయు వేడ్కనుండె
ఈ కృష్ణచరితంబు నెవ్వరు విన్న
వాక్రుచ్చి తలఁచినవారి కెల్లపుడు
చిరతరాయువులును జంతితార్థములు
సిరియుఁ గృష్ణుని కృప జెందుదురనఘ
అని యోగిజనపాలుఁ డాజనపాలుఁ
డనుమోదమంద నిట్లనియానతిచ్చె
అని సుధావాణికి నబ్జపాణికిని
వనజాస్త్రమాతకు వనధిజాతకును
ననుగన్నతల్లి కనమ్రుభల్లికిని
కనకగాత్రికిని ప్రకామ దాత్రికిని
వాణీశనుతకు సువ్రతకత్తె విచల
దేశికి శ్రీవేంకటేశు రాణికిని
సారసగేహకుఁ జారుబాహుకును
సారలావణ్యకు సకలగణ్యకును
బరమకల్యాణికి భ్రమరవేణికిని

దరుణేందుఫాల కుదారశీలకును
రామాభిరామ కప్రతిమధామకును
హైమసంవ్యానకు హంసయానకును

(నిజకావ్యసమర్పణము. కవివంశకావ్యప్రశంస. గ్రంథనిగమనము.)

నింద్రభావితకు గజేంద్రసేవితకుఁ
జంద్రికాహాసకుఁ జారునాసకును
నగసుతానుతకుఁ బన్నగతల్పయుతకు
మృగమదాంగకు నలయేలుమంగకను
నంకితంబుగను శ్రీహరిభక్త నికర
పంకజార్యమ తాళ్లపాకాన్నమార్య
తనయ తిమ్మార్య నందన రత్నశుంభ
దనుపమ శ్రీవేంకటాద్రీశ దత్త
మకర కుండల యుగ్మ మండితకర్ణ
సుకవి జీవంజీవ సోమరాజీవ
సదనావధూ లబ్ధ సరసకవిత్వ

విదితమానస తిరువేంగళనాథ
విరచితంబగు ప్రతిద్విపద సంశ్రవణ
తరళిత విబుధ మస్త ప్రణీతోరు
మనసిజ జనకాష్ట మహిషీవివాహ
మనుకావ్యమునఁ బంచమాశ్వాసమయ్యె.

---

అ ష్ట మ హి షీ క ళ్యా ణ ద్వి ప ద కా వ్య ము సం పూ ర్ణ ము.

# సుప్రసిద్ధ పదానుక్రమణిక.

# అష్టమహిషీ కల్యాణ ప్రతిపాదిత సుప్రసిద్ధ పదానుక్రమణిక.

వి = విశేషణము.
ఉ = ఉపమానము.
దే = దేశము.
ఆ = ఆచార్య.
రా = రాక్షస.
భూ = భూపతి.
య = యక్ష.
ప్ర = ప్రధాననగరము.


| పద. | పుటసంఖ్య. |
|---|---|
| అంకిత (గ్రంథసమర్పణము) | 8 |
| అంకుశగతి వి. | 136 |
| అంకోలవృక్ష | 217 |
| అంగజకేళి | 252 |
| అంగజగురు వి. | 209 |
| అంగజతాప | 127 |
| అంగద (ఆభరణము) | 184 |
| అంగబంధుర | 108 |
| అంగరాజ=జరాసంధ | 195 |
| అంగహార | 109 |
| అంగుళీయక | 185 |
| అంచితగతి | 107, 115 |
| అంచితహేమవర్ణ వి. | 127 |
| అంజలి | 177, 235 |
| అంతరంగ | 178 |
| అంతర్ధాన | 79 |
| అంధక భూ. | 276 |
| అంబరవర్ణ వి. | 83 |
| అంబికావనము | 115 |
| అంబుజానన ఉ. | 152 |
| అంబుజోదర వి. | 30 |
| అంబుధిఘూర్ణన | 260 |
| అంబురుహాక్షుపత్నీ వి. | 171 |
| అంభోరాశిజాత వి. | 60 |
| అకలంక వి. | 225 |
| అకలంకగుణ వి. | 9 |

| పద. | పుటసంఖ్య. |
|---|---|
| అకలంక సింహాసన | 254 |
| అకాలపాశ | 139 |
| అక్కాంబ | 4 |
| అక్రూర | 118, 124, 194 |
| అఖిలకల్యాణి వి. | 1 |
| అఖిలనింద | 234 |
| అఖిలభూనాథు | 214 |
| అఖిలభూసుర | 85 |
| అఖిలైకమాత వి. | 209 |
| అఖిలైకరాజ వి. | 190 |
| అఖిలోపచార | 124 |
| అగణితాలంకృతి | 258 |
| అగ్నికోటి | 47 |
| అచ్ఛభల్ల=జాంబవాన్ | 222 |
| అచ్చర=అప్సరస్సు | 209 |
| అజరాణి | 257 |
| అజ్ఞానపటలి | 74 |
| అట్టహాస | 57 |
| అతనుపాశ | 91 |
| అత్యాదర | 246 |
| అతికాయ రా. | 56 |
| అతితీవ్రగతి | 120 |
| అతినీలఘన | 106 |
| అతిభయావహ | 235 |
| అతిమోదవివాహ | 229 |
| అతిమనోహరలీల | 94 |
| అతివైభవ | 115 |
| అతిసౌరభ | 238 |
| అతులలగ్న | 211 |
| అతులవైభవ | 169 |
| అతులశోభనవతి వి. | 261 |
| అతులయౌవనసీమ | 234 |
| అతులితగ్రహ | 211 |
| అతులితభక్తి | 71 |
| అతులితలోహ | 92 |
| అదుష్టరక్షణ | 13 |
| అధరకోమలపల్లవ | 90 |
| అధరబింబ | 238 |
| అధరమాధుర్య | 155 |
| అధరామృత | 211 |
| అర్ధచంద్రాకృతి | 44 |
| అర్ధేందుఫాల వి. | 1 |
| అనంగమర్మకళా | 100 |
| అనంతాదినిత్య | 278 |
| అనఘశరణ్యా వి. | 227 |
| అనఘామృతాపాంగ వి. | 127 |
| అనంతాంబ | 4 |
| అనలరోమ రా. | 56 |
| అనలసన్నిభ వి. | 94 |
| అన్నమాచార్య ఆ. | 4 |
| అన్నమాచార్యభార్య (అక్కాంబ) | 4 |
| అన్నమాచార్యభార్య (తిమ్మాంబ) | 4 |

| పద. | పుటసంఖ్య. |
|---|---|
| అన్యాపదేశ | 152 |
| అనిమిషాధిపముఖ్య | 119 |
| అనిమిషానంద | 20 |
| అనిమిషోత్తమ | 266 |
| అనుకూలధవ | 267 |
| అనుకూలవర | 258 |
| అనుతాప | 142 |
| అనుపమకాలదండ | 139 |
| అనుపమనుతధామ వి. | 227 |
| అనుపమమణిమంటప | 184 |
| అనుపమసకలాయుధ | 207 |
| అనుపమాయతదేహ వి. | 255 |
| అనుపమాయతవేణి వి. | 1 |
| అనుపమలగ్న | 17 |
| అనుపమశీల వి. | 127 |
| అనుపమహరిభక్తి | 121 |
| అనుమాన | 19 |
| అనురాగ | 174 |
| అనురాగవల్లి | 99, 178 |
| అన్నమార్య (కవిపితామహ) | 59 |
| అపకీర్తి | 19 |
| అపరంజి | 84 |
| అపరిమితానంద | 228 |
| అప్పలార్య ఆ. | 4 |
| అప్రతిమధామ వి. | 58 |
| అప్రతిమానమూర్తి | 64 |
| అపాంగచంద్రికా | 262 |
| అబ్జదళాక్ష వి. | 225 |
| అబ్జపాణి వి. | 58 |
| అభినవామోద వి. | 1 |
| అభిమన్యుసుత | 9 |
| అభిమానవతీ వి. | 114 |
| అభిరామమూర్తి వి. | 171 |
| అబ్ధికన్యకాధవ | 229 |
| అబ్ధికన్యాపతి | 260 |
| అభీష్టభోగ | 266 |
| అభీష్టవస్తు | 23 |
| అభేద్యధర్మ | 55 |
| అభేద్యశరధి | 162 |
| అభ్రమణి పుత్రికా=యమునా | 248 |
| అమరజాలస్తుత్య వి. | 282 |
| అమరాంతక రా. | 56 |
| అమరారికులహారి వి. | 234 |
| అమరేంద్రకోదండ | 274 |
| అమరేంద్రసుత | 245 |
| అమలకారండవ | 238 |
| అమలనేత్రాంత | 116 |
| అమలబాహాదండ | 106 |
| అమలమధ్య | 210 |
| అమలమాణిక్యసింహాసన | 184 |
| అమలసైకత | 73 |
| అమితబాలాన్విత | 250 |

| పద. | పుటసంఖ్య. | పద. | పుటసంఖ్య. |
|---|---|---|---|
| అమితవిద్యావేత్త | 148 | అరుణపల్లవపాద వి. | 8 |
| అమితసౌభాగ్య | 261 | అరుణాంశుధామ | 235 |
| అమృత | 219 | అలంకారసహిత | 263 |
| అమృతకలశ | 219 | అలకసర్జితభృంగ వి. | 60 |
| అమృతాబ్ధిగేహ వి. | 278 | అలకభృంగ | 240 |
| అమృతాన్నవర | 236 | అలకాప్తఫాల వి. | 173 |
| అమృతదృష్టి | 61 | అలఘుగుణోత్తుంగ వి. | 171 |
| అమృతఫల | 55 | అలఘుతేజోజ్వాల | 235 |
| అమృతభాషణ వి. | 8 | అలఘుతేజోమూర్తి వి. | 4 |
| అమృతసంతాన | 88 | అలఘుభావ | 179 |
| అయుతధేను | 258 | అలఘువిస్మయకర వి. | 162 |
| అరవిందగేహ | 108 | అలఘుశోభార్ద్ర | 8 |
| అరవిందదళనేత్ర వి. | 255 | అలఘుశోభనవతి | 228 |
| అరవిందమందిరా వి. | 278 | అలఘుశోభాకర | 234 |
| అరవిందమిత్ర | 241 | అలమేలుమంగ (దేవి) | |
| అరవిందముఖ వి. | 110 | | 7, 60, 127, 171, 284 |
| అరవిందలోచన వి. | 73 | అల్పమాన | 196 |
| అరవిందలోచన | 252 | అలికులాలక వి. | 249 |
| అరవిందవాసినీ వి. | 172 | అళినాదసామగాన | 93 |
| అరవిందశర | 251 | అవంతీపురి ప్ర. | 148 |
| అరవిందహోమకుండ | 93 | అవంతీపుర | 250 |
| అర్ఘ్యపాద్య | 124, 185 | అవతారకరణ | 188 |
| అర్థిబృంద | 210 | అవనీరాజకాంత | 210 |
| అరిష్టాసుర | 115 | అవలీల | 137 |
| అరుణకోమలపాద వి. | 1 | అవలోకనామృతరస | 105 |
| అరుణపత్ర | 200 | అవాఙ్మనసగోచర | 155 |

| పద. | పుటసంఖ్య. |
|---|---|
| అవిరళగతి | 108 |
| అవివేకచిత్త | 179 |
| అశరీరివాక్ | 14 |
| అసమశరణ్య వి. | 214 |
| అసమసాయక | 254 |
| అసమానలావణ్య వి. | 214 |
| అసహాయశూర వి. | 190 |
| అస్త్రశస్త్ర | 25 |
| అసురగణ | 158 |
| అసురగాలి | 27 |
| అష్టభాషాచక్రవర్తి వి. | 5 |
| అష్టమహిషీవివాహ | 59 |
| అష్టమపట్టమహిషీ వివాహ | 267 |
| అక్షత-హారితతండుల | 210 |
| అక్షీణమూర్తి | 38 |
| అక్షోహిణీ | 159 |
| అహిరాజ (ఆదిశేష) | 12 |
| అహివైరికేతన వి. | 278 |
| అహిశాయి | 247 |
| అక్షీణబల | 276 |
| అక్షీణశుభమూర్తి వి. | 267 |
| ఆంధ్రవేదాంత | 4 |
| ఆకర్ణయుగ | 272 |
| ఆకాశనాథ | 76 |
| ఆకాశబాణ | 263 |
| ఆకీర్ణభుజజాల వి. | 127 |

| పద. | పుటసంఖ్య. |
|---|---|
| ఆగమగణ్య వి. | 5 |
| ఆగమధర్మసరణి | 172 |
| ఆగమవిధి | 229 |
| ఆజానుబాహు వి. | 152, 255 |
| ఆజ్య (ఘృత) | 77 |
| ఆతపత్రద్వంద్వ | 190 |
| ఆత్మకంకణ | 181 |
| ఆత్మగేహ | 37 |
| ఆత్మబంధు | 105 |
| ఆత్మీయగుహ | 219 |
| ఆత్మేశ | 178 |
| ఆదివిష్ణుమూర్తి | 151 |
| ఆననచంద్రసేవా | 262 |
| ఆననజితసోమ వి. | 227 |
| ఆనకదుందుభి | 18 |
| ఆనందపాథోధి | 155 |
| ఆనందబాష్ప | 70, 145 |
| ఆనందితాత్మ | 65 |
| ఆనీలధమ్మిల్ల | 272 |
| ఆపన్నశరణ్య | 182 |
| ఆపాదతల | 47 |
| ఆపాదమస్త | 72 |
| ఆబాలగోపాల | 39 |
| ఆభీరనాయక | 44 |
| ఆభీరశిశు | 51 |
| ఆయతమార్గణ | 200 |

| పద. | పుటసంఖ్య. | పద. | పుటసంఖ్య. |
|---|---|---|---|
| ఆయుష్య | 232 | ఇంద్రాణి | 208 |
| ఆరామతతి | 163 | ఇంద్రాదిసుర | 29 |
| ఆరామయజ్ఞవాట | 93 | ఇందుకాంతి | 89 |
| ఆరూఢకోదండ | 243 | ఇందుశేఖర | 29 |
| ఆరూఢయౌవన వి. | 174 | ఇతరభాషా | 6 |
| ఆరోహావరోహస్వర | 88 | ఇభయానరుక్మిణి | 208 |
| ఆలవాల | 29 | ఇష్టదాయిని వి. | 8 |
| ఆలోలగతి | 136 | ఇష్టభోగ | 172, 211 |
| ఆలోలాంగుళిపల్లవ | 106 | ఇష్టాన్న | 150 |
| ఆళువారు (ఆళ్వార్=పరమయోగి) | 3 | ఇష్టార్థ | 210 |
| ఆశ్చర్యచర్య | 54 | ఇక్షుచాప | 262 |
| ఆశీర్వాద | 193, 210, 280, 281 | ఇక్ష్వాకువంశభవ వి. | 171 |
| ఆశ్వలాయనసూత్ర | 3 | ఉగ్రభాను | 47 |
| ఆశ్రితకామపాల వి. | 60 | ఉగ్రసేన భూ. | 143 |
| ఆసముద్ర | 92 | ఉడుగణ | 58 |
| ఆహవచిత్రకేళి | 200 | ఉడురాజు | 58 |
| ఆహవస్థల | 195 | ఉడురాజపూర్ణతను వి. | 235 |
| ఆహవక్షోణి | 196 | ఉడురాజబింబాస్య వి. | 114 |
| ఇందిరాకాంత | 121 | ఉడుసంభ్రమ | 62 |
| ఇందిరాపతి | 267 | ఉత్తమతురంగ | 168 |
| ఇందిరానాథ | 215 | ఉత్తమాన్న | 47, 74 |
| ఇందిరావిభు | 254 | ఉత్తమహయ | 235 |
| ఇందిరావిభు | 194 | ఉత్పలదళవిలోచన | 215 |
| ఇంద్రనీలజాల | 163 | ఉత్పలబాణమంత్రోపదేశ | 131 |
| ఇంద్రనీలశైల | 233 | ఉత్పాత | 41 |
| ఇంద్రభావిత వి. | 59 | ఉత్పాతభార | 275 |

| పద. | పుటసంఖ్య. |
|---|---|
| ఉదరబంధన | 271 |
| ఉదయగిరి | 130 |
| ఉదయభాస్కర | 157 |
| ఉదయాస్తగిరి | 71 |
| ఉదయేందు | 54 |
| ఉదారభూనాథ | 249 |
| ఉదారభోజన | 124 |
| ఉదారశీల వి. | 58 |
| ఉదారసముద్ర | 183 |
| ఉద్యాన | 175 |
| ఉద్ధవ | 150, 151 |
| ఉద్ధవపూజ | 157 |
| ఉన్నతకుంభికర వి. | 283 |
| ఉపవీతజాల | 182 |
| ఉపాయచింతన | 267 |
| ఉపాయన | 185 |
| ఉభయచామర | 190 |
| ఉరగనాథ | 88 |
| ఉరుతరకోప | 180 |
| ఉరుతరప్రేమ | 280 |
| ఉరుతరవ్రత | 174 |
| ఉరుతరాయతనేత్ర వి. | 233 |
| ఉరుతరాస్య | 48 |
| ఉరుహార | 95 |
| ఉర్వీసురేంద్ర | 210 |

| పద. | పుటసంఖ్య. |
|---|---|
| ఉల్లాన | 205 |
| ఉలూఖల | 37 |
| ఊర్ధ్వభువన | 136 |
| ఊర్ధ్వపుండ్ర | 182 |
| ఊరుజ (వైశ్య) | 164 |
| ఋక్షపతి=జాంబవాన్ | 221 |
| ఎచ్చరిక (బిరుద) | 190 |
| ఏకచక్ర | 119 |
| ఏకచిత్త | 179 |
| ఏకవింశతిశ్రుతి | 88 |
| ఏకాంతభవన | 181 |
| ఏకాతపత్ర | 82 |
| ఏకాకి | 168 |
| ఏణలోచన వి. | 279 |
| కంకణ | 35 |
| కంకణఝుణఝుణత్కార | 184, 242 |
| కంజబాణ | 173 |
| కంజాతనేత్ర వి. | 1 |
| కంజాయతాక్షి వి. | 178, 249 |
| కంఠకుహార | 57 |
| కందర్పకందర్ప | 244 |
| కందవృక్ష | 122 |
| కందర్పజనక వి. | 35 |
| కందర్పతండ్రి వి. | 53 |
| కంసకృత్య | 19 |

| పద. | పుటసంఖ్య. | పద. | పుటసంఖ్య. |
|---|---|---|---|
| కంసవధోత్పాత | 66 | కనకమంచ | 269 |
| కంసవిచార | 20 | కనకలతాయుగ్మ | 233 |
